RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

20 ఫిబ్రవరి 2025 గురువారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:224



## నెల రోజుల్లో సీతారామ ప్రాజెక్ట్ అనుమతి

## మెడిగడ్డ పై త్వరలోనే ఎన్.డి.ఎస్ నివేదిక

**నివేదిక అనంతరం తదుపరి చర్యలపై సిఫారసు**

**తెలంగాణా రాష్ట్ర ప్రాజెక్ట్ ల నిర్మాణాలకు క్లియరెన్స్ ఇవ్వండి**

**అంతర్ రాష్ట్ర నీటి వివాదాల పరిష్కారానికి కేంద్రం చొరవ చూపాలి**

**పరిశీలనలో తెలంగాణ**

**ప్రాజెక్ట్ ల నిర్మాణాలకు 0% వడ్డీతో 50 ఏళ్ల వ్యవధితో కేంద్రం రుణాలు**

**రాజస్థాన్ రాష్ట్రం ఉదయ్ పూర్ లో రెండో రోజు కొనసాగిన జాతీయ నీటిపారుదల శాఖా మంత్రుల సదస్సు**

**కేంద్ర జలవనరుల శాఖామంత్రి సి.ఆర్.పాటిల్ తో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటి**

**౧-మంత్రి ఉత్తమ్ డిమాండ్స్ కు కేంద్ర మంత్రి సానుకూల స్పందన**



సీతారామ ప్రాజెక్టు కు నెల రోజుల్లో అనుమతులు క్లియర్ కానున్నట్లు రాష్ట్ర నీటిపారుదల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.రాజస్థాన్ లో మంగళవారం, బుధవారం జరుగుతున్న జాతీయ నీటిపారుదల శాఖా మంత్రుల సదస్సులో ఆయన పాల్గొన్నారు.రెండో రోజు సదస్సులో పాల్గొన్న అనంతరం ఆయన కేంద్ర జలవనరుల శాఖామంత్రి సి.ఆర్.పాటిల్ ,ఆ శాఖా కార్యదర్శి దేబాశ్రీ ముఖర్జీ తో భేటి అయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల శాఖా ఎదుర్కొంటున్న అంతర్ రాష్ట్ర వివాదాలను సత్వరమే పరిష్కరించాలని ఆయన కోరారు.తెలంగాణా రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన ప్రాజెక్ట్ లన్నింటికీ క్లియరెన్స్ ఇవ్వాలని ఆయన కోరారు. అంతే గాకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన ప్రాజెక్ట్ లకు 0%వడ్డీతో 50 సంవత్సరాల వేసులు బాటుతో రుణాలు అందించే అంశాన్ని కేంద్రం పరిశీలనలో ఉందని ఆయన తెలిపారు. అంతే గాకుండా మెడిగడ్డ పై ఎన్.డి.ఎస్.ఏ నివేదికను నెలాఖరులోగా అందించి తదుపరి చర్యలకు సిఫారసు చేసేందుకు కేంద్రం సన్నద్ధమౌతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీశైలం జలాశయం బ్యాక్‌వాటర్ మరియు నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడి కాలువ నుంచి రబీ సీజన్‌లో అధిక నీటిని అక్రమంగా వాడుకుంటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాంతాలకు చెందిన పూర్వ నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో రబీ పంటను కాపాడేందుకు తక్షణమే కేంద్ర ప్రభుత్వ జోక్యం అవసరమని ఆయన పేర్కొన్నారు. దీనికి ప్రతిస్పందనగా, కేంద్ర మంత్రి పాటిల్, నీటి పంపిణీ సమానంగా ఉండేలా, అనధికారిక నీటి వాడకాన్ని నిరోధించే చర్యలు తక్షణమే తీసుకుంటామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో వివాదాలను నివారించడానికి, పారదర్శకతను మెరుగుపరచడానికి శ్రీశైలం మరియు నాగార్జునసాగర్ ఆనకట్టల్లో, అలాగే కృష్ణానదిపై మొత్తం 35 ప్రాంతాల్లో టెలిమెట్రీ వ్యవస్థలను అమలు చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. ఈ వ్యవస్థలు నీటి వినియోగాన్ని రియల్-టైమ్‌లో గమనించేందుకు, కేటాయించిన వాటాను పాటించేలా చేయడంలో ఉపయోగపడతాయన్నారు. దీనిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, నీటి మానిటరింగ్ మెరుగుపర్చే వ్యవస్థల ప్రాముఖ్యతను అంగీకరించారు. అనుమతులు త్వరగా మంజూరు చేయడం, నిధులు అందుబాటులో ఉండేలా చేయడం అవసరమని పేర్కొంటూ.. పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ (పిఆర్ఎల్ఐఎస్), సీతారామ సాగర్ ప్రాజెక్ట్, సమ్మక్క సాగర్ ప్రాజెక్ట్‌లకు నిధులు మంజూరు చేయాలని ఆయన కేంద్రాన్ని కోరారు. పిఆర్ఎల్ఐఎస్‌ను జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి పూర్తి నిధులు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.దీనిపై స్పందించిన కార్యదర్శి ముఖర్జీ, తెలంగాణలోని సాగునీటి ప్రాజెక్టులకు కేంద్రం నుండి సున్నా శాతం వడ్డీతో 50 ఏళ్ల రుణ విరామంతో నిధుల అవకాశాలను పరిశీలిస్తామని తెలిపారు. సీతారామ సాగర్ ప్రాజెక్ట్‌కు కావాల్సిన అనుమతులను ఒక నెలలోగా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. మూసీ నది పునరుద్ధరణకు కేంద్ర సహాయం కోరిన మంత్రి ఉత్తమ్... మూసీ నది శుద్ధి, పునరుద్ధరణ, అలాగే గోదావరి-మూసీ లింక్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహాయం చేయాలని మంత్రి ఉత్తమ్ కోరారు. ఈ ప్రాజెక్టుల ప్రాముఖ్యతను గుర్తించిన కేంద్ర మంత్రి, తెలంగాణ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. మెదిగడ్డ ప్రాజెక్ట్‌పై నెలాఖరులోపు ఎన్‌డిఎస్ఏ నివేదిక... కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ కింద నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డిఎస్‌ఏ) నిర్వహిస్తున్న మెదిగడ్డ ప్రాజెక్ట్ పతనంపై విచారణ ఒక సంవత్సరంగా కొనసాగుతుందని, తక్షణమే నివేదికను విడుదల చేసి, తదుపరి చర్యల కోసం సిఫార్సులు అందించాలని మంత్రి ఉత్తమ్ డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన కేంద్ర మంత్రి పాటిల్, నివేదికను నెలాఖరులోగా అందిస్తామని హామీ ఇచ్చారు. ఎన్ఎస్పీ, శ్రీశైలం ఆనకట్టల మరమ్మతులకు డిఆర్ఐపీ నిధుల వినియోగం...

కేంద్రం సూచించిన విధంగా, వరల్డ్ బ్యాంక్ సహకారంతో అందిస్తున్న డ్యామ్ రిహాబిలిటేషన్ అండ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్ట్ (డిఆర్ఐపీ) నిధులను నాగార్జునసాగర్, శ్రీశైలం ఆనకట్టల మరమ్మతులకు, అలాగే తెలంగాణలోని ఇతర సాగునీటి ప్రాజెక్టుల నదీ పరిరక్షణ, మట్టినిక్షేపాల తొలగింపుకు వినియోగించాలని సూచించారు. కృష్ణా జలాల వివాద పరిష్కారానికి కేంద్ర జోక్యం అవసరం...

తెలంగాణకు తగిన నీటి వాటా హక్కును సాధించేందుకు కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్-2 (కెడబ్ల్యూడీటీ-2) విచారణను వేగవంతం చేయాలని, ఇందులో కేంద్రం జోక్యం చేసుకోవాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. ఈ హామీలతో, తెలంగాణ ప్రభుత్వం తన నీటి హక్కుల కోసం పోరాడుతున్న అంశానికి ఈ సమావేశం సంపూర్ణ మద్దతు పలికిందని ఆయన చెప్పారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలు వేగవంతంగా జరగడానికి రెండు రోజుల పాటు రాజస్థాన్ రాష్ట్రంలోని ఉదయ్ పూర్ లో జరిగిన రెండు రోజుల జాతీయ స్థాయి నీటిపారుదల శాఖామంత్రుల సదస్సు ఎంతగానో దోహదపడుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## శివాజీ మహారాజ్ కు సీఎం రేవంత్ నివాళులు



**జూబ్లీహిల్స్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. శివాజీ మహారాజ్ చిత్రపటానికి న మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు వాకాటి శ్రీహరి, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, తదితరులు నివాళులర్పించారు..

## ఏటిఎం కార్డ్ సైజులో కొత్త రేషన్ కార్డు?




హైదరాబాద్ ఫిబ్రవరి 19 :రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డులపై వేగం పెంచింది. అందులో భాగంగా కొత్త రేషన్ కార్డులు ఎలా ఉండాలి, డిజైన్లు, రేషన్ కార్డులపై ఫ్యామిలీ ఫొటోలు ఉండాలా? వద్దా అనే వాటిపై సిఎం రేవంత్ రెడ్డితో అధికారులు చర్చిస్తున్నారు. ఒకవేళ కుటుంబసభ్యుల ఫొటోలు లేకపోయినా కుటుంబ సభ్యుల పేర్లు మొత్తం ఇందులో ఉంటాయని అధికారులు పేర్కొంటు న్నారు. కార్డు వెనుకవైపు అడ్రస్, రేషన్ షాపు నెంబర్, ఇతర వివరాలు కూడా ఉంటాయని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. తమిళనాడు, కేరళ లాంటి తదితర రాష్ట్రాల్లో రేషన్ కార్డు తరహాలో ప్రభుత్వం ఇక్కడ రేషన్‌కార్డు తీసుకురాబోతున్నట్లుగా సమాచారం. ఈ నేపథ్యంలోనే పాత కార్డుల్లా కాకుండా స్మార్ట్ కార్డు రూపంలో ఏటిఎం కార్డు సైజులో అందజేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్టుగా తెలిసింది.ఈ మేరకు కార్డుల డిజైన్‌ను అధికారులు రెడీ చేస్తున్నారు. ఒకవైపు సిఎం ఫొటో, మరోవైపు పౌరసరఫరాల శాఖ మంత్రి ఫొటో, మధ్యలో ప్రభుత్వ లోగో ఉంటుందని అధికారికవర్గాల సమాచారం. ఇప్పటికే పలు రేషన్ కార్డు డిజైన్లను అధికారులు సిఎంకు చూపించారు. అయితే, ముందుగా లక్ష కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. వీటి కోసం షార్ట్ టెండర్లు పిలిచేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ప్రజాపాలన, గ్రామసభలు, మీసేవ, కులగణనలో దరఖాస్తులు చేసుకున్న అర్హులకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో రేషన్ కార్డుల పంపిణీకి ఏర్పాట్లు చేస్తోంది. ముందుగా కోడ్ లేని జిల్లాల్లో కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని సిఎం ఆదేశించిన నేపథ్యంలోనే అధికారులు ఆ దిశగా ఏర్పాట్లు చేస్తున్నార్ను

## కేసీఆర్ పగటికలలు కంటున్నారు...

## -మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి::** ఉట్టికి ఎగరలేనమ్మ స్వర్గానికి ఎగిరిందన్నట్లు ఫాంహౌస్ దాటని దొరవారు అధికారంపై పగటికలలు కంటున్నారని రెవెన్యూ , హౌసింగ్ ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎద్దేవా చేశారు. అధికారం కోల్పోగానే తనకు పదేళ్లు అధికారం కట్టబెట్టిన ప్రజలను మరిచి అజ్ఞాతంలోకి వెళ్లిన కేసీఆర్ కు. 14 నెలలుగా కాంగ్రెస్ పాలనలో జరుగుతున్న అభివృద్ధి ఏ విధంగా కనబడుతుంది. కేసీఆర్ ఒక సీజనల్ పొలిటీషియన్ , ఎన్నికలప్పుడు మాత్రమే ఆయనకు ప్రజలు గుర్తుకొస్తారు. 14 నెలల నుంచి ఫాంహౌస్ దాటని ఆయన స్థానిక ఎన్నికలు వస్తున్నాయని ప్రజల్లోకి వచ్చే ప్రయత్నం చేస్తున్నారని బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వ్యాఖ్యానించారు. మేడిగడ్డ కుంగినప్పుడు గాని, రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలు వచ్చినప్పుడు గాని ఆయనకు ప్రజలు గుర్తుకురాలేదు. శాసనసభలో కీలకమైన తీర్మానాలు, కులగణన, ఎస్సీవర్గీకరణ, భూభారతి బిల్లు, తెలంగాణ ఏర్పాటులో కీలక భూమిక పోషించిన మన్మోహన్ సింగ్ గారి సంతాప తీర్మానానికి కూడా కేసీఆర్ హాజరుకాలేదు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు సైతం గైర్హాజరయ్యారు. తెలంగాణ ప్రజలు కష్టపడి కేసీఆర్‌ను ప్రతిపక్షంలో కూర్చోబెడితే, ఆయన ఏనాడు ప్రజాతీర్పును గౌరవించలేదు. అసెంబ్లీ వైపు కన్నెత్తి చూడలేదు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షనేత అసెంబ్లీకి హాజరై ప్రజా సమస్యలను ప్రస్తావించాలి. కానీ కేసీఆర్ గారు తాను ప్రజలు జవాబుదారీగా లేనట్లుగా ప్రవర్తిస్తున్నారు. ఆయన అసెంబ్లీకి వస్తే ఆయన పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని ఏవిధంగా తిరోగమనదిశలోకి తీసుకెళ్లారు, పదేళ్లలో ఆయన చేసిన నిర్వాకాలను తప్పులను ఒక్కొక్కటిగా సరిచేసుకుంటూ 14నెలల్లో తాము సాధించిన అభివృద్ధిని సవివరంగా కేసీఆర్ గారి ముందుంచుతాం. కాంగ్రెస్ భవిష్యత్ గురించి కాకుండా ముందుగా కేసీఆర్ గారు తన భవిష్యత్తు, తన పార్టీ భవిష్యత్తు గురించి ఆలోచిస్తే బాగుంటుంది. కేసీఆర్ భవిష్యత్తుపై గత పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. పార్లమెంటు తీర్పే భవిష్యత్తులో ఉంటుంది. విపరీతమైన అప్పులు చేసి నెత్తినమీద మిత్తిల భారం పెట్టిపోయారు . పదేళ్లలో కేసీఆర్ చేసిన అప్పులకు తెలంగాణ సమాజం ఆయనను ఎన్నటికీ క్షమించదు. నువ్వు వద్దు, నీ పాలన వద్దు మహాప్రభో అని తెలంగాణ ప్రజలు వదిలించుకున్నా ఇంకా వదిలేది లేదన్నట్లుగా కేసీఆర్ వ్యవహారం ఉందని పొంగులేటి విమర్శించారు.

## ప్రజలకు నచ్చి కాంగ్రెస్ గెలవలేదు - మళ్లీ వందశాతం అధికారంలోకి వస్తాం : కేసీఆర్



**జూబ్లీహీల్స్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్, ఫిబ్రవరి 19)ప్రజలకు నచ్చి కాంగ్రెస్ గెలవలేదు - మళ్లీ వందశాతం అధికారంలోకి వస్తాం అని అన్నారు

మాజీ సీఎం, బీఆర్?ఎస్? అధినేత కేసీఆర్ తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. 7 నెలల విరామం తరువాత పార్టీ కార్యాలయానికి ఆయన వచ్చారు. బీఆర్?ఎస్? విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. పార్టీ స్థాపించి 24 సంవత్సరాలు పూర్తై 25వ ఏట అడుగుపెడుతుంది.

వంద శాతం మళ్లీ అధికారంలోకి వస్తాం ఈ సమావేశంలో కేసీఆర్? మాట్లాడూతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, ప్రజల కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ కోసం పోరాడగలదని వెల్లడించారు. ప్రజల కష్టాలు బీఆర్ఎస్‌కు మాత్రమే తెలుసని, వంద శాతం మళ్లీ అధికారంలోకి వస్తామని తెలిపారు. బీఆర్?ఎస్? పార్టీ ఆవిర్భావం మొదలు ఇప్పటివరకు సుదీర్ఘ ప్రస్థానంపై నేతలకు, కార్యకర్తలకు వివరించారు. ఉద్యమం, తెలంగాణ అభివృద్ధి కోసం చేసిన కృషిని గుర్తు చేశారు.ఎమ్మెల్యేలు పార్టీ మారిన 10 స్థానాల్లో ఉప ఎన్నికలు ఖాయం ఏప్రిల్ 10న హైదరాబాద్‌లో బీఆర్ఎస్ ప్రతినిధుల సభ, ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఏప్రిల్ 10 నుంచి 27 వరకు సభ్యత్వ నమోదు చేయాలని, సభ్యత్వ నమోదు తర్వాత సంస్థాగత కమిటీల ఏర్పాటు చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. అక్టోబర్, నవంబర్‌లో పార్టీ అధ్యక్ష ఎన్నిక ఉంటుందని, పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని అన్నారు.స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం అందరూ కష్టపడాలని పిలుపునిచ్చారు. ఒక్కసారి ఓటమికే కొట్టుకుపోయే పార్టీ కాదు బీఆర్ఎస్ కాదని, ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని రాష్ట్రాన్ని సాధించిన పార్టీ బీఆర్ఎస్, తెలంగాణను అద్భుతంగా తీర్చిదిద్దిన పార్టీ బీఆర్ఎస్ అని అని వెల్లడించారు.

ఎమ్మెల్యేలు పార్టీ మారిన 10 స్థానాల్లో ఉప ఎన్నికలు ఖాయమని అన్నారు. ప్రజల్లో ప్రభుత్వ గ్రాఫ్ పడిపోతోందని, ఇక లేవదని ఎద్దేవా చేశారు. ప్రజలకు నచ్చి కాంగ్రెస్ అధికారంలోకి రాలేదని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు అచ్చి రాలేదని తెలిపారు. మహిళా రిజర్వేషన్లువస్తాయని,పునర్విభజన జరుగుతుందని వెల్లడించారు. అవకాశాలు పెరుగుతాయని, సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

పార్టీని గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి దాకా పటిష్ఠంగా నిర్మించాలని, పార్టీ, ప్రజల శాశ్వత విజయం కోసం పని చేయాలని కేసీఆర్ పిలుపునిచ్చారు. పార్టీ అనుబంధ విభాగాలను పటిష్ఠం చేయాలని, సీనియర్ నేతలతో సబ్ కమిటీలు వేసి కార్యాచరణ చేపట్టాలని తెలిపారు. నాయకులకు దిశానిర్దేశం ఈ నేపథ్యంలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై నాయకులతో ఆయన చర్చించారు.

ఆవిర్భావ వేడుకలు, సభ్యత్వ నమోదు, భారీ బహిరంగ సభ, సంస్థాగత కమిటీలు, ప్లీనరీ వివిధ అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకున్నారు. దీంతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై చేపట్టాల్సిన కార్యాచరణపై ఆ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు."రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. ప్రజల కోసం పోరాటం చేయాలి. బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ కోసం పోరాడగలదు. ప్రజల కష్టాలు బీఆర్ఎస్‌కు మాత్రమే తెలుసు.

వంద శాతం మళ్లీ అధికారంలోకి వస్తాం. అని అన్నారు పాస్‌పోర్టు కార్యాలయానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఉదయం ఎర్రవల్లి నుంచి బయలుదేరి నేరుగా సికింద్రాబాద్ పాస్‌పోర్టు కార్యాలయానికి వచ్చారు.

తన పాస్‌పోర్టును రెన్యువల్ చేయించుకున్నారు. అనంతరం 7 నెలల విరామం తరువాత బీఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి ఆయన చేరుకున్నారు. బీఆర్?ఎస్? విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు.

ప్రజాబలం

20 ఫిబ్రవరి 2025 గురువారం

# ప్రమాదంలో ప్రజాస్వామ్యం?

జనతా పార్టీ విచ్ఛిన్నం తర్వాత 1980 ఎన్నికల్లో జనసంఘ్ మూలాలు ఉన్న వారు భారతీయ జనతా పార్టీ (బిజెపి)గా ఏర్పడి పోటీ చేసి కేవలం రెండు ఎంపి స్థానాలకు ఆ పార్టీ పరిమితమైంది. జనసంఘం మూలాలు, ఆర్ఎస్ఎస్ అండదండలు ఉండడం వలన భారత రాజకీయాలలో 2000 నాటికి బిజెపి అధికారం చేపట్టే స్థాయికి ఎదగగలిగినప్పటికీ వారు కేవలం హిందూ మత సెంటు మెంట్ మాత్రమే వాడుకున్నారు. ఇక గుజరాత్‌లో గోద్రా అల్లర్ల నుంచి బిజెపి కొత్తశకానికి నాంది పలికింది. హిందూ మతోన్మాదం రెచ్చగొట్టడం, పరమతంపై దాడులు చేయడం, పురిగొల్పడం వరకు ఆ పార్టీ ఆలోచనలు విస్తరించాయి. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ మారిన బిజెపి పరిస్థితి పట్ల చాలా ఉదాసీనంగా వ్యవహరించారు. బిజెపి మారిన దూకుడుకు నరేంద్ర మోడీ, అమిత్ షా ల నాయకత్వంలో బిజెపి ఓ విశాల ప్రయోగశాలగా మారింది. కాంగ్రెస్ యుపిఎ రెండు ప్రభుత్వాల కుంభకోణాలు ఎండగట్టడంలో భాగంగా అవినీతి వ్యతిరేక ఉద్యమం అన్నాహజారే నేతృత్వంలో మొదలైంది. ఈ నేపథ్యంలో అనూహ్యంగా బిజెపి రాజకీయ పట్టు నరేంద్ర మోడీ, అమిత్ షాల చేతికి చిక్కాయి. 2014 నుండి అధికారంలోకి వచ్చిన బిజెపి సరికొత్త ఆటకు తెరలేపింది. అధికారం స్థిరపరుచుకోవడం, ఉన్న అధికారంతో ప్రత్యర్థులను దెబ్బ తీయడం, పాలనలో సంఘ్‌పరివార భావశైలిని నిర్ణయాలుగా స్వీకరించడం మొదలైనప్పటికీ సుష్మా స్వరాజ్, మనోహర్ పాలేకర్, నితిన్ గడ్కరీ లాంటి మధ్యేవాద బిజెపి నేతలు కేబినెట్‌లో ఉండటం ఎన్‌డిఎ పక్షాల వలన మొదటిసారి ప్రభుత్వాన్ని చాలా బ్యాలెన్స్‌గా నడిపారు. అయితే భావజాల వ్యాప్తిలోనూ, సంఘ్‌పరివార్ ఆలోచనలను వ్యాప్తి చేయడంలో కీలక భూమికనే నిర్వర్తించారు. ఆ అయిదేళ్ళ కాలంలో జరిగిన రాజకీయ సంఘటనలన్నీ తమకు అనుకూలంగా మార్చుకోగలిగారు. ఇక 2019లో ప్రాంతీయ పార్టీల మధ్య సయోధ్య లేకపోవడం, కాంగ్రెస్ పార్టీలో నాయకత్వ ఏకీకరణ లేకపోవడం, ప్రతిపక్షాల బలహీనత మూలంగా అప్పటికే అధికారంలో ఉన్న బిజెపి తిరిగి అత్యంత మెజారిటీతో కేంద్రంలో సొంతంగా అదికారంలోకి వచ్చింది. దీనితో కేంద్రంలో మోడీ, అమిత్ షాల ఎత్తుగడలు సంఘ పరివార్ ఎజెండాను నేరుగా అమలు జరపడానికి కృషి చేశారు.

ఎన్‌డిఎ పక్షాలను లెక్కచేయని స్థితిలో టిడిపి, శివసేన, నితీష్ లాంటివారు ఒక దశలో దూరం అయ్యారు కూడా? ఇక్కడ బిజెపికి కలిసివచ్చిన అంశం ఏమంటే దేశంలో అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు సరైన సైద్ధాంతిక భూమికి లేక పోవడం, అధికారం కోసం అర్రులు చాచడం! కొందరు లొంగిపోయి వ్యవహారం చేస్తే, మరి కొందరినైతే తన అంగ, అర్థ, రాజకీయ బలాలతో రాష్ట్ర లను వినియోగించి రాష్ట్ర ప్రభుత్వాలను కూలగొట్టింది. కొన్ని పక్షాలను నిలువునా చీల్చి తమకు అనుకూలంగా మార్చుకుంది. ఇదే సమయంలో తమకున్న అధికార బలాన్ని, రాజకీయ చతురతతో, ఎత్తుగడలతో ఐటి, సిబిఐ, ఇడి ఎన్నికల కమిషన్ లాంటి రాజ్యాంగ సంస్థలను వాడుకుందనే ఆరోపణలు సైతం బిజెపి మూటగట్టుకుంది. ఇక్కడ ఆశ్చర్యకర విషయమేమంటే! ఈ సంస్థల దాడులు, కేసులు ఉన్న అనేక మంది బిజెపి పంచన చేరి వాటి నుండి బయటపడి అధికార అందలాలు అందుకోగా, రాజీపడని మరికొందరు నేతలు దారుణమైన కేసులు, అణచివేతలతో జైలు పాలయ్యారు. లాలూ ప్రసాద్ యాదవ్, మమత బెనర్జీ, కెసిఆర్, డికెశివకుమార్, సంజయ్ రౌత్, హేమంత్ సోరెన్ తోపాటు అవినీతి వ్యతిరేక ఉద్యమం ద్వారా ఉనికి లోనికి వచ్చిన కేజ్రీవాల్‌తో సహా అందరినీ ఆ చక్రబంధంలో ఇరికించి ఆటలాడుకున్నారు. ఇదే సమయంలో తమ సంఘభావజాలం అమలులో భాగంగా ఎన్ఆర్‌సి, జమ్మూ కశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దు, మణిపూర్ ఎడతెగని మత హింస, అయోధ్యలో రామాలయ నిర్మాణంతోపాటు హిందూ భావజాలం వ్యాప్తిలో అనేక దాడులు, ఘర్షణలకు అవకాశం కల్పించారు. ఇదే సమయంలో తమ భావజాలానికి ప్రమాదకరమని భావించిన మేధావులు, రచయితలు, ప్రజాస్వామికవాదులు అనేక మందిపై దేశద్రోహం చట్టం క్రింద, భీమా కోరేగావ్ కేసు, అర్బన్ నక్సలైట్ల పేరుతో జైలుపాలు చేశారు. ఇప్పటికీ వారంతా హక్కుల నేపథ్యం, కేవలం ప్రగతిశీల భావాలు కలిగి ఉన్న నేరానికి ఏళ్ళ తరబడి విచారణ ఖైదీలుగా జైళ్ళలో మగ్గుతుండగా, స్టాన్ స్వామి, సాయిబాబా లాంటివారు అంతిమ శ్వాస విడిచారు.ఒక రకంగా ఇటలీ, జర్మనీలో రాజకీయ పక్షాల మాదిరిగా తమ వ్యతిరేక భావజాలాన్ని గానీ, తనకు వ్యతిరేక పాలక పక్షాలను గానీ బిజెపి సహించలేకపోతుంది అనే ఆరోపణ ఉంది? ప్రజాస్వామ్య భావన పలుసందర్భాల్లో అపహాస్యం చేయబడింది? దేశంలో కీలకమైన రైతులు, కార్మికుల విషయంలో కూడా తెచ్చిన చట్టాలు తమ భావజాలానికి కనుగుణంగా ఉండడం, చివరకు రైతుల దీర్ఘకాలిక ఉద్యమానికి బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తలవంచక తప్పని స్థితి వచ్చింది. ఆశ్రిత పెట్టుబడిదారి వర్గాన్ని ప్రోత్సహిస్తూ వాటి వాటాల కొనుగోలు ద్వారా మీడియా సంస్థలను నియంత్రణ చేసే స్థాయికి బిజెపి చేరుకుందనే విమర్శలు ఉన్నాయి. బిజెపి ప్రాంతీయ పార్టీలను తన రాజకీయ క్రీడలో పావులుగా చేసుకొని 2024 ఎన్నికల్లో సైతం తన పాత మిత్రులు చంద్రబాబు, నితీష్ కుమార్‌లను దగ్గర చేసుకొని స్వల్ప మెజారిటీతో అధికారం మూడవసారి చేపట్టింది. మూడుసార్లు ఢిల్లీ సిఎంగా పని చేసిన కేజ్రీవాల్‌ను తీవ్రవాదుల మద్దతుదారుగా, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని అర్బన్ నక్సలైట్ గా ముద్రవేయడం ప్రతిపక్షాలను సహించలేని అసహనం నుండి ఉద్భవించిన విమర్శలే!

# ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించాలి

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

## విద్యాలయాలు, అంగన్వాడి కేంద్రాల ఆకస్మిక తనిఖీ



**వేములవాడ, ఫిబ్రవరి -19(ప్రజాబలం)**విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లిలోని సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాన్ని కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.కిచెన్, స్టోర్ రూమ్, డార్మెట్రీ, తరగతి గదులు, మెనూ చార్ట్ పరిశీలించి, ఆహార పదార్థాలను సిద్ధం చేస్తుండగా,నాణ్యతను పరిశీలించారు.సిలబస్ ఎక్కడి వరకు పూర్తయింది అనే వివరాలను ఆరా తీశారు. విద్యార్థులు స్పష్టమైన లక్ష్యంతో విద్యను అభ్యసించాలని సూచించారు.అనంతరం శాత్రాజుపల్లిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాల,అంగన్వాడీలో మధ్యాహ్న భోజనంపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి అనువైన స్థలాన్ని గుర్తించాలని రెవెన్యూ, మున్సిపల్ అధికారులను ఆదేశించారు.

## అనుమతి పత్రాలతో ఇసుక తరలించాలి

ప్రభుత్వ ఇసుక రీచ్ ల నుంచి అన్ని పత్రాలను వెంట పెట్టుకొని ఇసుకను తరలించాలని కలెక్టర్ సూచించారు. వేములవాడ లో ఇసుక తరలిస్తున్న ఓ ట్రాక్టర్ ను ఆపి వే బిల్లు, డ్రైవింగ్ లైసెన్స్ ఇతర పత్రాలను తనిఖీ చేశారు.అక్రమంగా ఇసుక తరలించే వాహనాలు సీజ్ చేయాలని ఆదేశించారు.ప్రభుత్వ నిబంధనల మేరకు ఇసుక తరలించాలని సూచించారు.కార్యక్రమంలో తహసిల్దార్ మహేష్ కుమార్, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలి::జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

## రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు సన్నద్ధత పై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



**%రాజన్న సిరిసిల్ల జిల్లా,ఫిబ్రవరి -19 (ప్రజాబలం ప్రతినిధి)**ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు సన్నద్ధత పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు అవసరమైన మొత్తం వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని,టార్ఫాలిన్ కవర్లు మరోసారి వినియోగించేందుకు గల అవకాశాలను పరిశీలించాలని, మనకు అవసరమైన వసతుల ఇండెంట్ పక్కగా నమోదు చేయాలని అన్నారు.టార్ఫాలిన్ కవర్లు,గని బ్యాగులు వేయింగ్ యంత్రాలు,తేమ శాతం యంత్రాలు,ప్యాడి క్లీనర్లు వినియోగించుకునేందుకు వీలుగా ఎంత మన దగ్గర అందుబాటులో ఎన్ని ఉన్నాయో నివేదిక అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.యాసంగి కోతలకు ముందే హార్వెస్టర్లతో సమావేశం నిర్వహించి సమగ్ర కోతల ప్రణాళిక తయారు చేయాలని అన్నారు.హార్వెస్టర్లు అవసరమైన జాగ్రత్తలు పాటించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.దాన్యం కేంద్రముల వద్ద అవసరమైన అన్ని వసతులు పకడ్బందీగా ఉండేలా కార్యాచరణ తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో ఉన్న మిల్లర్ల బిల్డింగ్ కెపాసిటీ పెంచాలని, మిల్లింగ్ సామర్థ్యం మేరకు జరగాలని,నిర్దేశిత సమయంలో భారత ఆహార సంస్థకు సరఫరా పూర్తి చేయాలని, ప్రతిరోజు కనీసం 16 గంటల వరకు మిల్లింగ్ జరిగేలా చూడాలని అన్నారు.రైస్ మిల్లుల వద్ద ఉన్న స్టాక్ ను తనిఖీ చేయాలని, అక్రమ దాన్యం రవాణాను అడ్డుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి రైస్ మిల్లర్ బ్యాంక్ గ్యారెంటీ సమర్పించేలా చర్యలు చేపట్టాలని అన్నారు.2022-23 రబీ రైస్ వేలం వేసేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఖరీఫ్ 2023-24 సిఎంఆర్ ఎస్ డెలివరీ పెండింగ్ లేకుండా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మి, డి.ఎం. సివిల్ సప్లై అధికారులు రజిత, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి పన్ను సకాలంలో చెల్లించండి పట్టణ అభివృద్ధికి దోహదపడండి

## మున్సిపల్ ప్రత్యేక అధికారి అడిషనల్ కలెక్టర్ ప్రకుల్ దేశాయ్

**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి 19** తెలంగాణ రాష్ట్రంలో మున్సిపాలిటీల ఆస్తి పన్నులలో రాష్ట్ర స్థాయిలో జమ్మికుంట మున్సిపాలిటీ మొదటి వరుస సాధించి, నిలకడగా మొదటి స్థానంలోనే ఉండాలని దీనికి తోడ్పడుతున్న జమ్మికుంట మున్సిపాలిటీ కమిషనర్, అధికారులకు, జమ్మికుంట మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ఐఏఎస్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. బుధవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో పన్నుల వసూళ్ళు చేస్తున్న సుపర్ వైజర్లు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్ లతో ప్రత్యేక అధికారి ప్రఫుల్ దేశాయ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి చెందిన పన్నుల వసూళ్లలో రాష్ట్రంలో ముందు వరుస స్థానాన్ని నిలకడ ఉంచుతున్నారని ఆయన అన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీలో ఇంకా పన్నులు చెల్లించె వారు ఉన్నారని ఈ నెల చివరి వరకు పూర్తిస్థాయిలో పన్నుల వసూళ్లు చేయాలని ప్రత్యేక అధికారి ప్రఫుల్ దేశాయ్ అన్నారు. మార్చ్ నెల చివరి వరకు వంద శాతం వసులు చేయాలని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో శానిటేషన్ పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దాలేని ఆయన తెలిపారు. జమ్మికుంట- హుజూరాబాద్ రోడ్డులో సర్వంగా సుందరమైన పుల మొక్కలను నాటాలని ఆయన ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలో గ్రాంట్ విడుదల అయిన మరుక్షణమే మరిన్ని చేత్త సేకరణ వాహనాలు కొనుగోలు చేద్దామని ఆయన ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, రెవెన్యూ ఇన్ స్పెక్టర్, భాస్కర్, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు పలువురు పాల్గొన్నారు. మరియు జూనియర్ కాలేజ్, డిగ్రీ కాలేజీ లను సందర్శించినారు.



# సమీకృత గురుకుల పాఠశాలల కోసం భూసేకరణ వేగవంతం చేయాలి





**ఆదిలాబాద్ (పజాబలం ప్రతినిధి:** యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకు సమీకృత గురుకుల పాఠశాల కు అవసరమైన స్థలాల సేకరణ వేగవంతం చేసి రేపటి లోగా పూర్తి చేయాలని సెక్రటరీ బ్హోర్డ్ ఆఫ్ ఇంటర్ మీడియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ కృష్ణా ఆదిత్య అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఛాంబర్ లో బుధవారం కమీషనర్ కృష్ణ ఆదిత్య ఉమ్మడి అదిలాబాద్ జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహిం నిర్వహిం చారు. అంతకుముందు కమిషనర్ కృష్ణా ఆదిత్య అదిలాబాద్ కలెక్టరేట్ కు చేరుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా, నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్, ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ దీపక్ తివారీ పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ ఛాంబర్ లో నిర్వహించిన సమావేశం ఆయన మాట్లాడుతూ తెలంగాణలో విద్యా వ్యవస్థలో ప్రతిష్టాత్మకమైన మార్పులు తీసుకురావడం కోసం ప్రయోగాత్మకమైన అడుగులు వేయడం జరుగుతుందని, ఈ క్రమంలోనే రాష్ట్ర వ్యాప్తంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ పాఠశాలలను రెండు సంవత్సరాలలో నిర్మించి నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం లక్ష్యం కాగా, ఈ సమీకృత గురుకుల పాఠశాల కు అవసరమైన స్థలాల సేకరణ వేగవంతం చేయాలని అన్నారు. అన్ని హంగులతో ప్రభుత్వం నూతనంగా నిర్మించˇతలపెట్టిన సమీకృత రెసిడెన్షియల్ విద్యా సంస్థలు, వసతి గృహ సముదాయం కోసం అదిలాబాద్ రూరల్ నిషాన్ ఘాట్ లో స్థలాన్ని జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారుల తో కలిసి క్షేత్రస్థాయిలో ఈ ప్రాంతాన్ని సందర్శించి, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి అనువైన పరిస్థితులు, అనుకూల వాతావరణం తదితర అంశాలను ఆయన పరిశీలించారు. 20 ఎకరాల స్థలం సమగ్ర వివరాలతో ప్రతిపాదనలు పంపాలని నిషాన్ ఘాట్ లో 38 వ సర్వే నెంబర్ లో 20 ఎకరాల భూమిని సోషల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ వింగ్ కు ను ఆయన ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా పనులు ప్రారంభిం చేల ప్రణాళికలు తయారు చేసి, స్థలాల కేటాయింపు ప్రక్రియ పూర్తయిన చోట అనుమతులు, ఇతర పనులను వేగంగా చేయాలని ఆదేశించారు. ప్రతిపాదిత స్థలాలు రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు అనువుగా ఉన్నాయో లేదో ముందుగా పరిశీలిం చాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, రెవెన్యు డివిజనల్ అధికారి వినోద్ కుమార్, ఉమ్మడి జిల్లా ఇంజనీరింగ్ వింగ్ అధికా రులు, తదితరులు పాల్గొన్నారు.

# అసమానతల తొలగింపుతోనే సామాజిక న్యాయం !

డిజిటల్ ప్రపంచంలో ఆర్థిక పరిపుష్టి, సామాజిక న్యాయాలతోనే సుస్థిర సమగ్రాభివృద్ధి సుసాధ్యం అవుతుంది. ఇవి సాకారం కావడానికి పేదరిక నిర్మూలన, మానవ హక్కుల పరిరక్షణ, లింగ సమానత్వం, నిరుద్యోగ సమస్యను అధిగమించడం, సామాజిక భద్రత, ఆర్థిక అసమానతల తొలగింపు, జనాభా నియంత్రణ, నిరక్షరాస్యత నిర్మూలన లాంటి ప్రధాన అంశాలు దోహదపడతాయని నమ్మిన ఐరాస, అంతర్జాతీయ కార్మిక సంస్థలు 2009 నుంచి ప్రతి ఏడాది 20 ఫిబ్రవరిన "ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ సోషల్ జస్టిస్)" పాటించడం ఆనవాయితీగా వస్తోంది. సామాజిక న్యాయం సిద్ధించడానికి అందరికీ పని కల్పించడం, సామాజిక రక్షణ, రాజ్యాంగ హక్కుల కల్పన, సమసమాజ స్థాపనలకు చర్యలు తీసుకోవాలని సభ్య దేశాలకు ఐరాస–ఐఎల్ఓ సూచిస్తున్నది. విద్యార్థి దశ నుంచే పేదరిక నిర్మూలన, మానవ హక్కుల పరిరక్షణ ప్రాధాన్యం, గ్లోబల్ పౌరసత్వం లాంటి సున్నిత అంశాల పట్ల విద్యాలయాల్లోనే అవగాహనలు కల్పించాలని ఐరాస సిఫార్సు చేస్తోంది. ప్రపంచ సామాజిక న్యాయ దినం–2025 ఇతివృత్తంగా "సమ్మిళిత సాధికారత : సామాజిక న్యాయ అంతరాలను పూడ్చడం (ఎంపవరింగ్ ఇన్‌క్లూజన్ : బ్రిడ్జింగ్ గ్యాప్ ఫర్ సోషల్ జస్టిస్)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతోంది. ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో అందరూ ఆర్థికంగా బలోపేతం అయినపుడు సహజంగానే సామాజిక న్యాయం వైపు అడుగులు పడతాయి. ప్రపంచవ్యాప్తంగా 2 బిలియన్లు, అందులో 40 కోట్ల యువత(15 – 29 ఏండ్ల వయస్సు) కడు పేదరికంలో మగ్గుతున్నారని, వీరిలో సగానికి పైగా పేదలకు పని కల్పన జరగడం లేదని తేలింది. దాదాపు 26 కోట్ల అంతర్జాతీయ వలసదారులు, అందులో 44 శాతం వరకు మహిళలు ఉన్నారని ఐఎల్ఓ అంచనా వేసింది. అర్హతకు తగిన పని, పనికి తగిన వేతనం లభించని సమాజంలో సామాజిక అన్యాయాలు, హింసాత్మక ఘటనలు రాజ్యమేలుతాయని మనకు తెలుసు. మానవ హక్కుల ఉల్లంఘనలు, కృత్రిమ సామాజిక అవరోధాలు, కులమత విద్వేషాలు, లింగ/ఆర్థిక అసమానతలు, వలస కూలీల ధీన పరిస్థితులు, దివ్యాంగుల సమస్యలు లాంటి సమస్యలకు సరైన సమాధానాలు సూచించగల సమాజంలో సామాజిక న్యాయం వర్ధిల్లుతుంది. కులం, మతం, వర్గం, వర్ణం, జాతి, పేదరికం, నిరుద్యోగం, ప్రాంతం, లింగం, సంస్కృతి సంప్రదాయాలు లాంటివి అవరోధంగా ఉన్నంతకాలం సామాజిక న్యాయం ఎండమావి అవుతుందని, వీటితో అశాంతి, అసహనాలు రెచ్చిపోయి హింస ప్రత్యక్షం అవుతుందని తెలుసుకోవాలి. ప్రపంచ మానవాళి మధ్య సామాజిక న్యాయం, సంఘీభావం, సమానత్వం, సామరస్యం నెలకొన్నపుడు మాత్రమే విశ్వ శాంతి కపోతం స్వేచ్ఛగా విహరించగలుగుతుందని తెలుసుకోవాలి. "అందరికీ సమసమాజం, సమాగాభివృద్ధిలో మనందరం" అనే భావనలతో ప్రభుత్వాలు పథకాల పావులు కదుపుతూ, ఉద్యోగ ఉపాధులు పెరిగి సామాజిక న్యాయం అనే ప్రతిఫలం సిద్ధించడం జరుగుతుంది. అజ్ఞానం, పేదరికం, అన్యాయం కోరలు చాచినపుడు సామాజిక శాంతి కొరవడుతుంది. అన్యాయాన్ని సహించిన సమాజం భారీ మూల్యమే చెల్లించాల్సి ఉంటుంది. ప్రధానంగా ఆర్థిక అసమానతలు తొలగినపుడు సామాజిక న్యాయ దేవత ప్రతిష్ట జరుగుతుందని గమనించి అందరం సామాజిక న్యాయాన్ని బలపరుచుదాం, ప్రపంచ శాంతి స్థాపన చేద్దాం.

## దక్షిణ కైలాసం శ్రీకాళహస్తి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చిత్తూరు జిల్లాలో శ్రీకాళహస్తి పట్టణం స్వర్ణముఖి నదికి తూర్పు ఒడ్డున ఉంది. ఇది దక్షిణ భారత దేశంలోనే ప్రాచీనమైన, పంచభూత లింగములలో నాల్గవ దైన వాయు లింగము గల గొప్ప శైవ పుణ్యక్షేత్రము. ఇక్కడ రెండు దీపాలలో ఒకటి ఎప్పుడూ గాలికి కదులుతూ ఉంటుంది, మరొకటి ఎల్లప్పుడు నిశ్చలముగా ఉంటుంది. పంచ భూతాలయిన భూమి, ఆకాశం, నీరు, వాయువు, అగ్ని శక్తులను పరమేశ్వరుడు తనలో నిక్షేపించు కొని, లింగాకారంగా ఆవిర్భవించాడు. కంచి క్షేత్రంలో పృథ్వీ లింగంగా, చిదంబర క్షేత్రంలో ఆకాశ లింగంగా, జంబుకేశ్వర క్షేత్రంలో జల లింగంగా, అరుణాచలంలో అగ్ని లింగంగా, శ్రీకాళహస్తిలో వాయు లింగంగా ఆవిర్భవించాడు. అందుకే శ్రీకాళహస్తీశ్వరుని పక్క నున్న రెండు దీపాలు శివలింగ ఉచ్ఛ్వాస నిశ్వాసాల వలన వచ్చే గాలికి కదులుతూ వుంటాయి. ఈ శివలింగం స్వయంభూ లింగం. శైవ క్షేత్రాలలో కల్లా అత్యుత్తమ మైంది శ్రీకాళహస్తీశ్వర క్షేత్రం. ఇక్కడి పర్వత శ్రేణులే దక్షిణ కైలాసగిరి పర్వతాలు. ఈ క్షేత్రాన్ని దక్షిణ కైలాసం అని పిలుస్తారు. పవిత్ర శ్రీకాళహస్తి క్షేత్రానికి వచ్చి, శ్రీకాళ హస్తీశ్వరుని, శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా దేవిని దర్శించినంత మాత్రాన ముక్తి కలుగుతుందని ప్రశస్తి. ఆలయ దర్శనం ద్వారా చతుర్విధ పురుషార్ధ సిద్ధి లభిస్తుందని భక్తుల విశ్వాసం. పాతాళ గణపతి ఉత్తరాభి ముఖునిగాను, జ్ఞాన ప్రసూనాంబ తూర్పు ముఖంగాను, కాళహస్తీశ్వరుడు పశ్చిమ ముఖంగాను దక్షిణా మూర్తి దక్షిణ ముఖం (మహాద్వారం ఎదురు) ఒక్కొక్కరు ఒక్కొక్క దిక్కునకు అభిముఖులై ఉన్నారు. క్షేత్ర పురాణ కథనాల ప్రకారం దక్షిణ కైలాస మందు వాయు లింగాకృతి గల శివలింగాన్ని కాళం అనే పేరుగల సర్పం ప్రాతఃకాల మందే మణులతో పూజిస్తూండేది. మధ్యాహ్న సమయంలో అక్కడికి వచ్చే ఏనుగు శివునికి సర్పంచే సమర్పించబడ్డ మణులను రాళ్ళుగా భావించి, వాటిని తొలగించి తన తొండంతో తెచ్చిన నీటితో లింగానికి అభిషేకం చేసి, కమలాలతో పూజిస్తూండేది. సర్పం సమర్పించిన మణులను ఏనుగు, ఏనుగు సమర్పించిన కమలాలను సర్పం తొలగిస్తూం డేవి. తమ పూజలకు భంగం కలిగిస్తున్న వారిని కనిపెట్టి, శిక్షించాలని ఒకటి కొకటి భావించాయి. ఒకరోజు సర్పం శివలింగం వెనుక భాగాన వేచి ఉండగా, ఏనుగు ప్రతిరోజూ లాగానే వచ్చి, మణులను తొలగించి, అభిషేకం చేసి పద్మాలతో పూజిస్తూండగా సర్పం, తను సమర్పించిన మణులను తొలగించిన ఏనుగు తొండంలోకి ప్రవేశించింది. ఆ బాధను భరించలేక ఏనుగు ఘీంకారం చేస్తూ శివుని వెనుక భాగాన గల పర్వతాన్ని తొండంతో ఢీకొట్టింది. వెంటనే ఏనుగు, అదే సమయంలో తొండంలో గల సర్పం కూడా మరణించడం జరిగాయి. రెండూ ఒకేసారి రెండు జీవులూ పరమ శివునిలో ఐక్యమైనాయి.

పరమశివుడు వాటి భక్తికి మెచ్చి వరం కోరుకోమనగా, అవి, ఆ వాయులింగం తమ పేరున ప్రసిద్ధి చెందాలని కోరుకున్నాయి. మొదట 'శ్రీ' అనే పేరు గల సాలీడు శివ సాయుజ్యం పొందడం, తర్వాత కాళం, హస్తి శివసాయుజ్యం పొందినందున, వాటి కోరికపై పరమేశ్వరుడు వెలసిన వాయులింగాన్ని 'శ్రీకాళ హస్తీశ్వరుడు' అని, ఆ క్షేత్రం దక్షిణ కైలాసానికి బదులుగా 'శ్రీకాళహస్తి' అని పిలువబడు తుందని కైలాస నాథుడు అనుగ్రహించినట్లు పురాణాలు స్పష్టం చేస్తున్నాయి. క్రీ.శ. 12వ శతాబ్దంలో రాజేంద్ర చోళుడు అనే రాజు శ్రీకాళహస్తీశ్వర ఆలయాన్ని నిర్మించినట్లుగా చారిత్రక ఆధారాలున్నాయి. రాజేంద్ర చోళుని పాలన 13వ శతాబ్దంలో ముగిసిన తర్వాత, విజయ నగర రాజులైన సాళువ రాజు, శ్రీకృష్ణదేవ రాయలు, శ్రీకాళ హస్తి జమిందారుల హయాంలో ఈ దేవాలయం అనేకవిధాలుగా అభివృద్ధి చెందినట్లు చెపుతారు. తరువాత చోళులు పదకొండవ శతాబ్దంలో పల్లవులు నిర్మించిన పాత దేవాలయాన్ని మెరుగు పరచడం జరిగింది. ఒకటవ కులోత్తుంగ చోళుడు ప్రవేశ ద్వారం వద్దగల దక్షిణ గాలి గోపురాన్ని, మూడవ కులోత్తుంగ చోళుడు ఇతర ఆలయాలను నిర్మించారు. క్రీస్తు శకం 12వ శతాబ్దానికి చెందిన వీరనరసింహ యాదవరాయ అనే రాజు ప్రస్తుతం ఉన్న ప్రాకారాలను, నాలుగు ద్వారాలను కలిపే గోపురాలను నిర్మించాడు. క్రీస్తుశకం 1516 విజయనగర చక్రవర్తి శ్రీకృష్ణదేవ రాయల రాతిపై చెక్కించిన రచనల ఆధారంగా ఆయన1516 వ సంవత్సరంలో గజపతులపై విజయానికి సూచనగా వంద స్తంభాలు కలిగిన మంటపం, అన్నింటికన్నా తూర్పు పడమర దిక్కుల వైపుకు ఉన్న ఎత్తైన గాలి గోపురాన్ని నిర్మించినట్లు తెలియ జేస్తుంది. క్రీస్తుశకం 1529 అచ్యుత రాయలు తన పట్టాభిషేక మహోత్స వాన్ని ముందు ఇక్కడ జరుపుకొని తరువాత తన రాజధానిలో జరుపు కొన్నాడు. ఈ ఆలయంలో ప్రధానంగా రాహు కేతు సర్ప దోష నివారణ పూజలు విశేషంగా జరుగుతాయి. దేశం నలు మూలల నుంచి వచ్చిన భక్తులు ఇక్కడ తమ దోష నివృత్తి కావించు కుంటారు. రుద్రాభిషేకం, పాలాభిషేకం, పచ్చ కర్పూరాభిషేకం మొదలైన పూజలు కూడా జరుగుతాయి.

బ్రహ్మోత్సవాల్లో భాగంగా పలు సేవలు నిర్వహించ నున్నారు. ఈ ఏడు శివరాత్రి ఉత్సవాలు ఫిబ్రవరి 21న భక్త కన్నప్ప ధ్వజారోహణం, 22 న స్వామివారి ధ్వజారోహణం, 23 రెండవ తిరునాళ్లు (భూత రాత్రి), 24వ తేదీ మూడవ తిరునాళ్లు (గంధర్వ రాత్రి), 25 (నాగరాత్రి) నాలుగవ తిరునాళ్లు, 26 న మహాశివరాత్రి, నంది సేవ, లింగోద్భవం, 27 న ( రాత్రి) రథోత్సవం (ఉదయం), బ్రహ్మరాత్రి, తెప్పోత్సవం, 28న శివపార్వతుల కల్యాణం. (స్కంద రాత్రి), 1న సభాపతి కల్యాణం (ఆనంద రాత్రి), 2న గిరి ప్రదక్షిణ. (రుషి రాత్రి), 3 న తీర్థవారి, ధ్వజావరోహణం, 4: పల్లకీ సేవ (రాత్రి), 5న ఏకాంత సేవ, 6 న నిత్యోత్సవం, అభిషేకం నిర్వహించ నున్నారు. బ్రహ్మోత్సవాలకుహాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు ఆలయ అధికారులు చర్యలు చేపట్టారు. శివరాత్రి రాత్రి రోజున లింగోద్భవం జరుగుతుందని, భక్తులందరికి దర్శన భాగ్యం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరుణ్ని దర్శించుకునేందుకు వచ్చే భక్తులు అందరికీ ఉచితంగా లడ్డూలు పంపిణీ చేయనున్నట్లు వివరించారు. వీఐపీల కోసం ప్రత్యేక దర్శన వేళలు అమలు చేయాలని నిర్ణయించారు. వార్షిక బ్రహ్మోత్సవాలను డ్రోన్లు, 350 నుంచి 400 కెమెరాలతో పర్యవేక్షించనున్నారు. ఫిబ్రవరి 24, 25, 26 తేదీల్లో దర్శనానికి వచ్చే మహిళలకు గాజులు, అమ్మవారి కుంకుమ ప్రసాదం, జాకెట్ అందించాలని నిర్ణయించారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అభ్యర్థన మేరకు శ్రీకాళహస్తి ప్రజలకు ఫిబ్రవరి 27న ఆలయంలో ఉచిత దర్శన సౌకర్యం కల్పించారు. ఆధార్ కార్డు ఆధారంగా వారికి ఉచితంగా దర్శనం కల్పించనున్నారు.

## వివక్ష నిర్మూలన ద్వారానే సామాజిక న్యాయం

ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 20న నిర్వహించ బడుతుంది. చట్టపరంగా ఎలాంటి వివక్షత, తారతమ్యం లేకుండా ప్రజలందరికి సమన్యాయం జరగాలని ఐక్యరాజ్య సమితి పిలుపునిచ్చిన రోజుకు గుర్తుగా ఈ దినోత్సవం జరుపుకుంటారు. పేద రికం, నిరుద్యోగం వంటి సమస్యల ను అధిగమించడానికి చేయవల సిన కృషికోసం ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం జరుపు కోవాలన్న ప్రతిపాదనను 2007, నవంబరు 26న జరిగిన ఐక్యరాజ్య సమితి ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం, ఎ/ఆర్ఈఎస్/62/10 ద్వారా తీర్మానించగా 2009, ఫిబ్రవరి 20న తొలిసారిగా ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం జరుప బడింది. ఐక్య రాజ్య సమితి, 2007 నవంబర్ 26నాటి సర్వ సభ్య సమావేశంలో ప్రధానంగా పేదరిక నిర్మూలన, అందరికీ పని, ప్రజలం దరి పూర్తి సమానత్వం, సంక్షేమ స్థాపన ప్రధానాంశాలుగా సమావేశం చర్చించింది. సామాజిక న్యాయాన్ని ప్రోత్సహించ వలసిన అవసరాన్ని గుర్తించి పేదరికం, లింగ సమాన త్వం, నిరుద్యోగం, మానవ హక్కు లు, సామాజిక రక్షణ వంటి అనేక సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నించడం, అంతర్జాతీయంగా వివిధ దేశాల మధ్య స్నేహ బాంధ వ్యాలు ఏర్పాటుచేయడం, సామర స్య వాతావరణం సాధించడం, వివిధ దేశాలమధ్య సమాన ప్రాతిపదికపై సంబంధాలు నెలకొల్ప డంబీ విలువలు, స్వేచ్ఛ, వ్యక్తి గౌరవం, భద్రత, ఆర్థిక సామాజిక పురోభివృద్ధి వంటి ప్రాథమిక అంశాల విషయంలో ఎటువంటి వివక్షత పాటించకుండా సామాజిక న్యాయం అమలయ్యేలా చూడడం తదితర అంశాలపై విస్తృత స్థాయిలో చర్చించారు. ఫలితంగా ఆ సమావేశంలో మొదటిసారిగా సామాజిక న్యాయంకు సంబంధించి సూత్రాలను రూపొందించింది. అన్ని సభ్య దేశాలు ఖచ్చితంగా వాటిని అమలు చేస్తామని ప్రతిజ్ఞ చేశాయి. సామాజిక న్యాయం అనేది కేవలం నైతిక ఆవశ్యకత మాత్రమే కాదు, అది జాతీయ స్థిరత్వం, ప్రపంచ శ్రేయస్సుకు ఆధారం. మానవుడు నాగరికతకు అలవాటు పడే అవకాశాలు కలిగిన నాటి నుండి సామాజిక న్యాయ పాలన గురించి కలలు కంటున్నాడు. ప్రజలంతా సమాన అవకాశాలు కలిగి ఉండడం వారి జన్మ హక్కు. అయితే అలాంటి హక్కును అధిక శాతం పొందలేక పోతున్నారు. ప్రపంచ జనాభాలో 80 శాతం మందికి సామాజిక భద్రత వర్తింపు లేదు. ముఖ్యంగా మహిళలను తమ శక్తి యుక్తులను వినియో గించుకుని, ఆర్థిక అభివృద్ధికి సమాన స్థాయిలో దోహద పడేం దుకు అనేక రూపాల్లో వున్న వివక్షత అవరోధంగా మారుతు న్నది. పర్యవసానంగా అధిక సంఖ్యలో స్త్రీ పురుషులు నిరుద్యో గులుగా ఉంటున్నారు. శ్రామిక జనాభాలో ఆశించిన స్థాయిలో శ్రమిస్తున్నప్పటికీ చాలీ చాలని ఆదాయం ద్వారా దారిద్ర్య రేఖకు ఎగువకు తమ కుటుంబాలను తీసుకెళ్ళలేక పోతున్నారు. అత్య ధిక సంఖ్యాకులైన యువ జన, స్త్రీ, పురుషులకు ఎలాంటి ఉపాధులు లేవు. నిరుద్యోగ వ్యవస్థ అసాధారణ స్థాయికి పెరిగి పోతు న్నది. యువత పని లేకుండా ఉంటూ అవాంఛిత అలవాట్లకు లోనై తమ బంగారు జీవితాలను బలి పెడుతున్నారు. సామాజిక న్యాయం మానవ హక్కులు మరియు సమానత్వం అనే భావనలపై ఆధారపడింది. సామాజిక న్యాయం సాధించాలంటే మానవ హక్కులను పరిరక్షించి, వాటికి విలువను ఇచ్చి, ప్రతి మనిషి గౌరవాన్ని గుర్తించి, సమాన త్వం మరియు ఐకమత్యం అనే సూత్రాల ఆధారంగా సాంఘిక సమానత్వ సమాజ స్థాపన జరగాలి. అన్ని రకాల మానవ దోపిడీ వ్యక్తీకరణలను అణచి వేయాలి. యువజన స్త్రీ పురుషుల ఉపాధి లేమితో పాటు నానాటికీ పెరిగిపోతున్న బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించే చర్యలు గై కొనాలి. అలాగే బలవంతపు చాకిరీ, ఉపాధి లేమి, స్త్రీ పురుషులు మానవ అక్రమ రవాణా, దారి ద్ర్యం, ఉచ్చులనుండి విముక్తి కలిగించాలి. ప్రతి పౌరునికి జీవనాధారం అంటే సముచిత ఉపాధి కల్పించాలి. ఉపాధి అవకాశాలు కల్పించాలి. పని ప్రదేశాల్లో మౌలిక హక్కులను పరిరక్షించాలి..సామాజిక న్యాయం సాకారం కావాలంటే... పేదరిక నిర్మూలనకు, ప్రజలకు పూర్తి ఉపాధి మరియు మంచి పనిని అందించడానికి, స్త్రీ పురుషులకు సమాన హక్కులను సాధించడానికి, అలాగే అందరికీ సామాజిక సంక్షేమం మరియు సామాజిక న్యాయాన్ని అందించ డానికి పాలక వర్గాలు కృషి సల్పాలి.

## సిక్కోలు వైసీపీలో తలొాదారి

శ్రీకాకుళం, ఫిబ్రవరి 19, ఆమదాలవలస నియోజకవర్గంలో నాటి కాంగ్రెస్ నుండి మొన్నటి వైసీపీ వరకు.. నాకు టిక్కెట్ కావాలే! నాకు టికెట్ కావాలే గోల అనాదిగా వస్తున్నదే! అప్పట్లో ప్రతిఘటన సినిమాలో కోట ఒక డైలాగ్ అన్నారు... హైదరాబాద్ టికెట్ కొనలేనోళ్ళందరు నాకు టికెట్ కావాలి. అన్నోళ్ళే. రేపు ఎన్నికలొస్తే డబ్బులు ఖర్చు పెట్టగలమా! లేదా! అనే ఆలోచన పక్కన పెట్టి వైఎస్ జగన్ బొమ్మెట్టి గెలిచేస్తాం. గెలిస్తే. వాడి మీద, ఈడి మీద గెలిచాం. మినిస్ట్రీ ఇస్తారా అడుగుతారు. ఇప్పుడు అధికారం పోయింది కార్యకర్తలను ఆదుకోవాలి, పార్టీ గడ్డు పరిస్థితిలో ఉంది. రాబోయే ఎన్నికలలో ఎలా గెలుస్తాం అనే సమన్వయ ఆలోచనైతే ఈ ఆమదాలవలస నేతలకు లేదు. తాజాగా కుమారుడికి ఎలాగైనా రాబోయే ఎన్నికలులో టికెట్ ఇప్పించి తన వారసత్వ రాజకీయానికి పునాది వేయాలనే ఆలోచన మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంది. తనయుడు చిరంజీవి నాగ్ కోసం విశ్వ ప్రయత్నం చేశారు. ఐతే గతంలో అసమ్మతి నేతగా ఉన్న చింతాడ రవి కుమార్ అనే టెక్కలి ఐతం కాలేజ్ ప్రొఫెసర్ని మాజీ సిఎం జగన్ ఇంఛార్జ్ చేశారు. ఇక సీతారాంని పార్లమెంటుకు పంపే ఉద్దేశంతో శ్రీకాకుళం ఇంఛార్జ్‌ను చేశారు. ఇక్కడ ఆట మొదలు పెట్టారు సీతారాం. రాష్ట్ర కార్యదర్శి పదవితో సరుబుజ్జిలి ఎంపీపీ కిల్లి గోపాల వెంకటసత్యనారాయణను ఆమదాలవలసలో పార్టీ ఆఫీస్ తెరిపించి, అసమ్మతికి బీజం వేశారు.

కలివరం పంచాయతీ సర్పంచ్ గా కొర్లకోట సనపల లక్షన్నాయుడు.. టీడీపీ లీడర్ అల్లుడు తమ్మయ్యపేట గ్రామం కోట గోవింద రావు కూడా మెయిన్ రోడ్డులో వైసిపి ఆఫీసు జిల్లా వైసిపి అధికారప్రతినిధి హోదాలో ఏర్పాటు చేసి కుమారుడుతో సజ్జల, విజయసాయి. జగన్ ని అడపా దడపా కలుస్తూ నేను రెడీ అంటున్నారు. మాజీ ఎమ్మెల్యే బొడ్డేపల్లి సత్యవతి మాదిరిగా కాంగ్రెస్ ను వీడి ఆ కుటుంబంతో విభేదించి ఆగర్భ రాజకీయ శత్రువైన తమ్మినేనికి మున్సిపల్లో వెన్ను దన్నుగా నిలిచిన బొడ్డేపల్లి రమేష్ కుమార్ కూడా ఇంచార్జ్ పదవి ఆశించి తాను కూడా ఎన్నికలకు సై అంటున్నారు. గత ఎన్నికలలో పార్టీని వీడి స్వతంత్ర అభ్యర్థిగా 10 వేల ఓట్లు పొందిన సువ్వారి గాంధీ మళ్లీ వైసీపీలోకి కిల్లి జోక్యంతో ఎంట్రీ ఇస్తారని ప్రచారం జరుగుతోంది. కిల్లి ఒక్క సరుబుజ్జిలికి ఆమదాలవలస మునిసిపల్లో మాత్రమే ప్రభావం చూపిస్తారు. చింతాడ మునిసిపల్ బూర్జ సరుబుజ్జిలిలో ప్రభావం చూపిస్తారు. ఇక తమ్మినేని సీతారాం ఆమదాలవలసలో తనకంటూ ఒక వర్గం అభిమానులు ఐతే ఉన్నారు. కుమారుడు చిరంజీవి అందరితో తండ్రి మార్క్ తో వెళుతున్నా.. ఈయనపై కూడా ఆ ప్రచారం ఉంది. అధిష్టానం మాత్రం ఎట్టి పరిస్థితిల్లోనూ పార్లమెంట్ స్థానంలో తమ్మినేని ద్వారా కింజరాపు కోట గోడలు బద్దలు కొట్టించాలని భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. కులం కార్డుతో దువ్వాడ, పేరాడలతో భంగ పడ్డా ఎలాగైనా సీతారాంతో ఆ కోరిక నెరవేర్చు కోవాలనే సంకల్పంతో వైసీపీ ఉంది.అసెంబ్లీ సీటుపై ఉన్న ఇష్టం పార్లమెంట్ స్థానంపై లేదు. అధిష్టానం కాదు అంటే కొడుకుకి అసెంబ్లీ సీటు, తాను ఎంపీగా పోటీ చేసే ప్రతి పాదన సిద్ధం చేస్తున్నారు. అధిష్టానం కాదు అంటే కిల్లి పేరు అసెంబ్లీకి సిఫార్సు చేసేలా పావులు కదుపు తున్నారు. టీడీపీ ఇక్కడ బలంగా వున్న జెన్కో పవర్ ప్లాంట్ నెత్తిన పెట్టుకుని వివాదాలను కొని తెచ్చుకోవటం వైసిపికి లాభం చేకూర్చింది టీడీపీ అధిష్టానం. ఇప్పటికే ఒంటరిగా పోరాటం చేస్తూ ముందుకు పోయే కూన వైసిపికి పని కల్పించారు. ఇటీవల వైసిపి సానుభూతి పరులు జొన్నవలస, నెల్లిపర్తి గ్రామస్తుల ఇళ్ల కూల్చివేతను వైసీపీ తమ ఖాతాలో వేసుకుంది. ఈ అసమ్మతితో పంచ పాండవు లోయుద్ధం మొదలయ్యింది అనే పరిస్థితి కనిపిస్తోంది. 33వేల భారీ మెజారిటీతో ఓడిపోయినా ఈ అసమ్మతి కుంపటి ఏంటో అర్ధం కావటం లేదు అని వైసీపీ కార్యకర్తలు అంటున్నారు

## అక్రమ దందాలకు కేంద్రంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతం

రామగుండం అక్రమ దందాలకు రామగుండం పారిశ్రామిక ప్రాంతం కేరాఫ్ అడ్రస్ గా మారిందని బీఆర్ఎస్ పార్టీ నాయకులు కౌశికహరి అన్నారు. ఈ మేరకు పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొంతకాలం నుంచి అధికార పార్టీ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ స్థానికంగా ఇసుక, మట్టి, బూడిద అక్రమ దందాకు తెర లేపుతున్నారని అన్నారు. ఇదే క్రమంలో స్థానిక అవసరాలు పక్కనపెట్టి తనకు నచ్చిన కాంట్రాక్టర్లకు, దూర ప్రాంతాలకు యాష్ తో పాటు ఇసుక ను తరలిస్తున్నాడని ఆరోపించారు. బూడిదను స్థానికంగా ఉన్న లారీల యజమానులకు ఇవ్వకపోవడంతో ఆర్థికంగా నష్టపోతున్నారని, ఇదేక్రమంలో లారీ యాజమనులు జీవనోపాధి కోల్పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులలో స్థానిక కాంట్రాక్టర్లకు, స్థానికులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. గోదావరిఖని పట్టణంలోని ప్రధాన వ్యాపార కేంద్రం లక్ష్మీ నగర్ లో అభివృద్ధి పేరిట కూల్చివేతలు చేపట్టడం వల్ల వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. హైడ్రా మాదిరిగా వ్యాపారులను ఆర్థికంగా నష్టపరుస్తూ అభివృద్ధి మాట పక్కన పెడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ఈ ప్రాంతాన్ని ఏ విధంగా అభివృద్ధి చేస్తావో వివరించాలని డిమాండ్ చేశారు. దీంతో చిన్నాచితక వ్యాపారులు రోడ్డున పడే పరిస్థితిలో ఏర్పడ్డాయని పేర్కొన్నారు.

## రైతుల ఉసురు తగిలే కేసీఆర్ మంచాన పడ్డారు కవిత జైలు పాలయ్యారు

సూర్యాపేట దురాజ్ పల్లి లింగమంతుల స్వామి వారిని మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి , ఎమ్మెల్యేలు వేముల వీరేశం , బీర్ల ఐలయ్య , బత్తుల లక్ష్మారెడ్డి బుధవారం దర్శించుకున్నారు. మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ లింగమంతుల స్వామి గట్టుకు ఘాట్ రోడ్డు నిర్మాణాలనికి ఎన్నికలకోడ్ ముగిసిన అనంతరం నిధుల మంజూరు చేసాం. ఘాట్ రోడ్డు నిర్మాణానికి 80 కోట్లు అవసరమయిన మంజూరు చేస్తాం. అనాదిగా వస్తున్న జాతర కు వయసుతో తేడా లేకుండా వస్తున్న వయసు పై బడిన భక్తులు కాలినడకన పెద్దగట్టు ఎక్కడం కష్టంగా ఉంది. వచ్చే రెండేళ్లకు జరిగే జాతర నాటికి ఘాట్ రోడ్డు , విశ్రాంతి భవనాలు నిర్మిస్తామని అన్నారు.

అవసరమైతే ఏడాది నాటికే పెద్దగట్టు పనులు పూర్తి చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ప్రారంభిస్తాం. నీరివ్వని కాంగ్రెస్ సర్కారుకు రైతుల ఉసురు తగులుతుందన్న కవిత ఆరోపణలపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేసారు.

రైతుల ఉసురు తగిలే కేసీఆర్ మంచానికి పడ్డారు , కవిత జైలు పాలయ్యారని అయన అన్నారు.

# ప్రతిష్టాత్మక VETA ట్రావెల్ అవార్డు-2025 అందుకున్న సదరన్ ట్రావెల్స్







సదరన్ ట్రావెల్స్, భారతీయ ట్రావెల్ మరియు టూరిజం రంగంలో అగ్రగామిగా పేరుగాంచిన సంస్థ. ట్రావెల్స్ రంగంలో తమ విశిష్ట ప్రతిభను గుర్తించి, ప్రతిష్టాత్మకమైన VETA ట్రావెల్ అవార్డు-2025తో సత్కరించింది. 18-ఫిబ్రవరి, 2025న న్యూఢిల్లీలోని ITC మౌర్య హోటల్లో జరిగిన గొప్ప వేడుకలో గౌరవనీయులు సోఫీ చౌదరి గారు ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ వేడుకకు టూరిజం ప్రముఖులు, నిపుణులు, హాజరయ్యారు.

VETA ట్రావెల్ అవార్డు అనేది పర్యాటక రంగంలో అత్యంత గౌరవనీయమైన గుర్తింపులలో ఒకటి, నూతన ప్రదేశాల ఆవిష్కరణ , సేవా నైపుణ్యం మరియు నాయకత్వాన్ని ప్రదర్శించే సంస్థలకు అందిస్తుంది. సదరన్ ట్రావెల్స్, ట్రావెల్ మరియు టూరిజం అగ్రగామిగా ఉంది. 2000o దేశీయ మరియు అంతర్జాతీయ హాలిడే ప్యాకేజీలు, కార్పొరేట్ ట్రావెల్ సదుపాయాలను 55 సంవత్సరాలకు పైగా అనుభవంతో అందిస్తుంది.

ఈ అవార్డుపై సదరన్ ట్రావెల్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కృష్ణమోహన్ ఆలపాటి మాట్లాడుతూ,"VETA ట్రావెల్ అవార్డు-2025ని అందుకోవడం మాకు చాలా గర్వంగా ఉంది. ఈ గుర్తింపు మా విశిష్టతకు, అంకితభావాన్ని పునరుద్ఘాటిస్తుంది మరియు మా విలువైన కస్టమర్లకు అత్యుత్తమ సేవలను అందించడం కోసం మమ్మల్ని ప్రేరేపిస్తుంది. మేము ఈ విజయాన్ని మా కష్టపడి పనిచేసే సిబ్బందితో మరియు మమల్ని విశ్వసించే కస్టమర్లతో పంచుకుంటాము. ఈ గుర్తింపుతో మరింత బాధ్యత పెరుగుతుంది మరియు మా సేవలను మరింత మెరుగుపరచడానికి, కొత్త మైలురాళ్లను చేరుకోవడానికి మరియు ట్రావెల్ ఇండస్ట్రీలో ఉన్నత ప్రమాణాలను నెలకొల్పడానికి మేము కట్టుబడి ఉన్నాము.

# శివాజీ మహారాజ్ జయంతికి సెలవు ప్రకటించాలి:కేడి దినేష్





**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:**చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా బుధవారంనాడు శివాజీ బ్రిడ్జి గౌలిగూడలో శివాజీ మహారాజ్ని జయంతి సందర్భంగా ఘనంగా పెద్ద ఎత్తున భాజా భజంత్రీతో శివాజీ మహారాజ్ మరియు మాత జీజ బాయ్ వేశభూషత్ చిన్నపిల్లలు చాలా బ్రహ్మాండంగా తయారీ ఈ యుగపురుషులకి సందేశం మరియు సంస్కృతి సంస్కారం అమోఘం, ఇటువంటి కార్యక్రమాలు ప్రభుత్వమే స్వయంగా ఏర్పాటు చేయాలి మరియు చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా సెలవు ప్రకటించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నీ తెలుగుదేశం పార్టీ కేడి దినేష్ స్టేట్ వాణిజ్య సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ డిమాండ్ చేశారు మరియు చత్రపతి శివాజీ మహారాజ్ కు నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు సోమశేఖర్ కురుమ, మారుతి బిరాదర్, బాలాజీ దత్త, గణేష్ భవానే, నవనీత్ తప్పేలే, యోగేష్ ధమన్ సురే పాల్గొన్నారు



**అంబర్‌పేట్ ప్రజాబలం ప్రతినిధి:**బాగ్ అంబర్పేట్ రెడ్ బిల్డింగ్ వద్ద బుధవారంనాడు ఫిబ్రవరి 19 హిందూ సామ్రాట్ శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతి సందర్భంగా ఆ మహానుభావునికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఏ సుదర్శన్ శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రాథనా కార్యదర్శి గౌట్ గణేష్ శివసేన తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి మహేందర్ గౌడ్ జీవనగౌడ్ బానుప్రకేష్ సంజవ్ శ్రీనివాస్ రెడ్డి చంద్ర మనోహర్ తదితరులు పాల్గొన్నారు

# విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గోన్న మంత్రి కోమటిరెడ్డి

**మేడ్చల్ ప్రజాబలం ప్రతినిధి:** మేడ్చల్ జిల్లా బోడుప్పల్ కేశవనగర్ కాలనీలో శ్రీ అన్నపూర్ణ దేవి సహిత విశ్వనాథస్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వజ్రేష్ యాదవ్, బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గోన్నారు.

మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ కాశీ విశ్వనాధ ఆలయాలు తక్కువ సంఖ్యలో ఉంటాయి, బొడుప్పల్ లో ఈ ఆలయ నిర్మాణానికి ముందుకు వచ్చిన దాతలందరికి స్వామి వారి ఆశీస్సులు ఉండాలి. ఎన్నో ఏండ్లుగా పూర్తి కానీ ఘట్కేసార్ ఫ్లై ఓవర్ పనులు ప్రారంభం అయ్యాయి. పదేండ్లుగా పూర్తికాని సొంత ఇల్లు కలను మా హయంలో పూర్తి చేస్తున్నాము. కాశీ విశ్వనాథుని ఆశీస్సులు ప్రజలపై,రాష్ట్ర ముఖ్యమంత్రి,మంత్రి వర్గం పై ఉండాలని ప్రార్థిస్తున్నానని అన్నారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా చావా మరాఠా మండలం లక్ష్మణ్ రావును సన్మానించారు



**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:**శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా రథయాత్ర, గౌలిగూడ చమన్ లో బజరంగ్ సేన తెలంగాణ అధ్యక్షుడు ఎన్.ఆర్.లక్ష్మణ్ రావును చావా మరాఠా గ్రూప్ గౌలిగూడ వారు సమాజానికి అంకితం మరియు సేవకు సన్మానించారు.

వేడుకల్లో భాగంగా ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి, గొప్ప మరాఠా యోధుడికి నివాళులర్పించారు మరియు ధైర్యం, నాయకత్వం మరియు జాతి పట్ల ఆయనకున్న అంకితభావాన్ని చాటిచెప్పారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ స్ఫూర్తిదాయకమైన జీవితం మరియు సాధించిన విజయాలను స్మరించుకోవడానికి అనేక మంది ప్రముఖులు, సంఘం నాయకులు మరియు ఔత్సాహిక యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. హైందవీ స్వరాజ్య స్ఫూర్తిని ప్రతిధ్వనింపజేసే నినాదాలు చేశారు. సమాజంలో శివాజీ మహరాజ్ విలువలను కాపాడేందుకు సామూహిక ప్రతిజ్ఞతో కార్యక్రమం నిర్వహించారు.

# యనమలకు ఆల్ హ్యాపీస్ కు అడ్డంకులు

కాకినాడ, ఫిబ్రవరి 19,మాజీ మంత్రి యనమల రామకృష్ణుడికి తుని నియోజకవర్గంలో పట్టు చిక్కడం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ వైస్ ఛైర్మన్ల ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించింది. తిరుపతి కార్పొరేషన్ లో డిప్యూటీ మేయర్, పిడుగురాళ్ల వైస్ ఛైర్మన్ పదవిని కూడా టీడీపీ కైవసం చేసుకుంది. కానీ తుని విషయానికి వచ్చేసరికి రామకృష్ణుడు ఎత్తులు పారడం లేదు. సుదీర్ఘకాలం తునిని టీడీపీ గెలుచుకుందనుకున్నా ఆనందం, తన కుమార్తె తుని ఎమ్మెల్యే అయిందన్న సంతోషం కన్నా ఈ వైస్ ఛైర్మన్ పదవిని సొంతం చేసుకోలేకపోతున్నాననే బాధ యనమలలో ఎక్కువగా కనిపిస్తుంది. తాజాగా ఈరోజు కూడా తుని మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎన్నిక మరోసారి వాయిదా పడింది. కోరం లేకపోవడంతో వాయిదా వేసినట్లు ఎన్నికల అధికారి వెల్లడించారు. సమయం మించిపోవడంతో నాలుగోసారి కూడా తుని మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక వాయిదా పడింది. ఉదయం నుంచి తునిలో హైడ్రామా నడిచింది. టీడీపీకి చెందిన కౌన్సిలర్లు అందరూ కౌన్సిల్ హాలుకు చేరుకున్నా వైసీపీ కౌన్సిలర్లు మాత్రం హాజరు కాలేదు. వైసీపీ కౌన్సిలర్లందరూ... మాజీ మంత్రి దాడి శెట్టి రాజా తన పార్టీకి చెందిన కౌన్సిలర్లతో ఉన్నారు. ఆయన నుంచి బయటకు రప్పించేందుకు అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలించలేదు. ఇప్పటి వరకూ మూడుసార్లు వాయిదా పడటంతో నాలుగో సారి అయినా వైస్ ఛైర్మన్ ఎన్నిక జరుగుతుందని భావించారు. కానీ నేడు కూడా వాయిదా పడటంతో తిరిగి ఈ ఎన్నిక ఎప్పుడు నిర్వహిస్తారన్నది తెలియాల్సి ఉంది. తునిలో పట్టు పెంచుకుని పార్టీలో తన సత్తా చాటుదామనుకుంటున్న యనమల రామకృష్ణుడికి మాజీ మంత్రి దాడిశెట్టి రాజా చుక్కలు చూపిస్తున్నారు. తన వర్గంలో ఉన్న కౌన్సిలర్లు ఎటూ వెళ్లకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నారు. కోడిపిల్లలకు తల్లి కాపలా కాచుకుంటున్నట్లు కాపాడుకుంటున్నారు. దీంతో యనమలకు తుని మున్సిపాలిటీలో ఊపిరి సలపడం లేదు. అప్పటికీ పది మంది కౌన్సిలర్లు వైసీపీ నుంచి వెళ్లిపోయారు. అయితే మిగిలిన వారు వెళ్లకుండా తన పట్టును కాపాడుకుంటున్నారు. దీంతో అధికారాన్ని ఉపయోగించుకుని ఎన్నో ప్రయోగాలు చేస్తున్నా ఫలవంతం కావడం లేదు. తుని మున్సిపల్ ఛైర్మన్ పదవిని చేజిక్కించుకున్న తర్వాత పార్టీ హైకమాండ్ తన వైపు చూస్తుందని యనమల రామకృష్ణుడు భావించారు. ఇప్పటికే యనమల రామకృష్ణుడుకు పార్టీ అధినాయకత్వానికి మధ్య గ్యాప్ బాగా పెరిగింది. యనమల కుటుంబంలో అనేక మందికి టిక్కెట్లు ఇచ్చినప్పటికీ తనకు ఇంకా మంత్రి పదవి కావాలని పట్టుబట్టడం ఏంటన్నది పార్టీ అధినాయతక్వం ప్రశ్నిస్తున్నది. అదే సమయంలో తాను సీనియర్ గా పార్టీకి ఎంతో సేవలు చేశానని, కష్ట సమయంలో వెన్నుదన్నుగా ఉన్నానని, అలాంటి తనకు మంత్రి పదవి ఇవ్వకపోవడమేంటన్నది యనమల రామకృష్ణుడి సూటి ప్రశ్న గా ఉంది. యనమల బీసీలకు అనుకూలంగా, కాకినాడ పోర్టుపై చేసిన కామెంట్స్ కూడా అధినాయకత్వానికి ఇబ్బందికరంగా మారాయి. దీంతో ఆయనను దూరం పెట్టినట్లే కనిపిస్తుంది. ని పట్టణంలో గతంలో టీడీపీ మున్సిపల్ ఛైర్మన్ పీఠాన్ని మూడుసార్లు సొంతం చేసుకుంది. వైసీపీ, కాంగ్రెస్ ఒక్కోసారి తుని మున్సిపాలిటీ సొంతం చేసుకున్నాయి. అయితే ఈసారి వైస్ ఛైర్మన్ ఎన్నిక ద్వారా తన బలాన్ని చూపించుకునేందుకు ఇటు యనమల, అటు దాడిశెట్టి రాజా ఎవరి ఎత్తుల్లో వారున్నారు. వైస్ ఛైర్మన్ గెలిస్తే..మార్చిలో ఛైర్మన్‌పై అవిశ్వాసం పెట్టి ఆ సీటును కూడా తమ ఖాతాలో వేసుకోవాలని పార్టీలు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. ఈ క్రమంలోనే ఎవరికి వారు తగ్గకపోవడంతో వైస్ ఛైర్మన్ ఎన్నిక వాయిదా పడుతూ వస్తోంది.వైస్ ఛైర్మన్ ఎన్నిక రోజు టీడీపీలో చేరిన కౌన్సిలర్లు వస్తున్నారు కానీ..వైసీపీ కౌన్సిలర్లు రావడం లేదు. పైగా ఛలో తుని అని పిలుపునిచ్చి వైసీపీ పొలిటికల్ హీట్ క్రియేట్ చేస్తోంది. అయితే అధికారంలో ఉండి కూడా వైసీపీపై అప్పర్ హ్యాండ్ సాధించడంలో యనమల వెనుకబడిపోతున్నారట. దాడిశెట్టి రాజా వ్యూహానికి తగ్గట్లుగా టీడీపీ నేతల కౌంటర్ యాక్షన్ ప్లాన్ ఉండటం లేదన్న మాట సైకిల్ పార్టీ కార్యకర్తల నుంచి వినిపిస్తోంది.నాలుగోసారి కూడా తుని మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక వాయిదా పడటం చర్చనీయాంశం అవుతోంది. హైడ్రామా మధ్య పెండింగ్‌లో పడుతూ వస్తోంది. మాజీ మంత్రి దాడిశెట్టి రాజా తన కౌన్సిలర్లు చేజారిపోకుండా కాపాడుకోవడంలో సక్సెస్ అవుతున్నారు. ఆయన క్యాంప్ నుంచి కౌన్సిలర్లను బయటకు రప్పించేందుకు యనమల చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదట.ఇప్పటివరకు మూడుసార్లు వాయిదా పడటంతో నాలుగోసారైనా వైస్ ఛైర్మన్ ఎన్నిక జరుగుతుందని భావించారు. కానీ నాలుగోసారి కూడా వాయిదా పడింది. మరి ఐదోసారి అయినా వైస్ ఛైర్మన్ పీఠంపై ఏదో ఒకటి తేలుతుందా..లేక వాయిదాల ఎపిసోడ్ కంటిన్యూ అవుతుందా అనేది వేచి చూడాలి.పొలిట్ బ్యూరో లో కూడా కొత్త వారికి అవకాశం అంటే యువతరానికి అవకాశం కల్పించాలన్న ఉద్దేశ్యంతో హైకమాండ్ ఉంది. ఈ నేపథ్యంలోనే యనమల రామకృష్ణుడు తుని మున్సిపాలిటీపై జెండా ఎగురేసి కాలరు పైకెగరేద్దామనుకున్నారు. కానీ అది వీలు కావడం లేదు.

# హెల్మెట్.... మోత

విజయవాడ, ఫిబ్రవరి 19, విజయవాడ వాసులకు ముఖ్య గమనిక. మార్చి ఒకటి నుంచి రూల్స్ మారనున్నాయి. నిబంధనలు పాటించకపోతే మీ జేబుకు చిల్లు పడే అవకాశం ఉంది. మార్చి ఒకటి నుంచి హెల్మెట్ ధరించడం తప్పనిసరి చేయాలని విజయవాడ పోలీసులు నిర్ణయించారు. హెల్మెట్ ధరించకపోతే వేయి రూపాయలు జరిమానా విధించాలని నిర్ణయించారు. హెల్మెట్ వాడకంపై ఏపీ హైకోర్టు జారీ చేసిన ఆదేశాలను పటిష్టంగా అమలు చేయాలని విజయవాడ పోలీసులు నిర్ణయించారు. ప్రస్తుతం విజయవాడలో అధికారిక లెక్కల ప్రకారం వందకు 75 మంది ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరిస్తున్నారు. అయితే ఈ శాతాన్ని 75 నుంచి 95 శాతానికి పెంచాలని విజయవాడ పోలీసులు లక్ష్యంగా పెట్టుకున్నారు. 2025 మే ఆఖరి నాటికి ఈ లక్ష్యాన్ని చేరుకోవాలని పట్టుదలగా ఉన్నారు. ఈ నేపథ్యంలో హెల్మెట్ ధరించకపోతే భారీ జరిమానాలు విదించాలని నిర్ణయించారు.ప్రస్తుతం హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడిపేవారికి రూ.135 జరిమానా విధిస్తున్నారు ట్రాఫిక్ పోలీసులు. అయితే మార్చి ఒకటి నుంచి ఈ మొత్తాన్ని రూ.1000లకు పెంచారు. రాష్ట్రంలో జరుగుతున్న ద్వి చక్రవాహనాల రోడ్డు ప్రమాదాలపై ఏపీ హైకోర్టు ఇటీవల విచారణ జరిపింది. ఇలాంటి ప్రమాదాల్లో ఎక్కువ మంది చనిపోతూ ఉండటంపై ఆందోళన వ్యక్తం చేసింది. అయితే హెల్మెట్ ధరించి ఉంటే ఎక్కువ శాతం మంది బతికి ఉండేవారని కోర్టు అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో హెల్మెట్ వాడకం తప్పనిసరి చేయాలని పోలీసులను ఏపీ హైకోర్టు ఆదేశించింది.ఈ నేపథ్యంలో విజయవాడ పోలీసులు కూడా హెల్మె?ట్ ధారణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. నో హెల్మెట్, నో ఎంట్రీ విధానం కూడా తీసుకువచ్చారు. విజయవాడలోకి ప్రవేశించే మార్గాలైన ప్రకాశం బ్యారేజీ, కనకదుర్గ వంతెన, అజిత్ సింగ్ నగర్ ప్రాంతాల్లో ఎంట్రీ పాయింట్ల వద్ద నిత్యం తనిఖీలు, ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తున్నారు. హెల్మె?ట్ లేకుండా బండి నడిపేవారిని హెచ్చరిస్తూ హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పిస్తున్నారు. ఇదే సమయంలో ఈ ప్రచారంలోనూ విజయవాడ పోలీసులు కొత్త పద్ధతులు పాటిస్తున్నారు. హెల్మెట్ లేకుండా బండి నడుపుతున్న వారి కుటుంబసభ్యులను, భార్యా పిల్లలను రప్పించి.. వారి ద్వారా చెప్పిస్తున్నారు. అలాగే నగరవ్యాప్తంగా పెద్దఎత్తున బ్యానర్లు కూడా ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారికి భారీగా జరిమానాలు విధిస్తూ హెల్మెట్ వాడకాన్ని కఠినతరం చేస్తున్నారు

# శివాజీ ఉత్సవాల్లో అపశృతి 13 మందికి కరెంట్ షాక్, ఒకరు మృతి

**గజ్వేల్ ప్రజాబలం ప్రతినిధి:**వర్గల్ మండలం జబ్బపూర్ గ్రామంలో శివాజీ జయంతి ఉత్సవాల్లో అపశృతి దొర్లింది. జెండా ఆవిష్కరణ చేస్తుండగా 13 మందికి కరెంట్ షాక్ తగిలింది. ఘటనలో లింగ ప్రసాద్ (23 ) అనే యువకుడు మృతి చెందాడు., వడ్డే కర్ణాకర్ (25) పరిస్థితి విషమంగా వుంది. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలించారు. మిగతా క్షతగాత్రులను గజ్వేల్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

# వాయిస్ రైజ్ చేస్తే... సెంటిమెంట్

## ఇదే వైసీపీ అయింట్ మెంట్

విజయవాడ, ఫిబ్రవరి 19, వల్లభనేని వంశీ అరెస్ట్ సెంట్రిక్‌గా పొలిటికల్ హీట్ పెంచుతున్నారు. సరిగ్గా ఇదే టైమ్‌లో వైసీపీ అధినేత జగన్ విజయవాడ సబ్ జైలులో వంశీని ములాఖత్ అయి పరామర్శించారు. ఇదంతా ఒక ఎపిసోడ్ అయితే..మీడియా అడ్రస్ చేస్తున్న క్రమంలో జగన్ మాట్లాడిన మాటలు చర్చనీయాంశం అవుతున్నాయి.ఇప్పుడు వంశీని అరెస్ట్ చేశారు..రేపోమాపో దేవినేని అవినాశ్, కొడాలి నానిని కూడా ఇబ్బందిపెట్టొచ్చన్న ఆయన..దేనికీ భయపడేది లేదన్నట్లుగా చెప్పుకొచ్చారు. జగన్ మీడియాతో మాట్లాడుతున్నప్పుడు వెనకాల కొడాలి నాని, పక్కన పేర్నినాని..ఆ పక్కన దేవినేని అవినాశ్ ఆయన వెంటే ఉన్నారు. వంశీని పరామర్శించి..ఆయనపై నమోదైన కేసులు అక్రమమని చెప్పే క్రమంలో జగన్ ఎందుకు వీళ్లందరి పేర్లు తీసినట్లు అన్నదే హాట్ టాపిక్ అవుతోంది.వంశీ అరెస్ట్ తర్వాత ఏపీ పాలిటిక్స్‌లో మరోసారి పీక్‌లెవల్ హీట్ క్రియేట్ అయింది. ఇక నెక్స్ట్ కొడాలి నేని, రోజా, అంబటి రాంబాబు, పేర్నినాని, దేవినేని అవినాశ్ లాంటి వాళ్లను అరెస్ట్ చేస్తారంటూ ప్రచారం జరిగింది. కొందరు టీడీపీ నేతలు అయితే ప్రెస్‌మీట్ పెట్టి మరీ ఓపెన్‌గానే స్టేట్‌మెంట్లు ఇచ్చారు. అయితే ఇప్పుడు ప్రతిపక్ష వైసీపీ కూడా ఇదే మాట అంటోందితమ సొంత పార్టీ నేతలు మరికొందరు అరెస్ట్ కావొచ్చన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు నేతలు. వైసీపీ అధినేత జగన్ కూడా మీడియాకు ఇదే విషయాన్ని చెప్పారు. ఇప్పుడు వంశీ అరెస్ట్ కావొచ్చు..రేపోమాపో కొడాలి నాని, దేవినేని అవినాశ్‌ను కూడా ఇబ్బంది పెట్టొచ్చని..అన్నింటినీ చట్టబద్దంగా ఎదుర్కొంటామని చెప్పుకొచ్చారు జగన్.అయితే నెక్స్ట్ అరెస్ట్ వాళ్లదే అని ప్రచారం జరుగుతున్న వేళ..ఆ ఇద్దరు, ముగ్గురు నేతలు జగన్ వెంట..వంశీ ములాఖత్ సందర్భంగా కనిపించడం మాత్రం హాట్ టాపిక్‌గా మారింది. అంటే కొడాలి నాని, దేవినేని అవినాశ్, పేర్నినాని కూడా త్వరలో అరెస్ట్ అవుతారని వైసీపీ అధినేత కూడా ఫిక్స్ అయిపోయారా అన్న చర్చ జరుగుతోంది. తమ పార్టీ నేతలు తప్పుచేయలేదని కవర్ డ్రైవర్ చేసుకుంటున్నప్పటికీ..అసలు మ్యాటరేంటో తెలిసే జగన్ అలా మాట్లాడి ఉంటారన్న టాక్ కూడా వినిపిస్తోంది.ఆ ముగ్గురు నేతలు కూడా వంశీ తర్వాత తమ వంతేనని మెంటల్‌గా ఫిక్స్ అయిపోయినట్లుగానే కనిపిస్తోంది. ఇన్నాళ్లు సైలెంట్‌గా ఉన్న నేతలు..ఇప్పుడు మీడియా ముందుకు వచ్చి..అరెస్ట్ చేస్తే చేసుకోమనండి అంటూ స్టేట్‌మెంట్లు ఇవ్వడం చూస్తుంటే..అరెస్టులకు, కేసులకు ప్రిపేర్ అయ్యే మాట్లాడుతున్నారన్న చర్చ కూడా సాగుతోంది.ఎలాగూ అరెస్ట్ చేస్తారని అలాంటప్పుడు భయపడి దాక్కున్నట్లు కాకుండా జనంలో ఉంటేనే ఎక్కువ మైలేజ్ వస్తుందని భావిస్తున్నారట. అంతేకాదు తమ జోలికి రాకముందే వాయిస్ రేజ్ చేస్తే ప్రభుత్వం కాస్త బ్యాక్ స్టెప్ వేయొచ్చన్న స్కెచ్ కూడా వస్తున్నారట. అందుకే నెక్స్ట్ అరెస్ట్ అయ్యేది వాళ్లే అంటూ ప్రచారం జరుగుతున్న నేతలంతా ఆల్ ఆఫ్ సడెన్‌గా యాక్టీవ్ అయినట్లు కనిపిస్తున్నారు. వంశీ ములాఖత్ కోసం వెళ్లిన పార్టీ అధినేత జగన్ వెంట కనిపించి..తామెక్కడికీ పారిపోలేదని చెప్పే ప్రయత్నం చేశారట.అయితే జగన్ మీడియాను అడ్రస్ చేస్తూ కొడాలి నాని, దేవినేని అవినాశ్ పేర్లను స్పష్టంగా ప్రస్తావించారు. ఆ ఇద్దరిని కూడా ఇబ్బందిపెట్టొచ్చని జగన్ స్టేట్‌మెంట్ ఇవ్వడం చూస్తుంటే..వైసీపీ అరెస్ట్‌లకు ప్రిపేర్ అయినట్లే కనిపిస్తోంది. పార్టీ తరఫున లీడర్లకు లీగల్ సపోర్ట్ కూడా ఇస్తున్నారు. అవసరమైతే సుప్రీంకోర్టు వరకు వెళ్లైనా అరెస్టయ్యే నేతలకు అండగా నిలవాలని భావిస్తోందట వైసీపీ. అయితే జగన్ కామెంట్స్‌పై టీడీపీ మాత్రం తీవ్రస్థాయిలో మండిపడుతోంది.ఫాల్స్ కేసులు, ప్రజాస్వామ్యం అని మాట్లాడే అర్హత జగన్‌కు, వైసీపీ నేతలకు లేదంటున్నారు టీడీపీ నేతలు. చంద్రబాబు, లోకేశ్ కుటుంబాన్ని నోటికొచ్చినట్లు మాట్లాడిన వంశీని జగన్ వెనకేసుకురావడం..పోలీస్ అధికారులకు వార్నింగ్ ఇవ్వడం జగన్‌కే చెల్లిందంటున్నారు టీడీపీ నేతలు. వైసీపీ హయాంలో లాగా తాము అక్రమంగా నిర్బంధించి..టార్చర్ పెట్టడం లేదని..చట్టప్రకారమే అరెస్టులు, మిగతా ప్రాసెస్ అంతా జరిగిందని అంటున్నారుకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వంశీ, కొడాలి నానిని అరెస్ట్ చేయాలంటూ..టీడీపీ అధిష్టానం మీద క్యాడర్ ప్రెజర్ ఉంది. ఈ క్రమంలోనే వల్లభనేని వంశీ అరెస్ట్ జరిగిపోయింది. ఇక నెక్స్ట్ కొడాలి నానినే అంటున్నారు. బయట జరుగుతున్న ప్రచారానికి, టీడీపీ నేతలు చెప్తున్న దానికి బలం చేకూర్చేలా జగన్ కూడా కామెంట్స్ చేశారు. చంద్రబాబు, లోకేశ్ కుటుంబాన్ని కొడాలి నాని నోటికొచ్చినట్లు తిట్టారని..వైజాగ్ లాంటి ప్లేస్‌లలో ఇప్పటికే ఆయనపై కేసులు నమోదయ్యాయిఇక టీడీపీ ఆఫీస్ మీద దాడి కేసులో దేవినేని అవినాశ్ కూడా అరెస్ట్ అవుతారన్న ప్రచారం జరుగుతోంది. ఇక పేర్నినాని బియ్యం స్కామ్ విషయంలో ఇప్పటికే అలిగేషన్స్ ఫేస్ చేస్తున్నారు. ఈ క్రమంలో ఎప్పుడు ఎవరి అరెస్ట్ చేస్తారోనన్న ఆందోళన అయితే వైసీపీలో కనిపిస్తోంది. పైకి మాత్రం నేతలంతా గంభీరంగా స్టేట్‌మెంట్లు ఇస్తున్నారు.వంశీని అరెస్ట్ చేస్తే ఏమైంది..తమను అరెస్ట్ చేస్తే ఏమవుతుందని..భయపడేదేలే అన్నట్లుగా చెప్పుకొస్తున్నారు. ఈ నేపథ్యంలో అరెస్టులపై ప్రభుత్వ పెద్దల అడుగులు ఎలా ఉండబోతున్నాయన్నదే చర్చనీయాంశంగా మారింది. ఇదే ఊపులో ఇంకా అరెస్టులు ఉంటాయా లేక..మూమెంట్ చూసి వంశీని అరెస్ట్ చేసినట్లు ఏ హడావుడి లేని టైమ్‌లో మిగతా వారిని కూడా లోపల ఏస్తారా అనేది ఉత్కంఠ రేపుతోంది. రాబోయే రోజుల్లో ఏం జరగబోతుందో చూడాలి మరి.

# నివేదికలే కానీ.. అమలు ఎక్కడ

విద్యా సంవత్సరంలో విద్యార్థులకు పరీక్షల కాలం వచ్చేసింది. ఒకవైపు పిల్లలకు పరీక్షల టెన్షన్ పెరుగుతుం టే, మరోవైపు వారి తల్లిదండ్రులలో మాత్రం టెన్షన్ రెండింతలవుతుంది. పిల్లల పరీక్షలతో పాటు, రాబోయే విద్యా సంవత్సరంలో ప్రత్యేకించి ప్రయివేట్ పాఠశాలల్లో చెల్లించాల్సిన ఫీజులపై ఆందోళనతో పేరెంట్స్ ఇప్పటి నుండే సతమతమవుతున్నారు. ఈ టెన్షన్లు ఏటా షరామామూలే అయినా ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం ప్రయివేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్ర ణ కోసం ముందడుగు వేస్తుండడంతో పేరెంట్స్ కొంత ఆశాదృక్పథంతో ఉన్నారు. ప్రయివేట్ పాఠశాలల్లో అడ్డూ అదుపు లేని ఫీజుల కట్టడి కోసం విద్యా కమిషన్ చేసిన సిఫార్సులను చట్టం రూపంలో తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తుందనే వార్తలు కాస్త ఊరట కలిగిస్తున్నాయి.విజ్ఞానం, విలువల కంటే మార్కులకే ప్రాధాన్యతిస్తున్న ప్రస్తుత కాలమాన పరిస్థితుల్లో ప్రయివేట్ స్కూళ్లకు ఆదరణ పెరిగింది.

తమ కంటే తమ పిల్లల భవిష్యత్ మరింత మెరుగ్గా ఉండాలని కోరుకునే తల్లిదండ్రులు, వారికి తామిచ్చే ప్రధానమైన ఆస్తి మంచిగా చదివించడమే అనే భావనతో ఎంత ఖర్చుకైనా వెనుకాడడం లేదు. ఈ బలహీనతను ఆసరాగా చేసుకొ ని కొన్ని ప్రయివేట్ పాఠశాలలు ముక్కుపిండి అధిక ఫీజులు వసూలు చేస్తున్న ఘటనలు నిత్యం వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఉన్న సుమారు 11,500 ప్రయివేట్ స్కూళ్లల్లో ఫీజుల నియంత్రణ కోసం మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి నేతృత్వంలోని విద్యా కమిషన్ 'తెలంగాణ ప్రయివేట్ అన్‌ఎయిడెడ్ స్కూల్ రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమిషన్ ముసాయిదా బిల్లు-2025' పేరిట జనవరి 24న పలు సిఫా ర్సులతో ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. ఈ బిల్లును చట్టం చేయాలని ప్ర భుత్వ వర్గాలు యోచిస్తున్నట్టు వార్తలు రావడం స్వాగతించాల్సిన పరిణామం.

మౌలిక వసతులు లేమితో ఇరుకైన భ వనాల్లో, క్రీడా ప్రాంగణాలు లేకుండా తరగతి గదుల్లో పరిమితికి మించి విద్యార్థుల తో బోధన సాగిస్తున్న ప్రయివేట్ పాఠశాలల్లో విద్యావ్యవస వ్యాపార వస్తువుగా మారిన నేపథ్యంలో ఈ కమిషన్ అనేక సూచనలు చేసింది. పే స్కూల్స్, టెక్నో స్కూల్స్, ఇంటర్నేషనల్, ఈ-టెక్నో, ఒలంపియాడ్ వంటి ఆకర్షణీయమైన పేర్లతో భారీగా ఫీజులు వసూలు చేస్తున్న విద్యా సంస్థలను కట్టడి చేయడానికి విద్యా కమిషన్ క్షేత్రస్థాయిలో పలు విద్యా సంస్థల యాజమాన్యాలతో, పేరెంట్స్ కమిటీలతో, విద్యావేత్తలతో, నిపుణులతో చర్చించడమే కాక, ఇతర రాష్ట్రాల్లోని విధి విధానాలను కూడా పరిశీలించి ప్రభుత్వానికి విలువైన సూచనలను అందించింది. రాష్ట్రంలోని ప్ర యివేట్ విద్యాసంస్థలు వాటి స్థాయిని బట్టి ఏడాదికి రూ.10 వేల నుండి రూ.20 లక్షల వరకు ఫీజులు వసూలు చేస్తున్నట్టు ఈ కమిటీ దృష్టికి వచ్చింది. గతంలో ఫీజుల ని యంత్రణ కోసం ప్రభుత్వం జీవో జారీ చేసి నా న్యాయపరమైన సమస్యలతో ప్రక్రియ ఆగిపోవడంతో ప్రయివేట్ పాఠశాలల ఆగడాలకు అంతే లేకుండా పోయిందని, గతం లో తిరుపతిరావు కమిటీ సిఫార్సులను ప్ర యివేట్ పాఠశాలలు తుంగలో తొక్కుతు న్నా పర్యవేక్షణ కరువైందని, విద్యా కమిటీని బంధనలను విద్యా సంస్థలు అటకెక్కించినా అడిగే నాథుడే లేరని గుర్తించిన కమి షన్ ప్రభుత్వానికి సలహాలు, సూచనలు చేసింది.తెలంగాణలో ప్రయివేట్ పాఠశాలలు అధికంగా వసూలు చేస్తున్న ఫీజుల ని యంత్రణకు ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో ఒక రెగ్యులేటరీ కమిషన్, జిల్లా స్థాయిల్లో ప్రత్యేక రెగ్యులేటరీ కమిషన్లు ఏర్పాటు చేసి వాటికి చట్టబద్ధత కల్పించాలనే ప్రధానమై న సిఫార్సు చేసింది. రాష్ట్ర స్థాయి కమిషన్ చైర్మన్‌గా సుప్రీం కోర్టు/హై కోర్టు రిటైర్డ్ జడ్జి లేదా రిటైర్డ్ ఐఏఎస్ అధికారిని నియమించాలని చెప్పింది. పాఠశాల యాజమా న్యాల ప్రతినిధులను, రిటైర్డ్ ప్రొఫెసర్లను, విద్యావేత్తలను, విద్యా శాఖలో పనిచేసి రిటైర్డ్ అయిన ఉన్నతాధికారిని, ఒక చార్టెర్డ్ అకౌంటెంట్‌ను సభ్యులుగా నియమించా లి. గ్రేటర్ పరిధిలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజిగిరి జిల్లాల్లోని పాఠ శాలల ఫీజులను స్టేట్ ఫీజు రెగ్యులేటరీ కమిషన్, మిగత జిల్లాల్లో ఫీజుల ఖరారు కోసం కలెక్టర్ ఆధ్వర్యంలో డీఎఫ్ఆర్‌సీ ఏర్పాటు చేసి బాధ్యతలు అప్పగించాలని కమిషన్ చెప్పింది.ప్రయివేట్ పాఠశాలలను 5 కేటగిరీలు గా విభజించి, వాటికి వేర్వేరు ఫీజులు ఖ రారు చేయాలని కమిషన్ సూచించింది. ఆయా పాఠశాలలకు ఉన్న స్థలం, ప్రయోగశాలలు, కంప్యూటర్ ల్యాబ్, డైనింగ్ హా ళ్లు, క్రీడా స్థలం, ఇతర సౌకర్యాల ఆధారం గా కేటగిరీలు, ఫీజులు నిర్ధారించాలని కమిషన్ పేర్కొంది. ఖరారు చేసిన ఫీజుల వివ రాలను పాఠశాల వెబ్‌సైట్లలో పెట్టి అంతే తీసుకోవాలి.మేనేజ్‌మెంట్లు అడ్మిషన్ ఫీజులు వసూలు చేయకుండా, ట్యూషన్ ఫీజును మాత్రమే తీసుకోవాలని కీలకమై న సిఫార్సు చేసింది. ఎప్పటికప్పుడు ఫీజులకు సంబంధించిన ఆడిట్ నివేదికలను కూడా బహిర్గతం చేయాలని కమిషన్ కీలక సూచన చేసింది.నిర్దేశించిన ఫీజు కంటే అధికంగా వసూ లు చేసే విద్యా సంస్థలపై వెంటనే విచారణ జరిపి మొదటిసారి రూ.లక్ష జరిమానా వి ధించాలి. రెండోసారి ఆ సంస్థ నుండి అదే తప్పిదం పునరావృతమైతే రూ.2 లక్షలు, మూడోసారి రూ.5 లక్షల జరిమానా వే యాలి. అయినా మార్పు రాకపోతే ఆ పా ఠశాల అనుమతులను రద్దు చేయాలనే క ఠినమైన సిఫార్సులను కమిషన్ ప్రభుత్వానికి సూచించింది. పాఠశాలలో ఉండే గ్రం థాలయం, ల్యాబ్స్, కంప్యూటర్ ల్యాబ్ సౌ కర్యాలతో పాటు టీచర్ల విద్యార్హతలు, పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల సంఖ్య, పాఠశాల నిర్వహణకు అయ్యే ఖర్చుల ఆ ధారంగా ఫీజులు ఉండాలని కమిషన్ స్ప ష్టం చేసింది. అధికంగా ఫీజులు వసూలు చేసే అంశమే కాకుండా విద్యా ప్రమాణాలను పరిరక్షించడం, ఉపాధ్యాయుల సా మర్థ్యం పెంపు, పాఠశాలలపై పర్యవేక్షణ, తనిఖీలు చేపట్టడం, విద్యా హక్కు చట్టం అమలు వంటి అధికారాలను కూడా కమిటీలకు ఇవ్వాలని కమిషన్ సూచించింది.ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలుగు రాష్ట్రా ల్లో ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్‌లో ప్రయివేట్ పాఠశాలలపై సరైన నిఘా లేకపోవడంతో ఫీజులపై కట్టడి లేకుండా పో యింది. ఉదాహరణకు దేశంలోని ఒక ప్ర ముఖ విద్యా సంస్థ ఉత్తరాది రాష్ట్రాల్లో వ సూలు చేసే ఫీజుల కంటే, హైదరాబాద్‌లోని తమ ఫ్రాంచైజీలలో అధిక ఫీజులు వసూలు చేస్తోంది. పిల్లల అడ్మిషన్ల కోసం ప్రయివేట్ స్కూళ్లకు వెళ్తే తల్లిదండ్రులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తూ ఇబ్బందులు పె ట్టే పద్ధతికి స్వస్తి పలకాలి. ఇప్పటికే అధిక ఫీజుల నియంత్రణతో పాటు విద్యాసంస్థ ల్లో సంస్కరణల కోసం మధ్యప్రదేశ్, గుజ రాత్ ప్రభుత్వాలు చేసిన చట్టాలు సత్ఫలితాలిస్తుండడంతో వాటిని కూడా పరిగణ లోకి తీసుకోవాలి.

తెలంగాణ ప్రభుత్వం విద్యారంగంలో సమస్యల పరిష్కారానికి, సంస్కరణల కోసం 2024 జులైలో మం త్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్క ఆధ్వర్యంలో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసి పలు చర్యలు చేపట్టింది.అందరికీ అందుబాటులో ఉండాల్సిన విద్య కార్పొరేటర్ల చేతిలో ఒక వ్యాపార వస్తువుగా మారిపోవడం దురదృష్టకరం.

ప్ర స్తుత పరిస్థితుల్లో చదువును కొనలేక, చదువుకోలేక ఇబ్బందులు పడుతున్న పేద, మ ధ్య తరగతి వర్గాలకు ఉపశమనం కలిగించేలా ప్రయివేట్ పాఠశాలల్లో ఫీజుల ని యంత్రణకు, విద్యా వ్యవస్థలో సంస్కరణల కోసం రాష్ట్రంలో ప్రత్యేక చట్టం చేయా ల్సిన ఆవశ్యకత ఉంది. విద్యా కమిషన్ నివేదికపై మంత్రివర్గ ఉపసంఘం చర్చించి రా బోయే విద్యా సంవత్సరం ఆరంభం నాటి కే ఒక చట్టాన్ని తయారుచేస్తే ప్రయివేట్ పాఠశాలల దాష్టీకాల నుండి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు విముక్తులవుతారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దనే విద్యా శాఖ కూడా ఉండడంతో ప్రయివేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల కట్టడికి, విద్యా వ్యవ స్థలో సంస్కరణలకు ఆయన ప్రత్యేక చొర వ తీసుకొని చట్టం రూపొందించి వీలైనంత త్వరగా అమలు చేస్తారని ఆశతో ఎదురు చూస్తున్నా

# మమతా వర్సెస్ పవన్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19 (న్యూస్ పల్స్) మహా కుంభమేళాను మృత్యు కుంభమేళాగా యూపీ ప్రభుత్వం మార్చిందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ,యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ పై ఫైర్ అయ్యారు. అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడిన మమత యూపీ ప్రభుత్వం కుంభమేళా నిర్వహించడంలో విఫలమైందని విమర్శించారు. జనవరి 29వ తేదీన ప్రయోగరాజ్‌లో జరిగిన తొక్కిసలాటలో 30 మంది భక్తులు మృతి చెందారు. 60 మంది గాయపడ్డారు. గత శనివారం న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో కుంభమేళాకు వెళ్లే రైలు ఎక్కే క్రమంలో జరిగిన తొక్కిసలాటలో మరో 18 మంది మృత్యువాత పడ్డారు.కుంభమేళా అసెంబ్లీ వేదికగా పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ స్పందించారు. మహా కుంభమేళాను, యోగీ ఆధిత్యనాథ్ ప్రభుత్వం మృత్యుకుంభంగా మార్చి వేసిందని ఆరోపించారు. మృతుల సంఖ్యను తక్కువగా చూపించే ప్రయత్నం యూపీప్రభుత్వం చేస్తోందని విమర్శించారు. ప్రజలు, మీడియా చేసే విమర్శలు నుంచి తప్పించుకునేందుకు వందల మృత దేహాలను దాచి పెట్టారని ఆరోపించారు. మహా కుంభమేళాను తాను కూడా గౌరవిస్తానని, గంగా మాత అంటే ఎంతో గౌరవమని చెప్పుకొచ్చారు మమతా బెనర్జీ. అయితే యూపీ ప్రభుత్వం చేసిన ఏర్పాట్లను తీవ్రంగా తప్పుబట్టారు. యోగి సర్కార్ సరైన ఏర్పాట్లు చేయలేదని, చేసి ఉంటే ఈ పరిస్థితి ఏర్పడేది కాదని మమత అభిప్రాయపడ్డారు. మహా కుంభమేళాలో వీఐపీ సంస్కృతి నడిచిందని, ధనికుల కోసం లక్ష డేరాలు, చక్కటి ఏర్పాట్లు చేశారన్నారు. అదే రీతిలో పేదలకు ఎందుకు ఏర్పాట్లు చేయలేదని యోగీ సర్కార్‌ను నిలదీశారు. పేద ప్రజలకు అవరమైన కనీస ఏర్పాట్లను యూపీ ప్రభుత్వం చేయలేదని, ఈ మహా కుంభమేళాను నిర్వహించడంలో ఎలాంటి ప్రణాళిక లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.మమత బెనర్జీ చేసిన కామెంట్స్‌పై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ స్పందించారు. సనాతన ధర్మంపై కామెంట్స్ చేయడం నాయకులకు చాలా ఈజీ అయిపోయిందని మండిపడ్డారు. కోట్ల మంది విశ్వాసాలను దెబ్బతిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట్ల మంది ఒక చోటకు చేరినప్పుడు చాలా సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుందని అన్నారు. జరిగిన దుర్ఘటనలకు విచారం వ్యక్తం చేయాల్సిందే కానీ విమర్శలు సరికాదని సూచించారు.

రికార్డు స్థాయిలో కుంభమేళాకు భక్తులు - యూపీ ప్రభుత్వం 37 రోజుల్లో 55 కోట్ల మంది మహా కుంభమేళాకు వచ్చారని యూపీ ప్రభుత్వం ప్రకటించింది. ఇది రికార్డుగా యోగీ సర్కార్ పేర్కొంది. గంగ, యుమున, సరస్వతి నదుల సంగం ప్రయాగ్ రాజ్‌లో ఫిబ్రవరి 14 నాటికి 50 కోట్ల మంది పవిత్ర స్నానాలు ఆచరించారని వెల్లడించింది. ఈ నాలుగు రోజుల్లోనే మరో 5 కోట్ల మంది మహా కుంభమేళాకు వచ్చినట్లు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం తెలిపింది.

# రీ సర్వే రాజకీయం...

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:ఫిబ్రవరి 19**, తెలంగాణలో కులగణన తప్పుల తడక అంటూ విపక్షాలు, బీసీ , ఎస్సీ ఎస్టీ సంఘాల నుంచి విమర్శలు రావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం రీ సర్వే చేపట్టింది. తొలిరోజు రీసర్వేకు మంచి స్పందన వచ్చిందన్నారు అధికారులు. ఈనెల 28వరకు రీసర్వే కొనసాగుతుందని.. కులగణనలో వివరాలు నమోదు చేసుకోనివారంతా ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. రెండోసారి సర్వేకోసం మూడంచెల విధానాన్ని అమలు చేస్తున్నారు అధికారులు. ఆన్ లైన్ తో పాటు ఆఫ్ లైన్ లోనూ వివరాలు సేకరిస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేశారు. ఈ టోల్ ఫ్రీ నెంబర్ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పని చేస్తుంది తెలిపారు. ఫోన్ చేసిన వారి ఇళ్లకి వెళ్లి ఎన్యుమరేటర్లు వివరాలు నమోదు చేసుకుంటున్నారు. తొలి దశ కులగణనలో పాల్గొననివారు తమ ఆధార్, మొబైల్ నంబర్, అడ్రస్, పోస్టల్ పిన్‌కోడ్ లాంటి వివరాలను కాల్ సెంటర్‌కు అందజేస్తున్నారు. మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సెంటర్స్‌లో వివరాలు నమోదు చేసుకుంటున్నారు. ఆ డీటెయిల్స్ ఆధారంగా సర్వే అధికారులే వారి ఇళ్లకు వెళ్లి వివరాలను సేకరిస్తున్నారు.కులగణనపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏకంగా బీసీ కమిషన్ రంగంలోకి దిగింది. ఛైర్మన్ నిరంజన్ సహా బీసీ కమిషన్ సభ్యులు.. రాపోలు జయప్రకాశ్, సురేందర్ కూడా హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. బీసీ కమిషన్ ఛైర్మన్ చాంద్రాయణగుట్ట కుమ్మరివాడి బస్తీలో తిరిగారు. గతంలో సర్వేలో పాల్గొనని వారి ఇంటికెళ్లి.. కులగణనలో తమ పేర్లు నమోదు చేయించుకోవాలని అవగాహన కల్పించారు.గతంలో నిర్వహించిన సర్వేలో మొత్తం కోటి 15లక్షల కుటుంబాలకు గాను కోటి 12 లక్షల కుటుంబాలు సర్వేలో పాల్గొన్నాయి కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో వెల్లడించింది. కులగణనలో పాల్గనని 3లక్షల 56వేల మంది కోసం రెండోసారి సర్వేకు అవకాశం కల్పించింది.

కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు..

రేవంత్ రెడ్డి ప్రధాని మోదీ కులంపై చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన కామెంట్స్ చేశారు. రాహుల్ గాంధీ కులము, మతము జాతి లేనివారంటూ వ్యాఖ్యానించారు. రాహుల్ తల్లి సోనియాగాంధీ క్రిస్టియన్ అని, రాహుల్ గాంధీ తాత ఫిరోజ్‌ఖాన్ గాంధీ.. రాజీవ్ గాంధీ తండ్రి ముస్లిం అయితే రాహుల్ గాంధీ కూడా ముస్లిం అవుతారన్నారు. కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి కామెంట్లకు సంజయ్ కౌంటర్ ఇస్తూ.. తెలంగాణ రాష్ట్రంలో కులం, మతం మీద చర్చ జరుగుతుండటం దురదృష్టకరమన్నారు. 1994లో మోదీ కులాన్ని బీసీగా మార్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. తండ్రి కులమే కొడుకుకు వస్తుందంటున్న కాంగ్రెస్ వాళ్లు సమాధానం చెప్పాలని.. నరేంద్ర మోదీ పక్కా ఇండియన్ అంటూ పేర్కొన్నారు. 10 శాతం ముస్లింలను బీసీలుగా మార్చారు. బీసీలకు ఇచ్చేది 32 శాతమే. 42 శాతం ఎలా అవుతుందన్నారు. లవ్ జిహాదీ, మత మార్పిడిలకు వ్యతిరేకంగా మహారాష్ట్ర తరహాలో తెలంగాణలోనూ చట్టం రావాలన్నారు. హిందూ బీసీలకు 42శాతం ఇస్తే కేంద్రం సహకరిస్తుందంటూ బండి సంజయ్ పేర్కొన్నారు.బీసీలకు రిజర్వేషన్ కల్పించాలన్న చిత్తశుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదన్నారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. కాంగ్రెస్ చేసిన కులగణనను ఒక్క కులసంఘం కూడా ఆమోదించలేదని విమర్శించారు..కాంగ్రెస్ ప్రభుత్వం రెండోసారి కులగణన కూడా చిత్తశుద్ధితో చేయడం లేదంటున్నారు బీఆర్ఎస్ నేతలు. బీసీలకు న్యాయం చేయాలన్న ఉద్దేశం ప్రభుత్వానికి కనిపించడం లేదని ఆరోపించారు..ఇక ఈ రీ సర్వేతోనైనా కులాల లెక్క తేలుతుందా? స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తారా అని కులసంఘాలు ప్రశ్నిస్తున్నాయి.

# అయోధ్యలో కుట్ర భగ్నం

లక్నో, ఫిబ్రవరి 19 (న్యూస్ పల్స్) అయోధ్యలోని రామమందిర పరిసరాల్లో అనుమానాస్పద డ్రోన్ ఎగురుతూ కనిపించడం కలకలం రేపింది. వెంటనే అప్రమత్తమైన భద్రతా అధికారులు డ్రోన్‌ను నేలకూల్చారు. ఆలయానికి సమీపంలో ఇలాంటి ఘటనలు జరగడం భద్రతాపరమైన ఆందోళనలను రేకిత్తించింది.. వాస్తవానికి రామమందిర ప్రాంతంలో, ఆలయానికి దగ్గరగా డ్రోన్లు ఉపయోగించడాన్ని ప్రభుత్వం నిషేధం విధించింది.. అయితే, యాంటీ డ్రోన్ వ్యవస్థను పరీక్షిస్తున్న సమయంలో ఈ అనుమానాస్పద డ్రోన్ గుర్తించినట్లు అధికారులు తెలిపారు. భద్రతా అధికారులు వెంటనే అప్రమత్తమై, డ్రోన్‌ను నేలకూల్చినట్లు ప్రకటించారు.రామాలయం ప్రాంతంలో గందరగోళం సృష్టించేందుకు, పెద్ద సంఖ్యలో భక్తులను చంపేందుకు ఇది ఒక లోతైన కుట్ర అంటూ పేర్కొంటూ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ కేసులో దర్యాప్తు జరుగుతోందన్న పోలీసులు మరిన్ని వివరాలు ఇవ్వడానికి నిరాకరించారు.ముందుగా, బాంబు నిర్వీర్య దళం డ్రోన్ కెమెరాను క్షుణ్ణంగా పరిశీలించి, ఎటువంటి భద్రతా ముప్పు లేదని నిర్ధారించిందని అధికారులు తెలిపారు. దీనికి సంబంధించి రామ జన్మభూమి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.డ్రోన్ ను నేలకూల్చిన తర్వాత.. వెంటనే రంగంలోకి అధికారులు అనుమానిత వ్యక్తిని గుర్తించి, అతన్ని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.. ప్రాథమిక విచారణలో, నిందితుడు హర్యానాలోని గురుగ్రామ్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించినట్లు తెలిసింది. ఆలయ భద్రతను మరింత మెరుగుపరిచేందుకు నూతన భద్రతా చర్యలు తీసుకోవాలని సంబంధిత విభాగాలు నిర్ణయించాయి.రామమందిర పరిసరాల్లో డ్రోన్ల నిషేధాన్ని మరింత కఠినతరం చేస్తున్నట్లు భద్రతా అధికారులు ప్రకటించారు. ఆలయానికి రెండున్నర కిలోమీటర్ల దూరంలో ఎక్కడైనా డ్రోన్ ఎగురుతున్నా, యాంటీ డ్రోన్ వ్యవస్థ వెంటనే గుర్తించి చర్యలు తీసుకుంటుందని అధికారులు తెలిపారు. రామమందిరం వద్ద భక్తుల రద్దీ అధికంగా ఉండే కారణంగా, భద్రతా చర్యల్లో ఎటువంటి లోపం ఉండకూడదని.. ఈ ఘటన నేపథ్యంలో భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులు నిర్ణయించారు.

# మొదటి ప్రాధాన్యత గెలుపు సాధ్యమా

**కరీంనగర్‌ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 19,** పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గం పరిధిలోని కరీంనగర్, మెదక్, నిజామాబా ద్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలు ఉన్నాయి. వీటి పరిధిలో 3,41,313 మంది ఓటర్లు ఉన్నారు. ఉపాధ్యాయ నియోజకవర్గం పరి ధిలో 25,921 మంది ఓటర్లు ఉన్నారు. పట్ట భద్రుల నుంచి మొదటి ప్రాధాన్యతతో అభ్యర్థి గెలవాలంటే ఒక లక్షా 71 వేల ఓట్లు అభ్యర్థికి రావాల్సి ఉంటుంది. పట్టభద్రుల బరిలో 56 మంది అభ్యర్థులు పోటీలో ఉ న్నారు. జాతీయ, రాష్ట్ర పార్టీల నుంచి 10 మంది బరిలో ఉన్నారు. ప్రతి అభ్యర్థి తమకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఓట ర్లను అభ్యర్థిస్తున్నారు. గతంలో కంటే ఈసా రి ఓట్ల సంఖ్య పెరగడంతో మొదటి ప్రాధా న్యతపై గెలవడం కత్తిమీద సామే.ఎందు కంటే కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ పార్టీ అభ్య ర్థులతోపాటు పలువురు స్వతంత్ర అభ్యర్థు లు ఈ ఎన్నికలను సవాల్ గా తీసుకుని ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితు లను చూస్తే అభ్యర్థుల విజయావకాశాలు రెండవ ప్రాధాన్యత ఓట్ల మీదే ఆధారపడ నుంది. మొదటి ప్రాధాన్యతలో 51 శాతం ఓట్లు రాకుంటే రెండవ ప్రాధాన్యత ఓట్లు, కింది అభ్యర్థి నుంచి లెక్కిస్తూ ఎలిమినేట్ చేస్తుంటారు. ఇలా లెక్కింపు చేస్తున్న సమ యంలో 51 శాతం దాటినవారు గెలుపొంది నట్లు ప్రకటిస్తారు.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గంలో కూడా మొదటి ప్రాధాన్య తతో గెలవడం ప్రస్తుతం ఉన్న పోటీని బట్టి చూస్తే అసాధ్యమనే చెప్పవచ్చు. ఈ రెండు నియోజకవర్గాల్లో సైలెంట్ ఓటింగ్ జరిగితే మాత్రం అభ్యర్థులు మొదటి ప్రాధాన్యత తోనే గెలుపొందే అవకాశాలు ఉన్నాయి. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలు తమ అభ్యర్థుల గెలుపును సవాల్ తీసుకుని విస్తృత ప్రచారం చేస్తుండడంతో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం సాధారణ ఎన్నికల ప్రచారాన్ని మరిపిస్తున్నది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కరీంనగ ర్ ఉమ్మడి జిల్లా ఓటర్ల పాత్ర కీలకం కానుం ది. దాదాపు సగం ఓట్లు ఉమ్మడి జిల్లా పరిధిలోనే ఉన్నాయి. ఇందులో జగిత్యాల జి ల్లాలో 35,281 ఓట్లు, పెద్దపల్లి జిల్లాలో 31,037 ఓట్లు, కరీంనగర్ జిల్లాలో 71,545 ఓట్లు, రాజన్న సిరిసిల్ల జిల్లాలో 22,397 ఓ ట్లు ఉన్నాయి. ఇక్కడి ఓట్లే కీలకం కానుండ దంతో అభ్యర్థులు కరీంనగర్ ఉమ్మడి జిల్లా ను కలియ తిరుగుతూ ఆత్మీయ సమ్మేళనా లు నిర్వహిస్తూ విస్తృత ప్రచారం చేస్తు న్నారు.

# సైబర్ మోసాలకు చెక్...

ముంబై, ఫిబ్రవరి 19, (న్యూస్ పల్స్) సైబర్ నేరాల కట్టడి ఇప్పుడో సవాల్‌గా మారింది. అమాయకులను మోసం చేసేందుకు.. ప్రతీ సందర్భాన్ని అనుకూలంగా మార్చుకుంటున్నారు సైబర్ నేరగాళ్లు. నేడు సామాన్యులకు అతిపెద్ద సమస్య ఆన్‌లైన్ స్కామ్, సైబర్ మోసం. తమ సౌలభ్యం కోసం ప్రతి చెల్లింపు, ప్రయాణ టికెట్ బుకింగ్ నుంచి ప్రతిదీ ఆన్‌లైన్‌లోకి వచ్చింది. క్రమంగా మోసాలకు కొత్త డిజిటల్ పద్ధతులు కనిపెడుతూనే ఉన్నారు. టెలిమార్కెటర్ల ముసుగులో అనేక మోసాలు జరిగాయి. నేటికీ స్కామర్లు ఈ పద్ధతిని ఎక్కువగా అమలు చేస్తూ మోసాలకు పాల్పడుతున్నారు. కానీ ఇప్పుడు స్కామర్లకు చెక్ పెట్టేందుకు ట్రాయ్ సిద్ధమవుతోంది. సామాన్యులను కాపాడటానికి, స్పామ్ కాల్స్, మెసేజ్‌లను నియంత్రించడానికి ట్రాయ్ కొత్త ప్రణాళికను సిద్ధం చేసింది. టెలికాం రంగాన్ని నియంత్రించే ట్రాయ్, ఇప్పుడు స్కామ్ సంఘటనలను ఆపడానికి స్పామ్ కాల్స్, సందేశాలను అరికట్టడానికి సిద్ధమైంది. టెలి మార్కెటింగ్ కంపెనీలు కూడా దీని పరిధిలోకి తీసుకువచ్చేందుకుంది ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా త్వరలో ఒక సంప్రదింపు పత్రాన్ని తీసుకురానుంది. ఇది టెలి మార్కెటర్లను నియంత్రించడానికి ఒక చట్రం కావచ్చు. స్కామర్లు స్కామ్ చేయడానికి సాధారణంగా అత్యంత ప్రజాదరణ పొందిన పద్ధతి అయిన టెలిమార్కెటింగ్ కాల్స్, ాటా లను పర్యవేక్షించడానికి నిబంధనలు ఉండవచ్చు. స్పామ్ కాల్స్, సందేశాలను నియంత్రించడానికి ఇప్పటికే ఉన్న నియమాలు ఇంకా వాటి ప్రభావాన్ని చూపించడం లేదు. ఈ నేపథ్యంలో కొత్త రూల్స్ తీసుకువచ్చేందుకు సిద్ధమవుతోంది. మరోవైపు, ట్రాయ్ ప్రణాళికను టెలికాం కంపెనీలు చాలా విమర్శిస్తున్నాయి. స్పామ్‌ను నియంత్రించడానికి ప్రస్తుతం రూపొందించిన నియమాలు ప్లేయర్‌లు, టెలి మార్కెటర్‌ల వంటి ప్రధాన వాటాదారులను మినహాయించాయని రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్ మరియు వొడాఫోన్ ఐడియా వంటి కంపెనీలు చెబుతున్నాయి. అదే సమయంలో, దీనిపై కొత్త నిబంధనలు ఎప్పుడు తీసుకువస్తామో, అప్పుడు అన్ని పార్టీల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటామని ట్రాయ్ తెలిపింది. వారి ఆందోళనలను తొలగించడానికి కృషి చేస్తామని ట్రాయ్ చెబుతోంది. టెలికాం కంపెనీల అతిపెద్ద ఆందోళన ఏమిటంటే వారు టెలి మార్కెటింగ్, ాు ప్లాట్‌ఫామ్‌లకు మౌలిక సదుపాయాల ప్రదాత మాత్రమే. కానీ స్పామ్‌ను ఆపడానికి, అదనపు నియమాలు, నిబంధనలు, నిర్వహణ ఖర్చులను వాటిపై విధించడం జరుగుతుంది. ఇదిలావుంటే, భారతదేశంలో ప్రతిరోజూ 1.5 నుండి 1.7 బిలియన్ల వాణిజ్య సందేశాలు పంపడం జరుగుతుంది. ఈ విధంగా, ప్రతి నెలా దేశంలోని అన్ని టెలికాం వినియోగదారులకు మొత్తం 55 బిలియన్ వాణిజ్య సందేశాలు పంపడం జరుగుతుంది. అటువంటి పరిస్థితిలో, వీటిలో స్పామ్‌ను గుర్తించడం సంక్లిష్టమైన, ఖరీదైన పని. ఈ నేపథ్యంలో ఆందోళన వ్యక్తమవుతోంది. చూడాలి మరీ ట్రాయ్ తీసుకువచ్చే కొత్త నిబంధనలు ఏమేరకు సామాన్యులకు సైబర్ క్రైమ్ నుంచి రక్షణగా ఉంటాయో..!

# టెన్త్ విద్యార్థిని ఆత్మహత్య




విశాఖపట్నం: అక్కయ్యపాలెం ఎన్జీజీఓఎస్ కాలనీలో విష్ణు విల్లా అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్న టెన్త్ క్లాస్ విద్యార్థిని కే. సాస అనుమానాస్పద పరిస్థితుల్లో ఆత్మహత్యకు పాల్పడింది. సీతమ్మధారలోని ప్రెసిడెన్షియల్ స్కూల్‌లో చదువుతున్న ఈ బాలిక ఏమి జరిగిందనేది స్పష్టంగా తెలియరాలేదు. కుటుంబ సభ్యులు గమనించి హాస్పిటల్‌కు తరలించేందుకు ప్రయత్నించినా, మార్గమధ్యంలోనే మృతి చెందింది. సమాచారం అందుకున్న నాలుగో పట్టణ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బాలిక ఆత్మహత్యకు గల కారణాలపై అధికారులు విచారణ కొనసాగిస్తున్నారు.

# తండేల్ లో కలెక్షన్ల జాతర

హైదరాబాద్, ఫిబ్రవరి 19 రియల్ స్టోరీ ఆధారంగా తెరకెక్కిన 'తండేల్ ' మూవీకి ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ దేవిశ్రీ ప్రసాద్ మ్యూజిక్ అందించాడు. ప్రేమ కోసం బ్రతికే జంట లవ్ స్టోరీతో పాటుగా దేశభక్తి ని కూడా యాడ్ చేశారు. మ్యూజిక్ డైరెక్టర్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, ప్రొడక్షన్ వ్యాల్యూస్ సినిమాకు హైలెట్ అయ్యాయి.. సినిమా బ్లాక్ బాస్టర్ హిట్ అయ్యింది. ఇక కలెక్షన్స్ కు భారీగా వసూల్ చేసింది. ఈ మూవీ తొలి రోజు నుంచి 11 రోజుల వరకు బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టిస్తుంది.. థియేటర్లలోకి వచ్చిన 5 రోజులకే 100 కోట్ల క్లబ్ లోకి చేరడం మామూలు విషయం కాదు.. ఇక ఆరు రోజులకు ఎన్ని కోట్ల గ్రాస్ ను వసూల్ చేసిందో ఒకసారి చూద్దాం..శ్రీకాకుళం జిల్లా సముద్ర తీర ప్రాంతాల్లో నివసించే జాలర్ల పరిస్థితి ఎలా ఉంటుంది అనేది ఈ స్టోరీగా తీసుకున్నారు. ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లాలో జరుగుతున్న కొన్ని పరిణామాలతో కూడిన స్టోరీ లైన్‌ఆధారంగా తెరకెక్కిన తండేల్ సినిమాను దాదాపు రూ. 75 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కించారు. చందూ మొండేటి, నాగ చైతన్య కాంబో రావడంతో మూవీపై భారీ అంచనాలు నెలకున్నాయి.. ఈ మూవీ ప్రీరిలీజ్ బిజినెస్ కూడా ఎక్కువగానే జరిగింది. తండేల్ సినిమా వరల్డ్ వైడ్ రూ.52 కోట్ల ప్రీ రిలీజ్ బిజినెస్ చేసిందని సమాచారం. ఈ మూవీ బ్రేక్ ఈవెన్ టార్గెట్‌ను 105 కోట్ల గ్రాస్ కలెక్షన్లు, 54 కోట్ల షేర్ వసూలు చేయాల్సి ఉంటుంది అని ట్రేడ్ వర్గాలు పేర్కొన్నాయి.. షో పడినప్పటి నుంచి ఐదు రోజుల వరకు 70 కోట్లకు పైగానే వసూల్ చేసింది. ఇక పదకొండు రోజులకు గాను 125 కోట్లకు పైగా వసూల్ చేసిందని మేకర్స్ పోస్టర్ ద్వారా అనౌన్స్ చేశారు. మరి ఈ మూవీ ఆరు రోజులకు గాను ఎన్ని కోట్ల కలెక్షన్లను అందుకుందో ఒకసారి చూద్దాం..తండేల్ మూవీ 11 రోజుల కలెక్షన్ల వివరాల్లోకెళ్తే.. ఈ సినిమా ఫస్ట్ డే పాజిటివ్ టాక్ సొంతం చేసుకోవడంతో కాసుల వర్షం కురుస్తుంది. బాక్సాఫీస్ దగ్గర సాలిడ్ వసూళ్లు రాబట్టింది. ఇలా తండేల్ తొలి రోజు ప్రపంచ వ్యాప్తంగా రూ.21.27 కోట్ల గ్రాస్ చేసి, హీరో నాగ చైతన్య కెరీర్‌లో తొలి రోజు అత్యధిక వసూలు రాబట్టిన మూవీగా నిలించింది.. అదే జోరు రెండో రోజు కూడా కొనసాగింది. రూ.20 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. ఇక మూడో రోజు రూ. 22 కోట్లు. ఇక నాలుగవ రోజు రూ. 10 కోట్లకు పైగా వసూల్ చేసింది. ఐదో రోజు కలెక్షన్స్ చూస్తే తెలుగు రాష్ట్రాలు, కన్నడలో కలిపి రూ. 5 కోట్లు, ఓవర్సీస్‌తో కలిపి తండేల్ మూవీ 5 డే రూ. 6.5 కోట్ల గ్రాస్ వసూళ్లను నమోదు చేసే అవకాశముందని ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి. అంటే 80 కోట్లకు పైగా వసూల్ చేసిందనేకొనసాగజులకు 100 కోట్ల కు పైగా వసూల్ చేసిందని వార్తలు ఇండస్ట్రీలో వినిపిస్తున్నాయి. కేవలం ఐదు రోజుల్లో బాక్సాఫీస్ రికార్డులు బ్రేక్ చేసేలా కలెక్షన్స్ రావడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అవుతున్నారు.. 10 రోజులకు వందకోట్లను క్రాస్ చేసింది. అలాగే 11 రోజులకు 125 కోట్లు వసూల్ చేసిందని తెలుస్తుంది. ప్రస్తుతం థియేటర్లలో పెద్దగా చెప్పుకొదగ్గ సినిమాలు లేవు. కలెక్షన్స్ పెరిగే అవకాశాలు ఉన్నాయని ఇండస్ట్రీలో టాక్

# నేడు ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం




ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 20న నిర్వహించబడుతుంది. చట్టపరంగా ఎలాంటి వివక్షత, తారతమ్యం లేకుండా ప్రజలందరికి సమన్యాయం జరగాలని ఐక్యరాజ్య సమితి పిలుపునిచ్చిన రోజుకు గుర్తుగా ఈ దినోత్సవం జరుపుకుంటారు.

పేదరికం, నిరుద్యోగం వంటి సమస్యలను అధిగమించడానికి చేయవలసిన కృషికోసం ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం జరుపుకోవాలన్న ప్రతిపాదనను 2007, నవంబరు 26న జరిగిన ఐక్యరాజ్యసమితి ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం, ఎ/ఆర్ఈఎస్/62/10 పై తీర్మానించగా 2009, ఫిబ్రవరి 20న తొలిసారిగా ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం జరుపబడింది.

విధులు...

సామాజిక న్యాయాన్ని ప్రోత్సహించవలసిన అవసరాన్ని గుర్తించి పేదరికం, లింగ సమానత్వం, నిరుద్యోగం, మానవ హక్కులు, సామాజిక రక్షణ వంటి అనేక సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నించడం

అంతర్జాతీయంగా వివిధ దేశాల మధ్య స్నేహ బాంధవ్యాలు ఏర్పాటుచేయడం, సామరస్య వాతావరణం సాధించడం, వివిధ దేశాలమధ్య సమాన ప్రాతిపదికపై సంబంధాలు నెలకొల్పడం

విలువలు, స్వేచ్ఛ, వ్యక్తి గౌరవం, భద్రత, ఆర్థిక సామాజిక పురోభివృద్ధి వంటి ప్రాథమిక అంశాల విషయంలో ఎటువంటి వివక్షత పాటించకుండా సామాజిక న్యాయం అమలయ్యేలా చూడడం

# దళపతి సింహగర్జనేనా

**హైదరాబాద్(ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 19,** రెండు దశాబ్దాలకు పైగా ఉమ్మడి రాష్ట్రంలోనూ? ఇప్పుడు తెలంగాణలోనూ ఆయన సెంట్రిక్‌గానే పాలిటిక్స్ నడుస్తూ వచ్చాయి. కేసీఆర్ పేరు తలవని రోజంటూ లేకుండా రాజకీయాలు నడిచాయి. అయితే ఏడాది క్రితం జరిగిన ఎన్నికల్లో ఓటమి తర్వాత కేసీఆర్ మౌనంగా ఉండటం కొన్నాళ్లుగా హాట్ టాపిక్‌గా మారింది. మధ్య మధ్యలో అప్పుడప్పుడు..తనను కలిసిన నేతలు, కార్యకర్తలతో కేసీఆర్ మాట్లాడిన మాటలు ట్రెండింగ్ అవుతూనే ఉన్నాయి.అయితే సార్ మౌ నం ఇక వీడినట్లేనన్న టాక్ గులాబీదళంలో విన్పిస్తోంది.. పొలిటికల్‌గా ఫుల్ యాక్టీవ్ కాబోతున్నారన్న చర్చ గత కొంతకాలం కొనసాగుతూ ఉంది. సరిగ్గా ఇదే టైమ్‌లో కేసీఆర్ బర్త్ డే చాలా గ్రాండ్‌గా నిర్వహించారు గులాబీసైనికులు. గతంలో ఎప్పుడూ లేనట్లుగా తెలంగాణ భవన్‌లో సంబరాలు హోరెత్తాయి. ఎర్రవెల్లిలోని గులాబీ బాస్ వ్యవసాయ క్షేత్రానికి అభిమానులు, కార్యకర్తలు పోటెత్తారు. బర్త్ డే తర్వాత సరిగ్గా వన్ డే గ్యాప్‌లోనే బీఆర్ఎస్ కార్యవర్గ సమావేశానికి ప్లాన్ చేశారు కేసీఆర్.. తెలంగాణ భవన్‌లో నిర్వహించే మీటింగ్‌కు రాష్ట్ర కార్యవర్గం, జిల్లాల అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలతో పాటు మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, డీసీసీబీ, డీసీఎంఎస్ అధ్యక్షులు, పార్టీ నియోజకవర్గ ఇంచార్జులు హాజరుకానున్నారు. లోక్‌సభ పోల్స్‌లో ఘోర ఓటమి తర్వాత.. గులాబీ బాస్ నిర్వహిస్తున్న పార్టీ కార్యవర్గం సమావేశం ఇదే.ఈ భేటీలో భవిష్యత్ కార్యాచరణపై కీలక నిర్ణయాలు వెల్లడిస్తారని టాక్. పార్టీకి జోష్‌నిచ్చేలా కేసీఆర్ భారీ ప్రణాళికతో రంగంలోకి దిగబోతున్నారని చర్చించుకుంటున్నారు గులాబీ నేతలు. ఈ నెలాఖరులో సభ పెట్టాలనుకుంటున్నామని ఇప్పటికే జహీరాబాద్ కార్యకర్తల సమావేశంలో చెప్పారు కేసీఆర్. అయితే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు ఈ నెల 27తో ముగియన్నాయి. ఫిబ్రవరి 28న లేకపోతే మార్చి ఫస్ట్ వీక్‌లో భారీ బహిరంగ సభకు ప్లాన్ చేస్తున్నారట గులాబీ బాస్. అంతే కాదు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుల నియామకంతో పాటు పార్టీ మారిన పది ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఇంచార్జుల నియామకం కూడా చేయనున్నారట. రాష్ట్ర కార్యవర్గాన్ని కూడా రీషఫ్లింగ్ చేయాలని భావిస్తున్నారట. పొలిట్ బ్యూరోలో కొత్తవారికి అవకాశం కల్పించే ఆలోచన కూడా చేస్తున్నారట. యంగ్ లీడర్లకు పార్టీ పదవులు ఇస్తే రాబోయే నాలుగేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం మీద గట్టిగా పోరాడుతారని ప్లాన్ చేస్తున్నారట కేసీఆర్.మార్చి ఫస్ట్ వీక్‌లో నిర్వహించే సభలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని ప్లాన్ చేస్తున్నారట కేసీఆర్. జనగామ, గజ్వేల్, కామారెడ్డి అసెంబ్లీ సెగ్మెంట్లలో ఎక్కడో ఓ చోట సభ పెట్టాలని అనుకుంటున్నారట. కామారెడ్డిలో బీసీ సింహగర్జన పెట్టాలనుకున్నప్పటికీ కాంగ్రెస్ సర్కార్ రీసర్వే అంటూ స్టేట్‌మెంట్ ఇవ్వడంతో బీఆర్ఎస్ కాస్త ఆలోచనలో పడ్డట్లు టాక్ వినిపిస్తోంది.అయితే రైతుల సమస్యలపై ప్రత్యేకంగా ఓ సభ నిర్వహించి రేవంత్ ప్రభుత్వ వైఫల్యాలను ఎక్స్‌పోజ్ చేయాలని డిసైడ్ అయ్యారట. మరోవైపు బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి వచ్చే ఏప్రిల్ 27కు 25ఏళ్లు పూర్తి చేసుకోనుంది. ఈ నేపథ్యంలో పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలను గ్రాండ్‌గా నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నారట. దాంతో క్యాడర్‌లో ఫుల్ జోష్ నింపి..ఇకపై జిల్లాల పర్యటనలు, సమస్యలపై ఎప్పటికప్పుడూ స్పందిస్తూ జనంలోనే ఉండాలని భావిస్తున్నారట గులాబీ బాస్.అయితే అధికారం కోల్పోయిన జరుగుతున్న పార్టీ విస్తృత స్థాయి సమావేశంపై ఆసక్తి కొనసాగుతోంది. కేసీఆర్ మళ్లీ రాజకీయంగా యాక్టీవ్ కానున్నారని..కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాడేందుకు బీఆర్ఎస్ క్యాడర్‌ను సిద్ధం చేస్తారని అంటున్నారు. ఎన్నికల్లో ఓటమి చెందినా క్షేత్రస్థాయిలో బలంగా ఉండటం.. స్థానిక సంస్థల ఎన్నికలు రానుండడంతో పార్టీని బలోపేతం చేసే యోచనలో గులాబీ అధినేత ఉన్నారట. కార్యవర్గ భేటీ తర్వాత ప్రెస్‌మీట్ పెట్టి కేసీఆర్ భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తారని అంటున్నారు గులాబీ పార్టీ నేతలు.మార్చిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సెషన్ కంటే ముందే ఓ భారీ బహిరంగ సభ ద్వారా పబ్లిక్‌లోకి వెళ్లాలని భావిస్తున్నారట కేసీఆర్. ఇక బడ్జెట్ ప్రవేశపెట్టిన రోజు శాసనసభకు వెళ్లి ఆ తర్వాత నిత్యం ప్రజల్లోనే ఉండాలని..ముఖ్యంగా రైతుల సమస్యల మీద ఫోకస్ పెట్టాలని అనుకుంటున్నారట. గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనకు..ఇప్పుడున్న పరిస్థితులను వివరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను క్యాష్ చేసుకోవాలని చూస్తున్నారట. గులాబీ దళపతి వ్యూహమేంటి..భవిష్యత్ కార్యాచరణ ఎలా ఉండబోతుందనేది చూడాలి మరి.

# ఢిల్లీని దాటేసిన భాగ్యనగరం



**హైదరాబాద్(ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 19,** హైదరాబాద్ నగరం విశ్వనగరంగా అభివృద్ధి చెందుతోంది. అనేక జాతీయ, అంతర్జాతీయ సంస్థలు నగరంలో పెట్టుబడులు పెడుతున్నాయి. దీంతో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు హైదరాబాద్‌లో సెటిల్ అవుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు కూడా నగరబాట పడుతున్నారు. నగరంలో మెరుగైన ఉపాధి అవకాశాలు ఉండటంతో సిటీలో సెటిల్ అయ్యేవారి సంఖ్య నానాటికీ పెరుగుతోంది. దీంతో హైదరాబాద్ నగర జన సాంద్రత పెరిగుతోంది. జన సాంద్రత విషయంలో తాజాగా దేశ రాజధాని ఢిల్లీని హైదరాబాద్ వెనక్కి నెట్టింది. తెలంగాణ స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్ -2024 నివేదిక గణంకాలు వెల్లడించింది. నగరంలో చదరపు కిలోమీటరుకు 18,161 మంది జనాభా సాంద్రత ఉన్నట్లు వెల్లడించింది. ఈ సంఖ్య రాజధాని ఢిల్లీలో చదరపు కిలోమీటరుకు 11,313 మాత్రమే ఉన్నట్లు పేర్కొంది. జన సాంద్రత విషయంలో ఇండియాలో ముంబై తొలి స్థానంలో ఉంది. అక్కడ చదరపు కిలోమీటరుకు 28,508 ఉన్నట్లు గణాంకాల ద్వారా వెల్లడైంది. ప్రపంచంలో అత్యంత జనసాంద్రత కలిగిన నగరంగా ఫిలిప్పీన్స్‌లోని మనీలా నిలిచింది. అక్కడ ఒక చదరపు కిలోమీటరులో 43,079 మంది నివసిస్తున్నారు.అయితే వేగవంతమైన పట్టణీకరణ ఓ సవాల్ లాంటిదేనని నిపుణులు అంటున్నారు. అది రెండు వైపులా పదును ఉన్న కత్తి లాంటిందని చెబుతున్నారు. జనాభా పెరుగుదలతో ఓ వైపు హైదరాబాద్ నగరం వృద్ధి పథంలోకి వెళ్తున్నా.. అదే సమయంలో అందుకు అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించటం ప్రభుత్వానికి శక్తికి మించిన పని అంటున్నారు. పెరగుతున్న జనాభా మౌలిక సదుపాయాలు, ప్రజా సేవలు, ఇండ్ల నిర్మాణంపై ఒత్తిడిని పెంచుతాయని చెబుతున్నారు. ఇదిలా ఉండగా.. ఓ వైపు హైదరాబాద్ నగరంలో జన సాంద్రత పెరుగుతుండగా.. తెలంగాణలో మాత్రం పరిస్థితి వేరుగా ఉంది.2011 జనాభా లెక్కల డేటా ప్రకారం.. రాష్ట్ర జనాభా 3.5 కోట్లుగా ఉంది. తెలంగాణ మె?త్తం 1,12,077 చదరపు కిలోమీటర్ల భౌగోళిక విస్తీర్ణాన్ని కలిగి ఉంది. చదరపు కిలోమీటరుకు 312 మంది జనాభా సాంద్రతను కలిగి ఉంది. 2031 నాటికి ఇది మరింత తగ్గే ఛాన్స్ ఉందని నిపుణులు చెబుతున్నారు. రాష్ట్రంలో యువ జనాభా కూడా తగ్గుతున్నట్లు అంచనా వేస్తున్నారు. 2031 నాటికి 39 ఏళ్ల వయస్సు లోపు ఉన్నవారి జనాభా 0.23 శాతం తగ్గే ఛాన్స్ ఉందని అంటున్నారు. అదే సమయంలో 40 ఏళ్లు పైబడిన వారి సంఖ్య పెరుగుతుందని.. దీని కారణంగా రాష్ట్రంలో వృద్ధ జనాభా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఈ అంశం ఇప్పుడు ఆందోళన కలిగిస్తోంది.

# బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** ఈటెల రాజేందర్ కాషాయ బుక్ పై ఎమ్మెల్సీ బాల్మూర్ వెంకట్ స్పందించారు. ఐఏఎస్ ,ఐపీఎస్ లను వారి పని వారు సరిగ్గా చేయండని సీఎం చెప్పారు. ఈటెల దానిని కూడా తప్పు పడుతున్నారు . మీ చిట్టాలు,అక్రమాలు బయట పడతాయనే భయం తో మీరు ఇలా మాట్లాడుతున్నారు. ఎంపీగా, మాజీ మంత్రిగా పని చేసిన అనుభవం ఉంది మీరు మాట్లాడటం సరికాదు. బీఆర్ఎస్ పార్టీ తో.. హరీష్ రావు, కేటీఆర్ లతో లోపాయికారి ఒప్పందం చేసుకుంది మీరు. బీజేపీ,బీఆర్ఎస్ ఒక్కటే మాట్లాడే మాటలు కూడా ఒక్క లాగే ఉన్నాయి. కవిత పింక్ బుక్ అంటే ఈటెల కాషాయ బుక్ అని మాట్లాడుతున్నారు. ఈటెల మాట్లాడుతూ మాట్లాడుతూ పింక్ బుక్ అని అంటున్నారు. లోపాయికారి ఒప్పందం ఉంది కాబట్టి ఏ బుక్ లో లెక్కలు రాయాలో ఈటెలకు అర్థం కావడం లేదు. లెక్కలే రాయాల్సి వస్తె మీ భూ అక్రమాలు.. అవినీతి దందాలు కాషాయ బుక్ లో రాయాలి. పింక్ బుక్ లో రాయాల్సి వస్తె లిక్కర్ స్కాం గురించి రాయాలి. ఇప్పటికైనా ఈటెల రాజేందర్ ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి. ఇష్టం వచ్చినట్లు మాట్లాడే అర్హత మీకు

# మల్క కొమురయ్య ను గెలిపించాలి

**కరీంనగర్ ప్రజాబలం ప్రతినిధి:** ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్యకు బీసీ సంఘాల మద్దతు తెలిపిన విషయం తెలిసిందే తాజాగా బీసీ జాతీయ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఈరోజు కరీంనగర్ లో మల్క కొమరయ్యను కలిసి తమ మద్దతు ప్రకటించారు.జాజుల శ్రీనివాస్ మాట్లాడుతూ క్లీన్ ఇమేజ్ ఉన్న మచ్చలేని మనిషి మల్క కొమరన్నను మనం ఈసారి గెలిపించుకుంటే చట్టసభలకు పంపిస్తే బీసీ వాదం బలపడుతుందని కొమరన్న గెలిస్తే బీసీలందరు గెలిచినట్టే అని తద్వారా బీసీల రాజ్యాధికారం త్వరలో వస్తుందని 2028 ఎన్నికలకు ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు సెమీఫైనల్ అని కచ్చితంగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలు రాజకీయాలకు సంఘాలకు అతీతంగా మల్క కొమరన్నకు మద్దతు తెలిపితే బీసీ బిడ్డ చట్టసభల్లో పోతే మన బీసీల సమస్యలు గానీ అటు ఉపాధ్యాయుల సమస్యలు గాని బలంగా వినిపించే అవకాశం ఉందని ప్రశ్నించే గొంతుక మన మల్క కొమరన్న అని మన బీసీలు ఈసారి అవకాశం ఇవ్వాలని అలా కాకుండా వంగ మహేందర్ రెడ్డిని గెలిపిస్తే బీసీ వాదం బలం కోల్పోతుందని అతని గెలిస్తే మళ్ళీ అధికార పార్టీ లోకి వెళ్తాడని ప్రశ్నించే గొంతుక కాదని అలా జరగకుండా ఉండాలంటే బీసీలంతా ఐక్యమై కొమరన్నకు బాడీ మెజార్టీ ఇచ్చి చట్టసభలకు పంపాలని బీసీ లందరికీ విజ్ఞప్తి చేశారు.

మల్క కొమరయ్య మాట్లాడుతూ రోజురోజుకి తనకు మద్దతు పెరుగుతుందని పిఆర్టీయును నమ్మే పరిస్థితి ఇప్పుడు లేదని ఎందుకంటే దాంట్లోనే నాలుగైదు వర్గాలు అయ్యాయని తాజాగా బీసీ సంక్షేమ సంఘ జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తన బృందంతో కలిసి నాకు మద్దతివ్వడం చాలా సంతోషకరమని ఖచ్చితంగా మీ నమ్మకాన్ని వమ్ము చేయనని నాకు అవకాశం కల్పించి చట్టసభకు పంపిస్తే మీ సమస్యల పరిష్కారం పై ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తానని మీకు నిత్యం అందుబాటులో ఉంటానని తనకు మద్దతు ప్రకటించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు మల్క కొమరయ్య

# మద్దతుపై గులాబీలో అయోమయం

**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి:** ఫిబ్రవరి 19, రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో తమ పార్టీ ఇంకా బలంగానే ఉందని ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు మాత్రం దూరంగా ఉండిపోయింది. ఎప్పుడంటే అప్పుడు ఎన్నికలకు సిద్ధం అంటూ ప్రకటనలు అయితే చేస్తున్నారు కానీ ఎన్నికల బరిలోని దిగేందుకు మాత్రం సై అనడం లేదు. ఇప్పుడు తెలంగాణాలో జరుగుతున్న కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు బీఆర్ఎస్ దూరంగా ఉండడంతో.. ఆ పార్టీలోని నేతలు, కార్యకర్తలు తీవ్ర అయోమయానికి గురవుతున్నారు. ఎవరి గ్రూప్ పాలిటిక్స్ వాళ్లు చేసుకుంటూ.. తమ ప్రచారాలతో సామాన్య కార్యకర్తలకు పిచ్చెక్కిస్తున్నారు. ఎవరికి మద్ధతుగా నిలవాలో అధిష్టానం స్పష్టంగా చెప్పకపోవడం, జిల్లా స్థాయి నేతలూ ఒక మాట మీదకు రాలేకపోవడంతో.. తలా ఓ దిక్కులో ఇష్టారీతిన ప్రచారం చేసుకుంటున్నారుఎన్నికలు జరగనున్న జిల్లాల్లోని పార్టీ నేతలు గ్రూపులుగా విడిపోయారు. బయటా, సోషల్ మీడియా ద్వారా తమకిష్టం వచ్చిన నేతలకి మద్దతుగా పోస్టులు పెడుతున్నారు. మరో వారం రోజులైతే ప్రచారం ముగియనుండగా, ఇప్పటికీ.. ఏ అభ్యర్థికి, ఏ ప్రాతిపదికన మద్దతు ఇవ్వాలనే విషయంలో స్పష్టత లేకుండా పోయింది. పైగా.. జిల్లా నేతల్లోనూ ఎవరి దారి వారిదే కావడంతో.. క్యాడర్ మిగతా పార్టీలు, నేతల వైపు ఎవరికిష్టం వచ్చినట్లు వాళ్లు వెళ్లిపోతున్నారు.కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాదు, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బీఆర్ఎస్ పోటీలో నిలుచోలేదు. పలువురు బలమైన అభ్యర్థులు టికెట్ల కోసం ప్రయత్నించినా.. బీ-ఫాం ఎవ్వరికీ ఇవ్వలేదు. అప్పటి వరకు పార్టీ తరఫున పోటీలో నిలుచోవచ్చని కలలు కన్న అభ్యర్థులు పార్టీ అధిష్టానం తీరుతో అవ్వాక్కయ్యారు. జమిలి వస్తే మనమే గెలుస్తామని ఓ వైపు కేసీఆర్ అదరగొడుతుంటే.. పోటీలో నిలుచునేందుకు సిద్ధమని వస్తున్నా, వద్దని అంటుంటే ఏం అర్థం కాని పరిస్థితి. ఈ అయోమయం తాజాగా జిల్లాల్లో మద్ధతు ప్రకటించాల్సిన అభ్యర్థులు ఎవరు అనే వరకు కొనసాగుతూనే ఉంది.పార్టీ నుంచి టికెట్లు ఆశించి భంగ పడిన చాలా మంది మనస్థాపానికి గురయ్యారని చెబుతున్నారు. దాంతో పాటే ఏళ్లుగా పార్టీలో కష్టపడినా గుర్తింపు దక్కని, ఎలాంటి పదవులు లభించని చాలా మంది బీఆర్ఎస్ పార్టీ నుంచి బయటకు వచ్చేశారు. అలాంటి వారిలో బీఆర్ఎస్ పార్టీ మాజీ కీలక నేత, మాజీ మేయర్ రవీందర్ సింగ్ ఫార్వర్డ్ బ్లాగ్ పార్టీలో చేరిపోయారు. ఆయన ఇప్పటికీ ప్రచారంలో కేసీఆర్ ఫోటోను విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. ఇన్నాళ్లూ పార్టీ కోసం కష్టపడిన వ్యక్తి, తమ అధినేత ఫోటోతో ప్రచారంలో ఉన్నా కానీ.. బీఆర్ఎస్ శ్రేణులు మాత్రం రవీందర్ సింగ్ కు మద్ధతుగా రావడం లేదని టాక్ నడుస్తోంది. ఆయన మాత్రం కేడర్ అంతా తన వెనుకే ఉన్నారని చెబుతున్నారు. కానీ.. వాస్తవంలో మాత్రం పరిస్థితులు వేరుగా ఉన్నాయని చెబుతున్నారు.జిల్లా పార్టీ నేతలు సైతం ఎలాంటి స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోవడంతో.. పార్టీ జిల్లా నేతలు బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ కు మద్దతు ఇస్తున్నారంట. బహిరంగంగానే మద్ధతు ప్రకటనలు చేస్తున్న సదరు నేతలు.. సోషల్ మీడియా వేదికగానూ మద్ధతు ఇస్తున్నట్లు పోస్టర్లు క్రియేట్ చేసి ప్రచారం చేస్తున్నారు. తొలుత ప్రసన్న హరికృష్ణ కాంగ్రెస్ నుంచి టికెట్ ఆశించారు. అక్కడ నిరాదరణ ఎదురు కావడంతో బీఆర్ఎస్ కారు ఎక్కేందుకు సిద్ధమయ్యారు. కానీ.. అక్కడా అలాంటి పరిస్థితులే ఉన్నాయని తెలియడంతో చివర్లో బీఎస్పీ పార్టీ చెంతకు చేరి పదవిపై ఆశ పెట్టుకున్నారు. వీరిద్దరు బీఆర్ఎస్ పార్టీ అధినేతలు, కీలక నాయకుల మద్ధతు తమకే ఉందని ప్రచారం చేసుకుంటున్నారు. కానీ.. వాస్తవంలో మాత్రం క్షేత్రస్థాయి కార్యకర్తలకు, పార్టీ శ్రేణులకు ఎలాంటి సమాచారం లేదు.ఇప్పటికే.. వీరిద్దరు బలమైన సపోర్టు ఉన్న నేతలే కావడం, బీఆర్ఎస్ స్థానిక నేతల నుంచి కాస్త మద్ధతు అందుకుంటున్నట్లు చెబుతున్న నేపథ్యంలోనే మరో ఇండిపెండెంట్ అభ్యర్థి శేఖర్ రావు సైతం తనకు బీఆర్ఎస్ పార్టీ అండదండలున్నాయని చెబుతున్నారు. ఆ పార్టీ శ్రేణుల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. కొంత మంది అభ్యర్థులు బీఆర్ఎస్ తమకే మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించినా కానీ.. అధిష్టానం మాత్రం సైలెంట్ గానే ఉంది. దీనితో బీఆర్ఎస్ శ్రేణులు ఇటు ప్రచారం చేయలేక, అటు బహిరంగంగా మద్దతు ఇవ్వలేక అయోమయానికి గురి అవుతున్నారు.ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న జిల్లాల్లో ఏదో ఒక అభ్యర్థికి మద్దతు ఇవ్వాలనే డిమాండ్ క్రమంగా ఆయా జిల్లాల్లో పెరుగుతుంది. అలా చేసి అభ్యర్థుల్ని గెలిపించుకోగలిగితే.. పార్టీ ఇంకా బలంగా ఉందనే సంకేతాలు రాష్ట్ర రాజకీయాల్లోకి వెళతాయని అంటున్నారు. కానీ.. అధిష్టానం పెద్దలు ఏం ఆలోచిస్తున్నారో తెలియన ఆయోమయ స్థితిలో జిల్లా క్యాడర్ కు పెద్ద సమస్యే వచ్చిపడినట్లుందంటున్నారు పార్టీ కార్యకర్తలు.

# ఖమ్మంలో చర్చి ఫాదర్ 100 కోట్ల స్కామ్

**ఖమ్మం ప్రజాబలం ప్రతినిధి:** ఫిబ్రవరి 19, ఖమ్మంలోని ఓ చర్చి పాస్టర్ బాబు జంగాల ప్రకాష్ సాయంతో ప్రజలకు దగ్గర అయ్యారు. ఆయన సాయంతో పలు ప్రాంతాలకు చెందిన క్రిస్టియన్‌లను మెటా ప్లస్‌లో భాగస్వాములు చేశారు. కంపెనీ నిర్వాహకుడిగా చెప్పుకున్న నవీన్‌కు పాస్టర్ బాబు జంగాల ప్రకాష్ సమీప బంధువు కావడంతో వాళ్ల పని సులువు అయింది. ఇన్వెస్ట్ మెంట్ చేస్తే రోజూ 1 పర్సంట్ ప్రాఫిట్ వస్తుందని ప్రచారం చేశారు. నెలలో 20 రోజులు అమౌంట్ వస్తుందని నమ్మించారు. 1లక్ష రూపాయలు పెట్టుబడి పెడితే 10 నెలల్లో డబుల్ అమౌంట్ వస్తుందని చెప్పారు.కంటిన్యూగా పెట్టుబడి పెట్టిన వారికి దుబాయ్, గోవా ట్రిప్పులకు తీసుకెళ్తామని ఆఫర్లు చేశారు. దీంతో స్థానికులు భారీగా పెట్టుబడులు పెట్టారు. ఇన్వెస్ట్ చేయడమే తప్పా.. ఇన్ కమ్ రావడంలో లేదని గ్రహించారు. దీనిపై మెటాప్లస్ నిర్వాహకులను ప్రశ్నించారు. క్వశ్చన్ చేస్తే రౌడీలతో బెదిరించారని చెబుతున్నారు బాధితులు. దీంతో సైబర్ క్రైమ్ పోలీసులను బాధితులు ఆశ్రయించగా మెటాప్లస్ నిర్వాహకుల మోసం బయటపడింది. ఏకంగా 100 కోట్ల రూపాయలు దోచేశారని తేలింది.

ఇదిలా ఉంటే.. కడప జిల్లా డ్వాక్రా గ్రూపులో ఆర్ పీ చేతివాటం చూపించారు. బినామీ పేర్లతో 10 లక్షల రూపాయలు దోపిడీ చేసినట్లు సమాచారం. న్యాయం కోసం ఎమ్మెల్యేని కలిశారు బాధితులు. తమ పొదుపు డబ్బులు తమకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధికారుల ముందే డ్వాక్రా సభ్యులను దుర్భాషలాడుతూ దాడికి దిగాడు ఆర్.పీ. వన్ టౌన్ పీఎస్ లో ఆర్ పీ పై ఫిర్యాదు చేశారు డ్వాక్రా మహిళలు.

# బతుకమ్మ కుంటకు ఊపిరి

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 19,** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపాలిటీ పరిధిలో చెరువులు, కుంటల సంరక్షణ, పునరుద్ధరణకు హైడ్రా పలు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా బఫర్ జోన్లలో, నాళాలపై అక్రమ నిర్మాణాలను కూల్చివేయడంతో పాటు.. చెరువులను పునరుద్ధరించే పనులు నిర్వహిస్తోంది. ఈ క్రమంలో అంబర్‌పేటలో బతుకమ్మకుంటలో తవ్వకాలు చేపట్టంది హైడ్రా. మోకాల్లోతు తవ్వగానే బతుకమ్మకుంటలో నీళు వచ్చాయంటూ సోషల్ మీడియాలో కొంత మంది వీడియోలను షేర్ చేస్తున్నారు. బతుకమ్మకుంట బతికే ఉందంటూ స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారని రాస్తున్నారు. అది పైప్ లైన్ పగలడం వల్ల వచ్చిన నీరని మరి కొంత మంది పోస్టు చేస్తున్నారు. దీంతో ఇది చర్చనీయాంశంగా మారింది. ఇది నిజమేనా..? బతుకమ్మకుంటలో 5 అడుగుల లోతు తవ్వగానే గంగమ్మ ఉబికి వచ్చిందా? వివరాలు ఇక్కడ తెలుసుకుందాం..హైడ్రా పుణ్యమాని మళ్లీ జీవం పోసుకున్న 'బతుకమ్మ కుంట'. కబ్జా కోరల్లో చిక్కుకున్న బతుకమ్మ కుంటను పునరుద్ధరిస్తున్న హైడ్రా. మోకాలు లోతు మట్టి తీయగానే బయటపడ్డ చెరువు ఆనవాళ్లు - ఎక్స్ (ట్విట్టర్)లో హైడ్రా పోస్టర్‌ను షేర్ చేస్తూ ఈ వ్యాఖ్యలు రాశారు. 'పూడిక తీత పూర్తయితే, పూర్వపు జలకళ సంతరించుకోనున్న చెరువు. "హైడ్రా" హైదరాబాద్ జలవనరులకు రక్ష. ఆ జలవనరులను భవిష్యత్ తరాలకు అందించడమే రేవంతన్న ఆకాంక్ష' అని రాసుకొచ్చారు. మార్పు మెదలైంది అనే పేరుతో ఉన్న ఎక్స్ హ్యాండిల్ నుంచి కూడా ఇదేవిధంగా పోస్టు చేశారు.బతుకమ్మ కుంటలో హైడ్రా తవ్వకాలకు సంబంధించిన వీడియోను షేర్ చేస్తూ.. 'శభాష్ హైడ్రా.. బతుకమ్మ కుంటకు ప్రాణం పోసిన హైడ్రా. హైడ్రా తవ్వకాల్లో బయటపడిన బతుకమ్మకుంట. మోకాళ్ల లోతుకే ఉప్పొంగిన గంగ. స్థానికుల ఆనందం. బతుకమ్మ కుంట కాదు.. ఇది మా స్థలమంటూ ఇప్పటివరకూ నమ్మబలికిన వారు ఇప్పుడేమంటారు అని అక్కడి స్థానికులు ప్రశ్నిస్తున్నారు' అని రాశారు.ఇదిలాఉండగా.. 'హైడ్రా మరోసారి అత్యుత్సాహం. బతుకమ్మ కుంటలో మోకాలి లోతులోనే నీళ్లు వచ్చాయంటూ గొప్పలు. తవ్విన చోట పైప్ పలగడంతో బయటికి వచ్చిన నీళ్లు. ఉప్పొంగిన గంగా అంటూ ప్రచారం' అంటూ మరి కొంత మంది యూజర్లు పోస్టు చేశారు.బతుకమ్మ కుంటలో మోకాల్ల లోతుకే నీళ్లు వచ్చాయా, లేదా కనుకొనేందుకు పలువురు బతుకమ్మ కుంట వద్దకు వెళ్లి స్థానికులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. హైడ్రా అధికారులు.. సాయంత్రం జలమండలి అధికారులను సంప్రదించారు. దీంతో జలమండలి అధికారులు అక్కడికి వచ్చి పరిశీలించారు. అది భూమి నుంచి వచ్చిన నీరేనని, అక్కడ ఎలాంటి పైప్ లైన్ లేదని చెప్పారు. బతుకమ్మ కుంటలో వచ్చింది ఊట నీరేనని, సోషల్ మీడియాలో కొంత మంది చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని స్పష్టం చేసింది.

'బతుకమ్మ కుంటలో ఎలాంటి డ్రైనేజీ పైపు లైన్లు లేవని జలమండలి అధికారులు స్పష్టం చేశారు. బతుకమ్మ కుంటలో వేరే చోట తవ్వినా నీళ్లు రావడంతో.. ఊట నీరుగానే పరిగణించారు. బతుకమ్మ కుంట పునరుద్ధరణలో భాగంగా హైడ్రా తవ్వకాలు చేపట్టిన విషయం అందరికీ తెలిసిందే. ఈ తవ్వకాల్లో ఊట నీరు వస్తే.. అది డ్రైనేజ్ లైన్లు పగిలి వచ్చిన మురుగు నీరుగా కొంతమంది సోషల్ మీడియా ప్రతినిధులు పనికట్టుకొని దుష్ప్రచారం చేస్తున్నారు.

వాటిని నమ్మవద్దని హైడ్రా కోరుతోంది' అని హైడ్రా అధికారిక హ్యాండిల్ నుంచి పోస్టు చేశారు.40 ఏళ్ల కింద బతుకమ్మ కుంట విస్తీర్ణం 16 ఎకరాలుగా ఉండేది. ప్రస్తుతం దీని విస్తీర్ణం 5.15 ఎకరాలుగా ఉంది. బతుకమ్మకుంట పునరుద్ధరణకు హైడ్రా చర్యలు చేపట్టింది.అంబర్‌పేట పరిధిలోని బతుకమ్మ కుంటలో హైడ్రా చేపట్టిన తవ్వకాల్లో 5 అడుగుల లోతులోనే నీరు వచ్చిన విషయం వాస్తవమే. పైప్ లైన్ పగలడం వల్ల వచ్చిన నీళ్లని జరుగుతున్న ప్రచారంలో నిజంలేదు. అక్కడ ఎలాంటి పైప్ లైన్ లేదని జలమండలి అధికారులు స్పష్టం చేశారు.

# గ్రేటర్ లో వస్తే... తిష్ట వేస్తున్నారంతే....

**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 19,** గ్రేటర్ అధికారుల తీరు ఎప్పుడూ చర్చనీయాంశమే. ఏదో ఒక ఫ్రాండ్ బయటికి వస్తూనే ఉంటుంది. దీనికి ఏ స్థాయి అధికారి అయినా అతీతం కాదన్న టాక్ వినిపిస్తోంది. బల్దియా ఆఫీసర్లు నగరవాసులకు వసతులు కల్పించడం, సేవలు అందించడం ఏమో గానీ..ఫుల్ జల్సా చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. గ్రేటర్కి వచ్చారంటే చాలు ఏసీ క్యాబిన్..కాస్ట్ లీ ఫోన్లు..ఏసీ కార్లు కావాలంటూ డిమాండ్ చేస్తున్నారట. ప్రభుత్వ కార్లను సొంతకార్లలాగా వాడుకుంటున్నారన్నట. గ్రేటర్ లిమిట్స్‌లోనే కాదు సిటీ పరిధి దాటి వెళ్లినప్పుడు కూడా ప్రభుత్వ కార్లనే వాడుతున్నారు. ప్రతిరోజు 50 కిలోమీటర్లు తిరగకపోయినా 100 కిలోమీటర్లకుపైగా తిరిగినట్లు డీజిల్ కూపన్లు యూజ్ చేస్తున్నట్లు అలిగేషన్స్ వస్తున్నాయి. గడపదాటకపోయిన మేయర్, డిప్యూటీ మేయర్ల వాహనాలకు కూడా వందల లీటర్ల డీజిల్ వాడుతున్నట్లు లెక్కలు చూపుతున్నారట. ప్రతి రోజు 15 లక్షల రూపాయలకుపైగా డీజిల్ ఖర్చు చూపెడుతున్నారని బల్దియా కిందిస్థాయి సిబ్బందే చెప్తున్నారు. హాలీడే రోజు కూడా డీజిల్ ఖర్చు అవుతున్నట్లు లెక్కలు చూపుతున్నారట బల్దియా ఆఫీసర్లు.ప్రజల నుంచి ముక్కు పిండి వసూలు చేస్తున్న డబ్బులను బల్దియా అధికారులు నీరులా ఖర్చు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. అవసరం ఉన్నా లేకపోయినా డిపార్ట్మెంట్ కాకపోయినా గ్రేటర్ లో తిష్ట వేస్తున్న కొంతమంది ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారట.ఒకసారి బల్దియాకు వచ్చారంటే చాలు ఏసీ క్యాబిన్లు, వేల రూపాయల ఫోన్లు, లక్షల రూపాయల విలువ చేసే కార్లు కావాల్సిందే అంటూ తమ కోరికల చిట్టా విప్పుతున్నారట. బల్దియాలో కార్లతో పాటు ప్రైవేటు కార్లు దాదాపు 750 వరకు ఉన్నాయి. వీటి కోసం ప్రతి నెల కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు. ఉన్నతాధికారులకు ఇన్నోవాలు..స్కార్పియోలు..బొలెరోలు ఉన్నాయి. వీటికి ఆయా విభాగాల అధికారులకు 200 నుంచి 280 లీటర్ల డీజిల్ ప్రతి నెల సమకూరుస్తుందిగ్రేటర్ ఇందులో చాలామంది ఇంటికి ఆఫీసుకు మాత్రమే కార్లను వాడుతుంటారు. అందుకోసం వారు ప్రతి రోజు 30 నుంచి 50 కిలోమీటర్లలోపు మాత్రమే తిరుగుతారు.కానీ 100 కిలోమీటర్ల దూరం తిరిగినట్లుగా డీజిల్ కూపన్స్ వాడుతున్నారట. అయితే తిరిగిన కిలోమీటర్ల రీడింగ్ బట్టి కాకుండా..అధికారులు చెప్పే కిలోమీటర్ల లెక్కకే డీజిల్ ఇవ్వడంతో అక్రమాలు జరుగుతున్నాయట. ఎన్ని కిలోమీటర్లు తిరిగారు అని క్యాలిక్యులేటెడ్‌గా ఇష్టం వచ్చినట్లు డీజిల్ కూపన్లు జారీ చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. బల్దియా సమకూర్చిన ఈ కార్ల సౌకర్యాన్ని కొంతమంది అధికారులు తమ టూర్లకు వెళ్లేందుకు కూడా వాడుకుంటున్నారట.ఇక గ్రేటర్ మేయర్, డిప్యూటీ మేయర్, కమిషనర్‌కు కూడా ప్రతినెలా 1000 లీటర్ల డీజిల్ వరకు వాడుకునే అవకాశం ఉంది. అయితే ఇందులో ఐఏఎస్ అధికారులు సరైన పద్ధతుల్లో వాహనాలను వాడుతున్నప్పటికీ..మేయర్ డిప్యూటీ మేయర్లు ఎక్కడికి తిరగకపోయినా ఫుల్ డీజిల్ కూపన్లను యూజ్ చేస్తున్నట్లుగ్రేటర్ లో టాక్ వినిపిస్తోంది.ఎన్నికల సమయంలో మోడల్ కూడా కండక్ట్ అమల్లో ఉన్న రోజుల్లో కూడా ..ఈ ప్రజాప్రతినిధులు 800 నుంచి 900 లీటర్ల డీజిల్ యూజ్ చేసినట్లుగా లెక్కలు చెబుతున్నాయి. మేయర్, కమిషనర్ పేషీల్లో పనిచేస్తున్న కిందిస్థాయి అధికారులకు కూడా కారు సౌకర్యం కల్పించడం చర్చనీయాంశం అవుతోంది.ఇక నగర పౌరుల సేవల కోసం కేటాయించిన కార్లను కొంతమంది అధికారులు తమ కుటుంబ అవసరాల కోసం వాడుకుంటున్నారన్నట. ఆ కార్లతో ఔటర్ రింగ్ రోడ్డు దాటి జిల్లాల్లో కూడా తిరిగిన అధికారులు ఉన్నారట. సెలవు రోజుల్లోనే కాదు వర్కింగ్ డేస్‌లో కూడా సిటీ లిమిట్ దాటి తిరుగుతున్నారట. గ్రేటర్ కార్లకు వేరే జిల్లాల్లో ఓవర్ స్పీడ్, రాంగ్ పార్కింగ్, సిగ్నల్ జంపింగ్ చలాన్లు క్రియేట్ అవుతున్నాయంటే..అధికారులు ఏ రేంజ్‌లో కార్లను మిస్ యూస్ చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు.ఇంతటితో మాత్రమే ఆగకుండా కొంతమంది అధికారులు బల్దియాకు రాగానే తమ సొంత కారును అద్దె కారుగా మార్చుకుంటున్నారు. గ్రేటర్లో పనిచేసినన్నీ రోజులు ఆ కారుకు ఎంచక్కాగా అద్దె రూపంలో డబ్బుల్ని తమ జేబులో వేసుకుంటున్నారు. వీటిన్నింటిని గుర్తించిన కమిషనర్ ఇలంభరితి పూర్తి డిటేయిల్స్ ఇవ్వాలని అధికారులకు నోటీసులు ఇచ్చారు. అయితే ఆఫీసర్లు ఇచ్చే వివరాలు ఆధారంగా బల్దియా కమిషనర్ ఎలా స్పందించబోతున్నారన్నది ఉత్కంఠ రేపుతోంది.

# భయమా - వ్యూహమా..కారణాలేంటి.

**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 19,** రెండు దశాబ్ధాలుగా తెలంగాణలో రాజకీయాలను శాసించిన పార్టీ బీఆర్ఎస్. ఆ పార్టీ అధినేత కేసీఆర్. గత ఎన్నికల ఫలితాల నుంచి మౌన వ్రతంలో ఉన్నారు కేసీఆర్. ఫిబ్రవరి, మార్చి నెలలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు, బహిరంగ సభలతో కేసీఆర్ తన పాత రాజకీయాలను గుర్తు చేస్తారని గులాబీ నేతలు చెబుతున్నారు. అయితే సాధారణ ఎన్నికల తర్వాత తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ ఉపాధాయ్య, పట్టభద్రుల నియోజకవర్గం, వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గాలకు ఎన్నికైన ఎమ్మెల్సీల పదవీ కాలం ఈ ఏడాది మార్చి 29తో ముగియనుంది. ఈ మూడు స్థానాలకు ఎమ్మెల్సీ ఎన్నికలు ఈ నెల 27వ తేదీన జరగనున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు ప్రచారంలో దూసుకువెళు న్నారు. నల్గొండ- ఖమ్మం- వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి నరోత్తం రెడ్డి, కరీంనగర్ - మెదక్ - నిజామాబాద్- ఆదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి మల్కా కొమరయ్య, పట్టభద్రుల నియోజకవర్గానికి సి. అంజిరెడ్డిని బీజేపీ నిలబెట్టింది. కాంగ్రెస్ నుంచి కరీంనగర్- మెదక్- నిజామాబాద్-ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా వి. నరేందర్ రెడ్డిని నిలబెట్టింది. వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి ఎవర్నీ కాంగ్రెస్ బలపరచలేదు. బీఆర్ఎస్ మాత్రం మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించలేదు. దీంతో రెండు జాతీయ పార్టీల నాయకులు- కార్యకర్తలు కోలహాలంగా ప్రచారం చేస్తుంటే బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు నిరుత్సాహంలో ఉన్నారు.ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటిస్తే ఓడిపోతామన్న భయంతో ప్రకటించ లేదా లేక ఇప్పుడు ఓడిపోతే ఆ ఓటమి ప్రభావం వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలపై పడుతుందన్న అనే ఆలోచన అనే చర్చ జరుగుతోంది. అయితే రెండు జాతీయ పార్టీలు కాంగ్రెస్, బీజేపీ మాత్రం పోటీ చేయకపోవడం పట్ల గులాబీ పార్టీని ఎద్దేవా చేస్తున్నాయి. దీంతో గులాబీ కార్యకర్తలు డీలా పడుతున్నారు.

మొదటి కారణం - ఓటర్లైన నిరుద్యోగులు - పట్టభద్రుల నియోజకవర్గంలో కీలమైన ఓటర్లు నిరుద్యోగులు. చదువుకుని నిరుద్యోగంతో ఉన్న వారు ఇంకా తమపై కోపంతో ఉన్నారా అన్న ఆలోచనలో బీఆర్ఎస్ అధినేత ఉన్నట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వంలో తాము నిరుద్యోగుల విషయంలో ఏం చేయలేదన్న ఆలోచనతో తమకు వారు ఓటు వేయలేదన్న విశ్లేషణలో కారు పార్టీ ఉంది. ఇప్పటికిప్పుడే వారికి తమపై కోపం పోయే అవకాశం లేదని ఆ పార్టీ అధినాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఒక వేళ అభ్యర్థిని ప్రకటించి ఓడిపోతే ఆ ప్రభావం పార్టీపై మరోసారి పడే అవకాశం ఉంటుంది. దీన్ని కాంగ్రెస్, బీజేపీ ఉపయోగించుకొని బీఆర్ఎస్‌ను ప్రజలు తిరస్కరించారన్న ప్రచారం చేసే అవకాశం ఉంది. అలాంటి ఛాన్స్ రెండు పార్టీలకు ఇచ్చినట్లు అవుతుందన్న భావన ఆ పార్టీలో వ్యక్తం అవుతుంది. ఇది క్యాడర్‌ను నిరుత్సాహానికి గురి చేయడమే కాకుండా, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలపైన ప్రభావం చూపెడుతుందేమో అన్న ఆలోచనతోనే కేసీఆర్ ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నట్లు తెలుస్తోంది.

రెండో కారణం. ఉపాధ్యాయులు - తమ హయాంలో ప్రమోషన్లు, బదిలీలు, ఇంక్రిమెంట్ల విషయంలో ఉపాధ్యాయులు కొంత ఆగ్రహంతో ఉన్నట్లు బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. ఉపాధ్యాయ ఎన్నికలు పార్టీ జెండా, ఎజెండా మీద జరగేవి కావు కాబట్టి ఈ ఎన్నికల్లో పాల్గొనకపోవడం, ఏ ఉపాధ్యాయ అభ్యర్థికి మద్ధతు ప్రకటించకపోవడం మేలన్న ఆలోచనలో బీఆర్ఎస్ అధినాయకుడు కేసీఆర్ ఉన్నట్లు పార్టీ ముఖ్య నేతలు చెబుతున్నారు. మూడో కారణం - ఈ ఎన్నికల్లో పాల్గొనే ఓటర్ల సంఖ్య- ఈ ఎన్నికల్లో కేవలం పట్టభద్రులు, ఉపాధ్యాయులు మాత్రమే పాల్గొంటారు. వీరి ఎన్నిక ప్రభావం పరిమితం. గెలిచినా, ఓడినా అది ప్రజాభిప్రాయంగా స్వీకరించలేని పరిస్థితి రాజకీయ పార్టీలది. సాధారణ ఎన్నికల్లోను, స్థానిక ఎన్నికల్లో పెద్ద ఎత్తున ఓటర్లు పాల్గొంటారు. ఆ అభిప్రాయమే ప్రజాభిప్రాయంగా కేసీఆర్ భావిస్తున్నారని, గ్రౌండ్ లెవల్‌లో ప్రభుత్వంపై ప్రజలు ఏ ఆలోచనతో ఉన్నారో స్పష్టంగా తెలిసేది స్థానిక సంస్థల ఎన్నికల్లోనే. ఆ దిశగా క్యాడర్ ముందుకు సాగాలని అంతర్గతంగా సూచించినట్లు గులాబీ నేతలు చెబుతున్నారు. మూడు కారణాల వల్లే ఈ ఎన్నికలకు బీఆర్ఎస్ ప్రాధాన్యం ఇవ్వడం లేదని తెలుస్తోంది. అయితే పార్టీలో ఆశావాహుల్లోను, క్యాడర్‌లోను కొంత నిస్తేజం అలుముకుంది. పార్టీలో రాజకీయంగా ఎదిగే అవకాశం కోల్పోతున్నామని ఎన్నికల్లో నిలబడాలన్న కోరికతో ఉన్న నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. 25 ఏళ్ల పాటు పలు ఎన్నికల్లో పాల్గొని, పదేళ్లు అధికారంలో ఉండి ఇప్పుడుఈ ఎన్నికల్లో ఓటమి భయంతో ఉండటం ఏంటని నేతలు ప్రశ్నిస్తున్నారు. ఇక ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ క్యాడర్ జోష్‌తో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుంటే, తాము రోడ్లపైకి వచ్చి ఓ గులాబీ జెండా పట్టుకోలేని పరిస్థితి ఏర్పడిందని క్యాడర్ నిరాశ వ్యక్తం చేస్తోంది. కారణాలు ఏవైనా, వ్యూహం ఏదైనా రాజకీయ పార్టీ పరీక్ష ఎదుర్కోనేది ఎన్నికల్లోనే. అలాంటి ఎన్నికలకు దూరంగా ఉండటం మాత్రం ఆసక్తికరం.

## నగదు వసూళ్లపై విచారణ చేసిన ఫారెస్ట్ అధికారులు

ఉంగుటూరు కొల్లేరు అభయారణ్యం పరిధిలోని జిరాయితీ భూములను ఆక్వా సాగు చేసుకునేందుకు రైతుల నుంచి స్పెషల్ ఎఫ్ఎస్ వో ఎన్. శ్రీనివాస్ బాబు నగదు వసూలు చేసినట్లు వచ్చిన ఆరోపణలపై విచారణ అధికారిణి మోహిని విజయలక్ష్మి నిడమర్రు పంచాయతీ కార్యాలయంలో మంగళవారం విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారులు. బాధిత రైతు పోలయ్య నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తన వద్ద శ్రీనివాస్ బాబు రూ.40 వేలు లంచం తీసుకున్నారని, అందుకు ఆధారాలు కూడా ఉన్నాయని పోలయ్య తెలిపారు. దీనిపై విచారణ అధికారిణి స్పందిస్తూ.. లంచంగా తీసుకోలేదని అప్పుగా నగదు తీసుకున్నట్లు శ్రీనివాస్ బాబు ఉన్నతాధికారులకు లిఖితపూర్వకంగా వివరణ ఇచ్చారని తెలిపారు. దీంతో పోలయ్య అవినీతి అధికారికి మద్దతు ఇస్తున్నారంటూ ఆరోపణలు చేశారు. ఎంక్వయిరీ జరిగే సమయంలో కొంతసేపు వాగ్వాదం చోటు చేసుకుంది. అనంతరం పోలయ్య నుంచి ఫిర్యాదు తీసుకుని ఫారెస్ట్ అధికారులు ఎంక్వయిరీ ముగించారు. అసలు రైతు దగ్గర ప్రభుత్వ ఉద్యోగి అప్పు తీసుకోవడం ఏమిటి అనేది ప్రశ్నార్థకం..!! ఫోన్ పే , వీడియోలు ఆధారాలు ఉన్నాయి అంటూ రైతు పోలయ్య ఆవేదన వ్యక్తం చేసాడు. న్యాయం జరిగేలా, పక్షపాతం లేకుండా విచారణ చేయాలని రైతు పోలయ్య డిమాండ్ చేసాడు.

## మన్యం జిల్లాలో పాలకొండకు రానున్న మాజీ సీఎం జగన్

పాలకొండ :ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా పర్యటనకు వైసీపీ అధినేత జగన్ రానున్నారు. ఇటీవల శ్రీకాకుళం జడ్పీ మాజీ ఛైర్మన్ పాలవలస రాజశేఖరం చనిపోయారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించడానికి జగన్ పాలకొండకు గురువారం రానున్నారు. ఈ మేరకు పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా జగన్ పర్యటన విజయవంతం చేయాలని వైసీపీ కార్యకర్తలను, అభిమానులకు ఆమె కోరారు.

# మంత్రి లోకేష్ కు ఘన స్వాగతం



రేణిగుంట విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ బుధవారం ఉదయం రేణిగుంట ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు. అయనకు టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. తిరుపతి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో క్లస్టర్, యూనిట్, బూత్ ఇంఛార్జ్ లతో అయన భేటీ అయ్యారు. తరువాత అనంతరం బాబు ష్యూరిటీ–భవిష్యత్ కు గ్యారెంటీ, మన టీడీపీ యాప్, సభ్యత్వ నమోదులో ఉత్తమ పనితీరు కనబరిచిన కార్యకర్తలతో సమావేశం అయ్యారు.

## జీజీహెచ్ లో మంత్రి సత్యకుమార్ తనిఖీలు

విజయవాడ జిజిహెచ్ లో ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అకస్మిక తనిఖీ లు చేసారు. ఎమెర్జెన్సీ విభాగం తో పాటు ఆర్థో , ఇఎన్ టి విభాగాల్ని సందర్శించారు. రోగులతో నేరుగా మాట్లాడి, డాక్టర్లు సరిగా ట్రీట్మెంట్ చేస్తున్నారా అని ఆరా తీసారు. డాక్టర్లు చూడడానికి ఎంత సమయం తీసుకున్నారని రోగుల్ని అడిగి తెలుసుకున్నారు. ఫార్మసీ కౌంటర్ లో క్యూలు ఎందుకు ఎక్కువగా ఉన్నాయని ఆరా తీసారు. గ్యాస్ కు సంబంధించిన పేంటాప్ మాత్రలు లేవని రోగులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. రోగులకిస్తున్న భోజనాల్ని రుచి చూసి నాణ్యతను తెలుసుకున్నారు మంత్రి. అనాథరైజ్డ్ గా హాజరుకాని డాక్టర్లకు నోటీసులు జారీ చేయాలని సూపరింటెండెంట్ ను ఆదేశించారు.

## గుంటూరు మిర్చి యార్డ్ వద్ద జగన్ పర్యటన ఉద్రిక్తత

గుంటూరు మిర్చి యార్డ్ వద్ద బుధవారం ఉదయం ఉద్రిక్తత చోటు చేసుకుంది. మిర్చి రైతులను పరామర్శించేందుకు తాడేపల్లిలోని తన నివాసం నుంచి రోడ్డు మార్గంలో వైసీపీ అధినేత జగన్ యార్డ్ కు చేరుకున్నారు. జగన్ వస్తున్నారని తెలిసి భారీ సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు వచ్చారు. మిర్చి యార్డ్ మొత్తం ప్రజలతో కిక్కిరిసిపోయింది. అయితే జగన్ పర్యటన నేపథ్యంలో భద్రత ఏర్పాట్లు చేయలేదని వైసీపీ నేతలు మండిపడుతున్నారు. మరోవైపు జగన్ పర్యటనకు అనుమతి లేదని పోలీసులు అంటున్నారు.

## నేషనల్ హైవే రోడ్డు వెడల్పు నిర్మాణంలో తీవ్ర నాణ్యత లోపం

### బొంబే నేషనల్ హైవే రోడ్డు వెడల్పు నిర్మాణంలో నాణ్యత పై విజిలెన్స్ అధికారులు విచారణ జరపాలి

### సంబంధిత కాంట్రాక్టర్ ఇంజనీర్ల పై చర్యలు తీసుకోవాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్

**సంగారెడ్డి ప్రజాబలం ప్రతినిధి:**బాంబే నేషనల్ హైవే రోడ్డు వెడల్పు నిర్మాణం పనుల్లో తీవ్ర నాణ్యత లోపం జరుగుతుందని విజిలెన్స్ అధికారులతో సమగ్ర విచారణ జరపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు.. కంది కింగ్స్ దాబా వద్ద అప్పుడే కల్వర్టు కూలిపోయి పెద్ద రంధ్రం పడిందని అన్నారు ఇదే పరిస్థితి చాలా చోట్ల ఉన్నదని అన్నారు.

బాంబే హైవే రోడ్డు వెడల్పు పనులు లింగంపల్లి నుండి సంగారెడ్డి వరకు ఆరు లైన్లో రోడ్డు వెడల్పు జరుగుతున్న వాటిలో నాణ్యత లేకుండా పనులు జరుగుతున్నాయని అతిమేల మాణిక్ అన్నారు అనేక చోట్ల రోడ్డు పనులలో నాణ్యత పాటించకపోవడంతో అప్పుడే కలవట్లు కూలిపోతున్నాయని అన్నారు నేషనల్ హైవే లోనే పనుల్లో ఇంత నిర్లక్ష్యం ఉంటే ఎట్లా అని ప్రశ్నించారు.. విజిలెన్స్ అధికారులతో సమగ్ర విచారణ జరపాలని నాణ్యత పాటించని కాంట్రాక్టర్ల పై నేషనల్ హైవే ఇంజనీర్లపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు...

## 2025 –26 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకోండి ....

### ప్రిన్సిపాల్ సుబ్బలక్ష్మి




పత్తికొండ 2025 26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఐదో తరగతి ఇంటర్నెట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని పత్తికొండ పట్టణంలోని డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల విద్యాలయ ప్రిన్సిపాల్ సుబ్బలక్ష్మి ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయంలో 2025– 26 విద్యా సంవత్సరానికి గాను ఐదో తరగతి మరియు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఇంగ్లీష్ మీడియం ప్రవేశము వచ్చేనెల మార్చి ఆరవ తేదీ వరకు బాలికల నుంచి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయని అన్నారు కావున విద్యార్థి తల్లిదండ్రులు ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని

## కేటీఆర్, హరీష్ రావు సర్వేలో పాల్గొన్నాలి

### మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన మేధావులు బలహీన వర్గాల నాయకులు, ప్రొఫెసర్లు వివిధ స్థాయిల్లో ఉన్న అందరి విజ్ఞప్తి మేరకు కుల గణన లో నమోదు చేసుకొని వారికి మరో అవకాశం ఇవ్వడం జరిగిందని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

వారికి 16 వ తేది నుండి 28 వ తేదీ వరకు ఇప్పటి వరకు కుల సర్వే లో పాల్గొనకుండా సమాచారం ఇవ్వని వారు ఎన్రోల్ చేసుకోవాలి.. మూడు పద్ధతుల్లో కుల సర్వే లో సమాచారం ఇవ్వడానికి అవకాశం ఇవ్వడం జరిగింది. దయచేసి తెలంగాణ సమాజంలో కుల సర్వేలో నమోదు చేసుకొని వారు సమాచారం ఇవ్వనివారు సమాచారం ఇవ్వమని తెలంగాణ ప్రభుత్వం పక్షాన ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేస్తున్ననని అన్నారు.కుల సర్వే కి ఆనాడు విజ్ఞప్తి చేసిన వారు విమర్శలు చేసిన వారు ఇప్పుడు మిస్ అయిన వారందరినీ మోటివేట్ చేపించి సర్వే లో భాగస్వామ్యులు అయ్యేవిదంగా చూడాలని తెలంగాణ మేధావులకు విజ్ఞప్తి చేస్తున్న బాధ్యత గల ప్రతిపక్షంగా పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఈ ఎజెండా తీసుకొని ఎవరైతే తెలంగాణ కుల సర్వే లో పాల్గొనలేదో ముందుగా మీరు ,కేటీఆర్ ,హరీష్ రావు గానీ సర్వేలో పాల్గొని పార్టీ పక్షాన బలహీన వర్గాల పక్షాన సానుకూలంగా ఉన్నామని చెప్తూ నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నానని అన్నారు. అవి చేయకుండా విమర్శలకే పరిమితం అయితే తెలంగాణ బలహీన వర్గాలు చూస్తూ ఊరుకోవు. మరొకసారి తెలంగాణ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్న..ఇప్పుడు ఇస్తున్న అవకాశాన్ని వినియోగించుకోవాలి. సర్వే లో భాగస్వామ్యులై తెలంగాణ జనాభా లెక్కల్లో ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లాలో కేటీఆర్ టీ స్టాల్ గొడవ..

### కలెక్టర్ ఆదేశంతో బంద్ చేయించిన మున్సిపల్ అధికారులు...

### ఆందోళనకు దిగి తెరిపించిన బిఆర్ఎస్ శ్రేణులు

**సిరిసిల్లా ప్రజాబలం ప్రతినిధి:**సిరిసిల్లలో కేటీఆర్ టీ స్టాల్ వివాదాస్పదంగా మారింది. అధికారులకు టిఆర్ఎస్ శ్రేణుల మధ్య ఆందోళనకు దారి తీసింది. సిరిసిల్ల బతుకమ్మ ఘాట్ వద్ద కేటిఆర్ పోటో మరియు పేరుతో ఏర్పాటు చేసిన కేటిఆర్ టీ స్టాల్ కు ట్రేడ్ లైసెన్స్ లేదని గుర్తించిన అధికారులు బంద్ చేయించారు. బతుకమ్మ ఘాటును సందర్శించిన కలెక్టర్ కేటీఆర్ టీ స్టాల్ కు ట్రేడ్ లైసెన్స్ ఉందా అని ఆరా తీశారు. ట్రేడ్ లైసెన్స్ లేకుంటే మూసివేయాలని మునిసిపల్ అధికారులను ఆదేశించారు. వెంటనే మున్సిపల్ అధికారులు టీ స్టాల్ ను బంద్ చేయించారు. దీంతో చిరు వ్యాపారి అయిన టీ స్టాల్ నిర్వాహకుడు శ్రీనివాస్ కేటీఆర్ ఆవేదనతో ఆందోళన వ్యక్తం చేశారు. కేటిఆర్ పై అభిమానంతో ఆయన పేరుతో టీ స్టాల్ ఏర్పాటు చేసుకుంటే లైసెన్స్ పేరుతో మూసి వేయించారని ఆవేదన వ్యక్తం చేశారు. ట్విట్టర్ వేదికగా అధికారుల తీరుపై కేటిఆర్ సైతం ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ శ్రేణులు టీ స్టాల్ వద్దకు చేరుకొని ఆందోళన దిగారు. కలెక్టర్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అధికారుల తీరుపై మండిపడ్డారు. కేటీఆర్ పేరు ఫోటోను తొలగించి మూసివేసిన టీ స్టాల్ ను తెరిపించారు. కేటీఆర్ పేరుతో టీ స్టాల్ ఉండడంతో అధికారుల కండ్లు మండి మూసివేయించారని ఆరోపించారు

## రాజమండ్రి గామన్ బ్రిడ్జిపై కారు దగ్ధం

రాజమండ్రి గామన్ బ్రిడ్జీపై కారు దగ్ధం అయింది. కొవ్వూరు వైపు నుండి రాజమండ్రి వస్తుండగా కారులో మంటలు వ్యాపించాయి. కారులో షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం సంభ వించాయి. ఘటనలో కారు యజమానికి స్వల్ప గాయాలు అయ్యాయి. కారు పూర్తిగా దగ్ధమైంది. ప్రయాణ కులుమంటలను ఆర్పడానికి. ప్రయత్నించారు. అగ్నిప్రమాదం సంభవించిన సమయంలో కారులోనే ఉన్న యజమాని, సురక్షితంగా బయటపడ్డాడు.

## కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్

### సామాన్యులకు శాపం, బడా పారిశ్రామిక వేత్తలకు అనుకూలం.

### . సీపీఐ, సీపీఎం ఆరోపణ.

### రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీల అంశాలను కేంద్ర బడ్జెట్ లో పొందుపరచాలి..

### దేవనకొండలో జరిగిన నిరసన లో వామపక్షాల డిమాండ్.




దేవనకొండ ఫిబ్రవరి 19 కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో సామాన్యులకు శాపంగా, బడా పారిశ్రామిక వేత్తలకు అనుకూలంగా ఉన్న బడ్జెట్ సవరించి ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలను పొందుపరచాలని వెనకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు ఇవ్వాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బి.వీరశేఖర్,సీపీఐ మండల కార్యదర్శి ఎమ్.నరసరావు లు డిమాండ్ చేశారు. బుధవారం దేవనకొండలో సిపిఐ,సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్ నందు సిపిఎం మండల నాయకులు యూసుఫ్ అధ్యక్షతన నిరసన తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..పార్లమెంటులో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ 8 వ సారి 50 లక్షల 65,345 కోట్ల అంచనా వ్యయంతో ప్రవేశపెట్టిన బడ్జెట్లో రాష్ట్ర విభజన హామీలల్లో ఒక్కటంటే ఒక్కటి కూడా అమలు చేయలేకపోయారన్నారు.కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు, వెనకబడిన జిల్లాల అభివృద్ధికి ప్యాకేజీ పై కూడా బడ్జెట్లో ప్రస్తావన లేకపోవడం విచారకరమని వారు మండిపడ్డారు.

కేంద్ర బడ్జెట్లో వేతన జీవులపై విధించే పన్ను విధానంలో స్లాబుల రూపంలో ఊరట కల్పించినప్పటికీ పరోక్ష పన్నుల ద్వారా దోపిడీకి ద్వారాలు తెరిచిందన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత బడ్జెట్ కేటాయింపులను ఆయా రాష్ట్రాల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బడ్జెట్ కేటాయింపులు చేయడం పరిపాటిగా మారిందన్నారు. కేంద్రంలో కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు వెన్నుదన్నుగా నిలిచిన టిడిపి ప్రజా ప్రతినిధులు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి వెనుకబడిన ప్రాంతాల ప్రయోజనాలు కాపాడాల్సిన బాధ్యతను విస్మరిస్తున్నారన్నారు. పేరుకే వికసిత భారత్ వికసిత ఆంధ్రప్రదేశ్ అని ఆచరణలో ఉన్నవాడికి లేని వాడికి అంతరాన్ని పెంచి పేదరికం ని పెంచి పోషించే బడ్జెట్ అని వారన్నారు. కార్పొరేట్ కంపెనీల వ్యాపారాన్ని మరింత సరళతరం చేసేందుకు మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా కేటాయింపులు జరుగుతున్నాయని దేశానికి తిండిబెట్టే రైతులను కాపాడేందుకు, వ్యవసాయాన్ని పరిరక్షించేందుకు బడ్జెట్ కేటాయింపులు పెరగడం లేదని, గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మరింత పటిష్టం చేసేందుకు కేటాయింపులు పెరగడం లేదని, విద్యా, వైద్యం దేశాభివృద్ధికి కీలకమైన విషయాన్ని పెడచెవిన పెడుతుందన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం బడ్జెట్ 100% కార్పొరేట్ రంగానికి ఉపయోగపడే బడ్జెట్ అని, రైతాంగానికి, కార్మిక వర్గానికి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ చిన్న భిన్నం చేస్తూ ఆర్థిక వ్యవస్థను నష్టపరిచే బడ్జెట్ లా ఉందని విమర్శించారు. ఈ రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు, పోలవరం, రాష్ట్ర రాజధానికి ఎయిమ్స్ లాంటి విద్యాసంస్థలు, విశాఖ ఉక్కు, కడప ఉక్కు ఫ్యాక్టరీ, వెనకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీలు, నీటిపారుదల ప్రాజెక్టులకు నిధులు రాబట్టేందుకు తక్షణమే కూటమి ప్రభుత్వం జోక్యం చేసుకొని కేంద్రం పై ఒత్తిడి తీసుకుని రావాలని లేని పక్షంలో రాష్ట్రంలో వామపక్షాలతో పాటు కలిసి వచ్చే శక్తులను కూడగట్టుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం రూపొందిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం ప్రజాసంఘాల నాయకులు అశోక్, రవి,నాగేంద్ర,పాండు, కోదండ, మహాదేవ,మహేష్, శ్రీనివాసులు,గోపాల్,పెద్దయ్య,మహేంద్ర, రాము, అంజి తదితరులు పాల్గొన్నారు

## స్వచ్ఛదనం పచ్చదనంగా సిరిసిల్ల పట్టణం ఉండాలి

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

### రాజన్న సిరిసిల్ల ప్ర సిరిసిల్ల పట్టణంలోని పలు వార్డులు కొత్త చెరువు రైతు బజార్ పరిశీలన



**సిరిసిల్ల ప్రజాబలం ప్రతినిధి:**పట్టణం నిత్యం స్వచ్ఛతగా.. పచ్చదనము గా పరిశుభ్రంగా ఉండాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. సిరిసిల్ల పట్టణంలోని కొత్త చెరువు, పాత బస్టాండ్, సంజీవయ్య నగర్, పద్మ నగర్, వెంకంపేట, కార్గిల్ లేక్, కొత్త బస్టాండ్, రైతు బజార్, బైపాస్ రహదారులు, బతుకమ్మ ఘాట్ ను క్షేత్ర స్థాయిలో బుధవారం తనిఖీ చేశారు.సిరిసిల్ల ప్రధాన రహదారి మధ్యలోని డివైడర్ కు కావాల్సిన మరమ్మత్తులు, మొక్కల పెంపకం చేపట్టాలని సూచించారు.స్పెషల్ డ్రైవ్ చేపట్టి అన్ని ప్రధాన రహదారులు నిత్యం శుభ్రం చేయించాలని, కొత్త చెరువు పరిసరాలు శుభ్రం చేయించాలని, విద్యుత్, నీటి సరఫరా పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, చెరువు వద్ద ఉన్న దుకాణాలను పరిశీలించాలని, కొత్త చెరువులోకి, ఇక్కడి నుంచి వరద నీరు వెళ్లేందుకు పనుల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా సంజీవయ్య జంక్షన్ అభివృద్ధికి డీపీఆర్ తయారు చేయాలని, పట్టణంలో ఏర్పాటు చేసిన హోర్డింగ్స్ అడ్వర్టైజ్మెంట్ పన్ను చెల్లించారా లేదా అని పరిశీలించాలని ఆదేశించారు. పన్ను చెల్లించకుండా ఆయా ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన వాటిని తొలగించాలని, పట్టణంలోని అన్ని మురుగు కాలువలు శుభ్రం చేయించాలని, కార్గిల్ లేక్ పరిసరాలు శుభ్రం చేయించాలని, లేక్ కు కావాల్సిన మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని, అందంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. బతుకమ్మ ఘాట్ వద్ద ఉన్న షటర్లు అద్దెకు ఇచ్చేందుకు వేలం వేయాలని, రైతు బజార్ పరిసరాలు శుభ్రం చేయించాలని, ఆయా రోడ్లలో అనుమతి, లైసెన్స్ లేని దుకాణాలు తొలగించాలని సూచించారు. అన్ని దుకాణాల ట్రేడ్ లైసెన్స్ లు పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్ల వెంట, ఆయా ప్రదేశాల్లో నాటిన మొక్కలు సంరక్షించాలని సూచించారు. పందుల పెంపకం దారులతో సమావేశం ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఏఈ స్వామి, సిబ్బంది

# జిల్లాలో వైద్య సేవలు అంకిత భావంతో అందించాలి.

### జాతరలు, పుష్కరాల్లో భక్తులకు విస్తృతంగా సేవలు అందించాలి.

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్

**జయశంకర్ భూపాలపల్లి,ప్రజాబలం ప్రతినిధి:**వెనుకబడిన అటవీ జిల్లాలోని దళిత గిరిజనులు పేద ప్రజలకు అంకితభావంతో వైద్య సేవలు అందించాలని, మహాశివరాత్రి, సరస్వతి నది పుష్కరాల సందర్భంగా కాళేశ్వరం వచ్చే భక్తులకు విస్తృతంగా అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మధుసూదన్ అదేశించారు. బుధవారం ఏర్పాటు చేసిన వైద్య ఆరోగ్య శాఖ సమిక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఉద్యోగులందరూ సమయపాలన పాటించాలని, గూగుల్ టైం పాండ్ ఫోటోలను అందరూ గ్రూపులోపెట్టాలని సూచించారు, ప్రతిరోజు వాటిని పరిశీలించడం జరుగుతుందని తెలియజేశారు

ఆసుపత్రులకు వచ్చి రోగులకు సరియైన చికిత్స అందించి నమ్మకాన్ని పెంపొందించాలని తెలియజేశారు.

గర్భిణీ స్త్రీలను ఫస్ట్ టైమ్ మినిస్టర్ లో నమోదు చేసుకోవాలని వారికి అన్ని విధములైనటువంటి సేవలను అందించి ప్రభుత్వ ఆసుపత్రికి డెలివరీ కి వచ్చినట్లు చూడాలని తెలియజేశారు, వారికి సాధారణ కానుపు జరుగునట్లు చూడాలన్నారు

ఐఎమ్ఆర్,ఎంఎంఆర్ రేటును తగ్గించాలన్నారు

చిన్నపిల్లలకు ఇచ్చినటువంటి వ్యాధి నిరోధక టీకాలు 100% ఉండాలని తెలియజేశారు

క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్స అందించాలని క్షయ వ్యాధిని నమోదు చేయడంలో వెనకబడి ఉన్నామన్నారు, ఇది పునరావృతం కాకుండా చూసుకోవాలని ఆదేశించినారు

ఎన్ సి డి,దయాబెటిక్ హైపర్టెన్షన్ కేసులను గుర్తించి వారికి క్రమం తప్పకుండా మందులు అందించాలని తెలియజేసినారు

పాలిటివ్ కేర్ పేషెంట్ వద్దకు వెళ్లి ఏ విధముగా సర్వీస్ ఇస్తున్నారు అడిగి తెలుసుకున్నారు

104,108, సేవలు ప్రజలకు అందుబాటులో తెలియజేశారు

త్వరలో రాబోతున్నటువంటి మహాశివరాత్రి జాతర మరియు మే లో12 రోజులపాటు జరగనున్న సరస్వతి పుష్కరాలు విజయవంతగా మెడికల్ క్యాంపులుప్లాన్ చేయాలని ఆదేశించారు.

కావలసిన యాక్షన్ ప్లాన్ ప్రిపేర్ చేయాలని ఆదేశించారు, టీబి , ఎన్ సి డి, దయాబెటిక్ హైపర్ టెన్షన్, తక్కువగా ఉన్నటువంటి పీహెచ్సీల వారీగా ఎంఓ లను రివ్యూ చేసి పర్ఫామెన్స్ఇంప్రూవ్ చేయాలని ఆదేశించినారు, ప్రతి పీహెచ్సీలలో సబ్ సెంటర్లలో అంగన్వాడి సెంటర్లలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని తెలియజేశారు

పీహెచ్సీ ల్యాండ్స్, సబ్ సెంటర్ లాండ్స్ రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని సూచించినారు.

ప్రతి పి హెచ్ సి బయో మెడికల్ వేస్ట్ కు అనుసంధానమై ఉండాలని తెలియజేశారు

ఎప్పటికప్పుడు డేటు అయిపోయినటువంటి మందులను డిస్పోస్ చేయాలని ఆదేశించినారు

ఆశాల యొక్క జాబ్ చార్ట్ ను ఆశలకు తెలియచేయాలిఅని సూచించినారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ క్రింద ప్రతి యొక్క పి హెచ్ సి, సి హెచ్ సిలు నమోదు చేసుకోవాలని తెలియజేసినారు

24 × 7 ఆస్పత్రులలో ఇద్దరూ డాక్టర్లు ఉండాలని

అందుకు కావలసిన ఏర్పాట్లను చూడాలని ఆదేశించినారు, కన్స్ట్రక్షన్స్ ఇష్యూస్ జాస్ మీటింగ్లో రేస్ చేయాలి అన్నారు, ప్రతి పిహెచ్సిలో సబ్ సెంటర్లలో జాయింట్ అకౌంట్ మెయింటెన్ చేయాలి అన్నారు, ప్రతి పీహెచ్సీల ఉన్నటువంటి ఆర్ ఎం పి లు ప్రథమ చికిత్స కేంద్రము అని బోర్డు పెట్టాలని తెలిపారు, ఆర్ ఎం పి ల యొక్క వివరాలు నిర్దేశించిన నటువంటి ఫార్మేట్లో ఆఫీసుకు అందించాలని ఆదేశించినారు

ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రవి రాథోడ్, పి ఓ లు డాక్టర్ శ్రీదేవి, ఉమాదేవి, ప్రమోద్ కుమార్ , ఎం ఓ లు,డెమో శ్రీదేవి, డి పి హెచ్ ఎన్ ఓ శౌరిల్లమ్మ, సపోర్టింగ్ స్టాఫ్ మొదలగు వారు పాల్గొన్నారు.

జిల్లా వైద్య ఆరోగ్యం శాఖ అధికారుల రివ్యూ మీటింగ్ 17-.02- 25 డిఎం అండ్ హెచ్ ఓ ఆఫీస్ నందు నిర్వహించిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్

ఉద్యోగులందరూ సమయపాలన పాటించాలని, గూగుల్ టైం పాండ్ ఫోటోలను అందరూ గ్రూపులోపెట్టాలని సూచించారు, ప్రతిరోజు వాటిని పరిశీలించడం జరుగుతుందని తెలియజేశారు

ఆసుపత్రులకు వచ్చి రోగులకు సరియైన చికిత్స అందించి నమ్మకాన్ని పెంపొందించాలని తెలియజేశారు.

గర్భిణీ స్త్రీలను ఫస్ట్ టైమ్ మినిస్టర్ లో నమోదు చేసుకోవాలని వారికి అన్ని విధములైనటువంటి సేవలను అందించి ప్రభుత్వ ఆసుపత్రికి డెలివరీ కి వచ్చినట్లు చూడాలని తెలియజేశారు, వారికి సాధారణ కానుపు జరుగునట్లు చూడాలన్నారు

ఐఎమ్ఆర్,ఎంఎంఆర్ రేటును తగ్గించాలన్నారు

చిన్నపిల్లలకు ఇచ్చినటువంటి వ్యాధి నిరోధక టీకాలు 100% ఉండాలని తెలియజేశారు

క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్స అందించాలని క్షయ వ్యాధిని నమోదు చేయడంలో వెనకబడి ఉన్నామన్నారు, ఇది పునరావృతం కాకుండా చూసుకోవాలని ఆదేశించినారు

ఎన్ సి డి,దయాబెటిక్ హైపర్టెన్షన్ కేసులను గుర్తించి వారికి క్రమం తప్పకుండా మందులు అందించాలని తెలియజేసినారు

పాలిటివ్ కేర్ పేషెంట్ వద్దకు వెళ్లి ఏ విధముగా సర్వీస్ ఇస్తున్నారు అడిగి తెలుసుకున్నారు

104,108, సేవలు ప్రజలకు అందుబాటులో తెలియజేశారు

త్వరలో రాబోతున్నటువంటి మహాశివరాత్రి జాతర మరియు మే లో12 రోజులపాటు జరగనున్న సరస్వతి పుష్కరాలు విజయవంతగా మెడికల్ క్యాంపులుప్లాన్ చేయాలని ఆదేశించారు

కావలసిన యాక్షన్ ప్లాన్ ప్రిపేర్ చేయాలని ఆదేశించారు, టీబి , ఎన్ సి డి, దయాబెటిక్ హైపర్ టెన్షన్, తక్కువగా ఉన్నటువంటి పీహెచ్సీల వారీగా ఎంఓ లను రివ్యూ చేసి



పర్ఫామెన్స్ఇంప్రూవ్ చేయాలని ఆదేశించినారు, ప్రతి పీహెచ్సీలలో సబ్ సెంటర్లలో అంగన్వాడి సెంటర్లలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని తెలియజేశారు

పీహెచ్సీ ల్యాండ్స్, సబ్ సెంటర్ లాండ్స్ రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని సూచించినారు.

ప్రతి పి హెచ్ సి బయో మెడికల్ వేస్ట్ కు అనుసంధానమై ఉండాలని తెలియజేశారు

ఎప్పటికప్పుడు డేటు అయిపోయినటువంటి మందులను డిస్పోస్ చేయాలని ఆదేశించినారు

ఆశాల యొక్క జాబ్ చార్ట్ ను ఆశలకు తెలియచేయాలిఅని సూచించినారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ క్రింద ప్రతి యొక్క పి హెచ్ సి, సి హెచ్ సిలు నమోదు చేసుకోవాలని తెలియజేసినారు

24 × 7 ఆస్పత్రులలో ఇద్దరూ డాక్టర్లు ఉండాలని

అందుకు కావలసిన ఏర్పాట్లను చూడాలని ఆదేశించినారు, కన్స్ట్రక్షన్స్ ఇష్యూస్ జాస్ మీటింగ్లో రేస్ చేయాలి అన్నారు, ప్రతి పిహెచ్సిలో సబ్ సెంటర్లలో జాయింట్ అకౌంట్ మెయింటెన్ చేయాలి అన్నారు, ప్రతి పీహెచ్సీల ఉన్నటువంటి ఆర్ ఎం పి లు ప్రథమ చికిత్స కేంద్రము అని బోర్డు పెట్టాలని తెలిపారు, ఆర్ ఎం పి ల యొక్క వివరాలు నిర్దేశించిన నటువంటి ఫార్మేట్లో ఆఫీసుకు అందించాలని ఆదేశించినారు


ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రవి రాథోడ్, పి ఓ లు డాక్టర్ శ్రీదేవి, ఉమాదేవి, ప్రమోద్ కుమార్ , ఎం ఓ లు,డెమో శ్రీదేవి, డి పి హెచ్ ఎన్ ఓ శౌరిల్లమ్మ, సపోర్టింగ్ స్టాఫ్ మొదలగు వారు పాల్గొన్నారు.

# ప్రహసంగా మారిని వ్యవసార రంగం



గుంటూరు వైసీపీ హయాంలో వ్యవసాయం పండగలా ఉండేదని.. టీడీపీ పాలనలో మాత్రం ప్రహసనంలా మారిందని వైసీపీ అధినేత జగన్ వ్యాఖ్యానించారు. బుధవారం నాడు గుంటూరు మిర్చి యార్డు వద్ద మీడియాతో ఆయన మాట్లాడారు. "రాష్ట్రంలో ఏ పంటకు గిట్టుబాటు ధర రావడం లేదు. రైతులను దళారులకు అమ్మేశారు. ఏ ఒక్క రైతూ సంతోషంగా లేడు. రైతుల దీనస్థితికి చంద్రబాబు కారణం కాదా?" అని ప్రశ్నించారు. తాము తీసుకొచ్చిన ఆర్బీకే వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారని జగన్ మండిపడ్డారు. ఇప్పటికైనా రైతులకు గిట్టుబాటు ధర వచ్చేలా చంద్రబాబు చర్యలు చేపట్టకపోతే తీవ్ర పరిణామాలుంటాయని జగన్ హెచ్చరించారు.

# కుటుంబ సమేతంగా కుంభమేళా లో పుణ్య స్నానమాచరించిన కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి





న్యూఢిల్లీ, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ప్రయాగరాజ్ కుంభ మేళా సందర్భంగా.. కుటుంబ సమేతంగా త్రివేణి సంగమంలో పుణ్య స్నానమాచరించారు. కిషన్ మాట్లాడుతూ పరమ పవిత్రమైన కుంభమేళా లో స్నానం సరికొత్త ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించింది. ప్రయాగరాజ్ లో కోట్లాది మంది భక్తుల పుణ్యస్నానాలు. సనాతన ధర్మం , మన సంస్కృతి, సంప్రదాయాలపై రోజురోజుకూ పెరుగుతున్న ఆదరణకు ఒక సజీవమైన ఉదాహరణ. ఈ సందర్భంగా.. దేశ ప్రజలందరికీ సుఖశాంతులు ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించానని అన్నారు.

## రాత్రికి రాత్రే సీఈసీ ఎంపిక చేయడం సరికాదంటున్న రాహుల్

న్యూఢిల్లీ,భారత ప్రధాన ఎన్నికల కమిషన్‌గా జ్ఞానేశ్ కుమార్ ఎంపికైన కొద్ది గంటలకే ఎంపిక కమిటీలో సభ్యుడైన విపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. సీఈసీ ఎంపికపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌పై విచారణ జరుగుతుండగానే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్‌షా అర్ధరాత్రి వేళ నిర్ణయం తీసుకోవడం అగౌరవ ప్రదమైన చర్య అవుతుందన్నారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా రాహుల్ తన అసంతృప్తిని వ్యక్తం చేశారు.

సీఈసీ ఎంపిక కమిటీ సమావేశంలో మోదీ, అమిత్‌షాకు అభ్యంతరాల నివేదకను అందజేశాను. కార్యనిర్వాహక వర్గం జోక్యం లేని స్వతంత్ర ఎలక్షన్ కమిషన్‌లో ఎన్నికల సంఘం కమిషనర్, ప్రధాన ఎన్నికల కమిషన్‌ను ఎంపిక చేసే ప్రక్రియ కీలకం. ఎంపిక కమిటీ నుంచి సీజేఐను తొలగించడం ద్వారా మోదీ ప్రభుత్వం సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘించింది. ఇది ఎన్నికల ప్రక్రియ సమగ్రతపై లక్షలాది మంది ఓటర్ల ఆందోళనకు కారణమవుతోంది అని రాహుల్ అన్నారు.

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, జాతి నిర్మాతల సిద్ధాంతాలకు కట్టుబడటం, ప్రభుత్వాన్ని జవాబు దారీని చేయాల్సిన బాధ్యత ఒక ప్రతిపక్ష నేతగా తనకు ఉందని రాహుల్ చెప్పారు. కమిటీ కూర్పు, ప్రక్రియను సుప్రీంకోర్టులో సవాలు చేస్తూ వేసిన పిటిషన్‌పై మరో 48 గంటల్లోనే విచారణ జరగాల్సి ఉండగా రాత్రికి రాత్రి ప్రధాని హోం మంత్రి నిర్ణయం తీసుకోవడం సరికాదని అన్నారు.

# గంజాయి అక్రమ రవాణా గంజాయి కేసులలో నిందుతులుగా ఉన్న వారిపై పటిష్ట నిఘా

### ఎస్పీ అఖిల్ మహజాన్

### రాజన్న సిరిసిల్ల జిల్లాలో విస్తృతా గంజాయి కిట్ల సహాయంతో యూరిన్ టెస్ట్ లు

### జిల్లాలో 22 కేసులలో 48 మందిని అరెస్ట్ చేసి 2.200 గ్రాముల గంజాయి,12 గంజాయి మొక్కలు స్వాధీనం.



జిల్లాలో గంజాయి అక్రమ రవాణా, గతంలో గంజాయి కేసులలో నిందుతులుగా ఉన్నవారిపై నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, గంజాయి కిట్ల సహాయంతో, నార్కోటిక్ జాగిలాలతో స్పెషల్ డ్రైవ్ లు ఏర్పాటు చేసి ఈ సంవత్సరం 22 కేసులలో 48 మందిని అరెస్ట్ చేసి 2.200 గ్రాముల గంజాయి,12 గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని,జిల్లాలో గంజాయి విక్రయించిన,సాగు చేసిన, రవాణా చేసిన, సేవించిన వారి సమాచారం ఆర్ ఎస్- ఎన్ ఏ బి, 8712656392 నంబర్ కి అందించలని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. గంజాయి రహిత జిల్లాగా మార్చుడాని జిల్లా పోలీస్ విన్నూత కార్యక్రమలు చేపడుతూ ప్రజల్లో అవగాహన కల్పింస్తుదని, జిల్లాలో గంజాయి అక్రమ రవాణా పై స్పెషల్ డ్రైవ్ లు,నార్కోటిక్ జగిలాలతో తనిఖీలు చేపడుతూ గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపడం జరుగుతుదన్నారు.

గంజాయి అక్రమ రవాణాపై గతంలో గంజాయి కేసులలో నిందుతులుగా ఉన్న వారిపై నిఘా ఉంచి గంజాయి కిట్ల సహాయంతో యూరిన్ టెస్ట్ లు నిర్వహించి గంజాయి సేవించే వారిని వారికి గంజాయి అందించే వారిని గుర్తించి కేసులు నమోదు చేస్తున్నామన్నారు.

జిల్లాలో గంజాయి విక్రయించిన,సాగు చేసిన, రవాణా చేసిన సేవించిన వారి సమాచారం ఆర్ఎస్-ఎన్ఏ బి 8712656392 నంబర్ కి అందించలని,సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుదని, గంజాయి కి అలవాటు పడిన వారిని పోలీస్ డి ఆడిక్షన్ సెంటర్ లో కౌన్సెలింగ్ కోసం పై నంబర్ ని సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు.

# రేవంత్ రెడ్డి సోదరుడికి ప్రభుత్వ మర్యాదలా ?



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**వార్డు మెంబర్ కూడా కాని రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి కి కలెక్టర్ సలాం కొట్టొచ్చు. పోలీసులు ఎస్కార్ట్ ఇవ్వొచ్చు. ఆయన కళ్యాణలక్ష్మి చెక్కులు పంచొచ్చు అని బీఆర్ఎస్ నేత కేటీఆర్ వ్యాఖ్యానించారు.

బుధవారం నాడు అయన ఎక్స్ లో ప్రకటన చేసారు. తిరుపతి రెడ్డి అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేయొచ్చు . ఆయనకు పాఠశాల విద్యార్థులను నడి ఎండలో నిలబెట్టి పూలుచల్లి స్వాగతం పలకొచ్చు. వారితో ఆయనకు అధికార యంత్రాంగం దగ్గరుండి సెల్యూట్ కొట్టించవచ్చు. ఏ అర్హత లేకున్నా అధికారిక వేదికపై కలెక్టర్ ను వెనక్కు నెట్టి వేదికను పంచుకోవచ్చు, పొంగులేటి పుట్టిన రోజున విద్యార్థులను ఎండలో నిలబెట్టి శుభాకాంక్షలు తెలియజేయవచ్చని అన్నారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క సతీమణి కి ఎస్కార్ట్ సదుపాయం కల్పించవచ్చు. కానీ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, 14 ఏండ్లు అహింసాయుత పోరాటంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, తెలంగాణ ఆత్మగౌరవాన్ని నిలబెట్టి, అస్థిత్వాన్ని చాటిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజున విద్యార్థులకు మిఠాయిలు పంచితే తప్పా అని ప్రశ్నించారు.

కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలు చేస్తే సరూర్ నగర్ పాఠశాల హెడ్ మాస్టర్ ను సస్పెండ్ చేస్తారా? కెసిఆర్ పుట్టిన రోజున హైదరాబాద్ ఫ్లెక్సీలు కడితే చించేస్తారా? ఐఏఎస్, ఐపీఎస్ లంటే గౌరవం లేదు. సహచర మంత్రుల మీద నమ్మకం లేదు. అత్యున్నత పదవిలో ఉండి ఇంత అభద్రతా భావమా సిగ్గు సిగ్గు అని వ్యాఖ్యానించారు

## మొదటి (1) ప్రాధాన్యత ఓటు బ్యాలెట్ నెంబర్ 8 పై వేసి గెలిపించండి.

## ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడుతా ఎమ్మెల్సీ అభ్యర్థి గోపాల్ రెడ్డి పన్నాల



**ఖమ్మం ప్రతినిది ఫిబ్రవరి 18 (ప్రజాబలం)** ఖమ్మం జిల్లా స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వరంగల్ - ఖమ్మం - నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలంగాణ జన సమితి బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి గోపాల్ రెడ్డి పన్నాల కు మొదటి (1) ప్రాధాన్యత ఓటు బ్యాలెట్ నెంబర్ 8 పై వేసి గెలిపించాలని కోరారు . తను ఉద్యమ సేవకుడు అని , ఆయన పని చేసిన ప్రతి పాఠశాలను అంకితభావంతో అభివృద్ధి చేసి ఉత్తమ గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులు ఉండి ఏపీటీఎఫ్ నల్గొండ జిల్లా అధ్యక్షులుగా ఉన్నప్పుడు ఉపాధ్యాయుల సమస్యలు నా దృష్టికి తీసుకొచ్చినప్పుడు వాటిని పరిష్కరించడం జరిగిందని , పదవి విరమణ పొందిన తర్వాత కూడా ఉపాధ్యాయ ఉద్యమంతో పాటు పౌరుడిగా సామాజిక సమస్యల పట్ల స్పందించి పనిచేస్తున్నానని కావున తనకు మద్దతు ఇచ్చి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకరరావు , జిల్లా కన్వీనర్ వి.బాబు , ఖమ్మం జిల్లా టీజేఎస్ నాయకులు ఎస్.కె సర్దార్ , బెల్లంకొండ నాగేశ్వరరావు , జంగాపల్లి రవి , బట్టు రాజేందర్ నాయక్ , గుర్రాల నాగేంద్రరావు , ప్రసాద్ , నరసింహారావు , నల్గొండ జిల్లా టీజేఎస్ ప్రధాన కార్యదర్శి గుండెబోయిన నాగేశ్వరరావు , యాదవ్ కట్ల జగన్నాథం , ప్రవీణు తదితరులు పాల్గొన్నారు



## పెద్దగట్టు లింగ మంతుల స్వామిజాతర లో పాల్గొన్న అఖిలభారత యాదవ మహాసభ నాయకులు

### మేకల మల్లిబాబు యాదవ్

### చిలకల వెంకట నరసయ్య



**ఖమ్మం ప్రతినిది ఫిబ్రవరి19 (ప్రజాబలం)** సూర్యాపేట జిల్లా దురాజ్ పల్లి గ్రామంలోని పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతర కార్యక్రమంలో ఈరోజు ఖమ్మం జిల్లా అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ దంపతులు కుటుంబ సమేతంగా మరియు జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య దంపతులు కుటుంబ సమేతంగా పాల్గొని మొక్కులు చెల్లించారు.. జాతర చైర్మన్ పోలేపల్లి నరసయ్య వారికి ఘనస్వాగతం పలికి జాతర వైభవాన్ని దగ్గరుండి చూపించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రెండో అతిపెద్ద జాతరైన లింగమంతుల స్వామి జాతర అభివృద్ధి కొరకు ఈ సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు కోట్లు రూపాయలు కేటాయించిందని, కానీ ఈ సంవత్సరం అంచనాలకు మించి జాతరకు భారీ ఎత్తున భక్తులు పాల్గొనడం వలన సౌకర్యాలు పూర్తిస్థాయిలో సరిపోలేదని, మాట ఇస్తే ప్రాణం పోయినా మాట తప్పని యాదవ జాతి కొలుచుకునే లింగమంతుల స్వామి ఆలయాన్ని ఇంకా ప్రభుత్వం శ్రద్ధ పెట్టి అభివృద్ధి చేయాలని, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఐదు రోజులు జరిగే ఈ పెద్ద జాతర కార్యక్రమానికి భారీ ఎత్తున యాదవులు పాల్గొనే అవకాశం ఉందని, దీని రాష్ట్ర ప్రభుత్వం పండుగగా గుర్తించి రెండు రోజులు ప్రభుత్వ సెలవు దినాలుగా ప్రకటించాలని, వచ్చే ఏడాది జరిగే జాతరకు భారీ ఎత్తున సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో లోడిగ వెంకన్న, చేతుల నాగేశ్వరరావు మొరిమేకల కోటయ్య, పొదిల భూపతి మేకల నాగేశ్వరరావు మలుపుల గణేష్, మెరిగల తిరుపతిరావు, మల్లేశం సత్తి వెంకన్న పల్లెబోయిన శ్రీను, పొదిలి సతీష్, తెల్లబోయిన రమణ, పారి నాగేశ్వరరావు, దాసరి వెంకన్న, చెన్ను వెంకటరమణ బొల్లి సైదులు పల్లెబోయిన పుల్లారావు కుటుంబాలతో మరియు యాదవులు భారీ ఎత్తున పాల్గొన్నారు



## ఎస్సై పేరున అక్రమంగా చేసిన రిజిస్ట్రేషన్ ను రద్దుచేయాలి

## -ప్రభుత్వానికి బాధిత మహిళ పుష్పలత విజ్ఞప్తి




**ఖైరతాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** తప్పుడు ధృవపత్రాలతో చేసిన అక్రమ రిజిస్ట్రేషన్ ను రద్దుచేసి తనకు న్యాయం చేయాలని నల్గొండ జిల్లా సూర్యాపేటకు చెందిన పుష్పలత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. స్థల వివాదంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు ఎదుర్కొంటున్న వ్యక్తులు పోలీస్ శాఖలో ఎస్సైగా పనిచేస్తున్న ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన ఎస్ ఐ పేరున అక్రమంగా తన స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించారని ఆరోపించారు.

ప్రస్తుతం సదరు ఎస్సై కి చెందిన బంధువులు తనపై దాడులకు పాల్పడుతున్నారని ఆవేదన చేశారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని తనకు న్యాయం

## మెదక్ జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులుగా శలాక రాజేశ్వరశర్మ.

### ప్రతిపాదించి ఏక గ్రీవంగా తీర్మానించిన సర్వ సభ్య సమావేశం.

### లాంఛనంగా మార్చి 18న ఎన్నికలు.

### ధన్యవాదములు తెలిపిన శాలాక రాజేశ్వర శర్మ.



**తూప్రాన్, ఫిబ్రవరి, 19. ప్రజాబలం ప్రతినిధి :-** మెదక్ జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులుగా శలాక రాజేశ్వరశర్మ ను బుధవారం తూప్రాన్ పెద్ద చెరువు కట్ట పై ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో మెదక్ జిల్లా బ్రాహ్మణ సంఘం సర్వ సభ్య సమావేశం నిర్వహించి, ఏక గ్రీవంగా తీర్మానించి ప్రతిపాదించారు. కాగా మార్చి 18న జిల్లా బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో లాంఛనంగా ఎన్నికలు నిర్వహించి అధికారికంగా ప్రకటిస్తారని తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. మెదక్ జిల్లా బ్రాహ్మణ సంఘం మూడు డివిజన్ల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శుల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించి మార్చి 18న ఎలక్షన్స్ రాజేశ్వర శర్మను జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైనట్లు అధికారికంగా ప్రకటిస్తామన్నారు. మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణ కేంద్రంలో వీరాంజనేయ స్వామి ఆలయం వద్ద బ్రాహ్మణ సంఘం మెదక్ నర్సాపూర్ తూప్రాన్ డివిజన్ల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు బ్రాహ్మణ సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు తూప్రాన్ కు చెందిన శలాక రాజేశ్వర శర్మను జిల్లా అధ్యక్షుడిగా ప్రతిపాదిస్తున్నామని తెలిపారు. అన్ని మండల కేంద్రంలో బ్రాహ్మణ సంఘభవణ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు సోమయాజుల రవీంద్ర శర్మ, ఉదయ్ కుమార్ శర్మ, శలక రాజేశ్వరశర్మ ,మెదక్ డివిజన్ అధ్యక్షులు లింగమూర్తి శర్మ, ప్రధాన కార్యదర్శి వైద్య శ్రీనివాస్ శర్మ ,నర్సాపూర్ అధ్యక్షులు హరిప్రసాద్ శర్మ ,తూప్రాన్ రెవెన్యూ డివిజన్ అధ్యక్షులు శలక ఆత్రేయశర్మ,రాధాకృష్ణ శర్మ ,శ్రీనివాస్ శర్మ,రవి కాంత్ శర్మ,సాయి శర్మ, బ్రాహ్మణ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ నగర ఉపాధ్యక్షుడిగా మాదారపు హరినాథ్

### నియామక పత్రం అందజేసిన బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం



**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 19 (ప్రజాబలం)** ఖమ్మం సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసినాకార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం ఓబీసీ నగర ఉపాధ్యక్షుడిగా మాదారపు హరినాథ్ కు నియామక పత్రాలు అందచేశారు ఈ సందర్భం గా వీరభద్రం మాట్లాడుతూ రాబోయే కాలం బీసీలదేనని బీసీలు ఐకమత్యంగా ఉండి చట్ట సభలలో వారికి రావాల్సిన రిజర్వేషన్లు సాధించుకునేదాక పోరాడాలని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ ల పక్షపాతి అని ప్రభుత్వం బీసీ ల కోసం చేసే కార్యక్రమాలు నూతనంగా ఎన్నికైన బీసీ నాయకులు ప్రతి గడపకు తీసుకెళ్ళాలని కోరారు . నగర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కులగణన కార్యక్రమం యొక్క ప్రాధాన్యత దాని వల్ల బీసీ లకు ఉపయోగపడే ప్రయోజనాలను ప్రతిఒక్క బీసీ బిడ్డలకు వివరించాల్సిన బాధ్యత మనపైన ఉన్నదని దీని పై ప్రతిపక్షాలు చేసే దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ టీ ఏ అడ్వైజరీ బోర్డు రాష్ట్ర డైరెక్టర్ గజ్జల వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## చీకటి కార్తీక్ కు మంత్రి పొంగులేటి అభినందన

## పార్టీ గెలుపులో యువజన నాయకుల పాత్ర కీలకం

### ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని సూచన



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఫిబ్రవరి19 (ప్రజాబలం)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడిగా నియమితులై ప్రమాణస్వీకారం చేసిన అనంతరం తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని చీకటి కార్తీక్ హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చీకటి కార్తీక్ ను మంత్రి పొంగులేటి అభినందించారు. పార్టీ గెలుపులో యువజన నాయకుల పాత్ర కీలకమన్నారు. రాబోవు స్థానిక ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ సత్తా చాటేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పూర్తి స్థాయిలో ప్రజల్లోకి వెళ్ళేలా యువజన నాయకులు కృషి చేయాలన్నారు. అదేవిధంగా యువజన విభాగం తరుపున విస్తృతంగా సేవా కార్యక్రమాలను చేపట్టాలని చీకటి కార్తీక్ కు మంత్రి పొంగులేటి సూచించారు

## పత్తి కొనుగోల్లు ప్రారంభించాల్సిందిగా వినతి

### కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి గిరిరాజ్ సింగ్ లను కోరిన ఎంపీ గడ్డం వంశీ కృష్ణ



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఫిబ్రవరి 19 :** పత్తి కొనుగోలు కేంద్రాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం ఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ను కలసి సమస్యను గురించి చర్చించారు. ఈ సమావేశం తర్వాత, కిషన్ రెడ్డి వెంటనే కేంద్ర వ్యవసాయ మంత్రి గిరిరాజ్ సింగ్‌ను సంప్రదించారు, ఆయన కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ లలిత్ కుమార్‌ను తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించి, పత్తి కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన ప్రారంభించాల్సిందిగా సూచించారు. ఈ చర్చలో ఎంపీ వంశీ కృష్ణ పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి, న్యాయమైన ధరలు, సమయానికి కొనుగోలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని నొక్కి చెప్పారు. రైతులకు న్యాయం జరిగేలా, పత్తి కొనుగోలు వెంటనే ప్రారంభించేందుకు తన వంతు కృషిని కొనసాగిస్తానని ఆయన పేర్కొన్నారు.

# మండలానికో నమూనా ఇందిరమ్మ ఇల్లు

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### మేస్త్రీలకు ఇంజనీరింగ్ నిపుణులతో కలెక్టరేట్ లో శిక్షణ అందించేందుకు ఏర్పాట్లు

### ఇందిరమ్మ ఇల్లు గృహ మోడల్ నమూనా ఇల్లు నిర్మించేందుకు స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**పాలేరు ప్రతినిధి ఫిబ్రవరి 19 (ప్రజాబలం)** ఖమ్మం రూరల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా మండలానికో నమూనా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు బుధవారం ఖమ్మం రూరల్ మండలం తరుణిహాట్ ఆవరణలో ఉన్న ఖాళీ స్థలంలో ఇందిరమ్మ ఇండ్ల నమూనా ఇల్లు నిర్మించే స్థలాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నమూనా ఇళ్ళు నిర్మాణం ప్రతి లబ్దిదారులకు మంచి మంచి భరోసా ఇచ్చే విధంగా ఉండాలని అన్నారు. మండల ప్రజలు ఇక్కడకి వచ్చి నిర్మించిన ఇంటిని పరిశీలించి వారి స్థలాల్లో నిర్మించుకునేందుకు వీలుగా నమూనా ఇల్లు ఉండాలని తెలిపారు. స్వంత ఇల్లు, ప్రతి పేదవాని కల అని, అది నెరవేరే దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు ఇందిరమ్మ ఇళ్ళు పద్దతి ప్రకారం నిర్మించేందుకు మేస్త్రీలకు అవసరమైన శిక్షణను ఇంజనీరింగ్ నిపుణులతో అందించే విధంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ తనిఖీల సందర్భంగా హౌజింగ్ ఇఇ శ్రీనివాసరావు పీఆర్ ఇఇ వెంకట రెడ్డి ఖమ్మం రూరల్ మండల తహసిల్దార్ రాంప్రసాద్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు



# శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణం కొరకు భూమి పూజ





ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్, పిబ్రవరి 19 :ముదిరాజుల కుల ఆరాధ్య దైవమైన శ్రీ పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణం కొరకు బుధవారం భూమి పూజ చేశారు. మందమర్రి పట్టణంలోని సి.ఈ.ఆర్ క్లబ్ పక్కన గల స్థలంలో పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణ కొరకు భూమి పూజ చేశారు. ఈ పూజా కార్యక్రమంలో పెద్ద ఎత్తున ముదిరాజ్ కుల బాంధవులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లి రాజలింగు ఆలయ కమిటీ చైర్మన్, గరిగే సుమన్, ఆలయ కమిటీ అధ్యక్షులు, మంచిర్యాల జిల్లా యూత్ ప్రెసిడెంట్ గౌరవ అధ్యక్షులు సంకేపల్లి ప్రభాకర్, ముల్కలపల్లి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కట్ల శ్రీనివాస్, ముఖ్య సలహాదారులు పిల్లి మల్లయ్య, అంకం కొమురయ్య, ఉపాధ్యక్షులు అంకం రాములు, పోలు సంపత్, కందుల ఓదెలు, కట్ల తిరుపతి, కనకట్ల స్వామి, కోశాధికారులు భీమరి సదానందం, పిల్లి మల్లేష్, సహాయ కార్యదర్శిలు గోగుల లక్ష్మణ్, పోలు కుమారస్వామి, కోళ్ల వెంకట్, ప్రచార కార్యదర్శులు బండారి రాజు, గణవేని స్వామి, నీలి తిరుపతి, పోలు కార్తీక్, జిల్లా అధ్యక్షులు గరగంటి కొమురయ్య, లీగల్ అడ్వైజర్ దాసరపు రాజు, బిట్టూరుపల్లి అధ్యక్షుడు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి అక్రమ రవాణా,గంజాయి కేసులలో నిందుతులుగా ఉన్న వారిపై పటిష్ట నిఘా.

### జిల్లాలో విస్తృతా గంజాయి కిట్ల సహాయంతో యూరిన్ టెస్ట్ లు.

### జిల్లాలో 22 కేసులలో 48 మందిని అరెస్ట్ చేసి 2.200 గ్రాముల గంజాయి,12 గంజాయి మొక్కలు స్వాధీనం.

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఫిబ్రవరి-19 (ప్రజాబలం ప్రతినిధి)** రాజన్న సిరిసిల్ల జిల్లాలో గంజాయి అక్రమ రవాణా,గతంలో గంజాయి కేసులలో నిందుతులుగా ఉన్నవారిపై నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని,గంజాయి కిట్ల సహాయంతో,నార్కోటిక్ జాగిలాలతో స్పెషల్ డ్రైవ్ లు ఏర్పాటు చేసి ఈ సంవత్సరం 22 కేసులలో 48 మందిని అరెస్ట్ చేసి 2.200 గ్రాముల గంజాయి,12 గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని,జిల్లాలో గంజాయి విక్రయించిన,సాగు చేసిన,రవాణా చేసిన,సేవించిన వారి సమాచారం %=ూ-చీూది% 8712656392 నంబర్ కి అందించలని ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహజాన్ మాట్లాడుతూ,గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి జిల్లా పోలీస్ విస్తృత కార్యక్రమలు చేపడుతూ ప్రజల్లో అవగాహన కల్పింస్తుదని,జిల్లాలో గంజాయి అక్రమ రవాణాపై స్పెషల్ డ్రైవ్ లు,నార్కోటిక్ జగిలాలతో తనిఖీలు చేపడుతూ గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపడం జరుగుతుదన్నారు.గంజాయి అక్రమ రవాణాపై ,గతంలో గంజాయి కేసులలో నిందుతులుగా ఉన్నవారిపై నిఘా ఉంచి గంజాయి కిట్ల సహాయంతో యూరిన్ టెస్ట్ లు నిర్వహించి గంజాయి సేవించే వారిని గంజాయి అందించే వారిని గుర్తించి కేసులు నమోదు చేస్తున్నామన్నారు. జిల్లాలో గంజాయి విక్రయించిన,సాగు చేసిన, రవాణా చేసిన సేవించిన వారి సమాచారం %=ూ-చీూది% 8712656392 నంబర్ కి అందించలని,సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడంజరుగుతుదని,గంజాయి కి అలవాటు పడిన వారిని పోలీస్ డి ఆడిక్షన్ సెంటర్ లో కౌన్సెలింగ్ కోసం పై నంబర్ ని సంప్రదించవచ్చని ఎస్పీ తెలిపారు.

# విద్యారంగ అభివృద్ధిలో భాగంగా ప్రతిష్టాత్మకమైన మార్పులు

## రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య







**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి 19 :** రాష్ట్ర విద్యారంగ అభివృద్ధిలో భాగంగా ప్రతిష్టాత్మకమైన మార్పులు తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య అన్నారు.బుధవారం సమీకృత గురుకుల పాఠశాల ఏర్పాటు కొరకు స్థల సేకరణపై ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పర్యటించి, సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో ఆదిలాబాద్, మంచిర్యాల,నిర్మల్ జిల్లాల కలెక్టర్లు రాజర్షి షా,కుమార్ దీపక్,అభిలాష అభినవ్, ఆదిలాబాద్,కుమ్రంభీమ్ ఆసిఫాబాద్,ఉట్నూర్ అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి,దీపక్ తివారి, యువరాజ్, ఆదిలాబాద్ ట్రైనీ కలెక్టర్ అభిగ్యన్ మొహియ లతో కలిసి విద్యాశాఖ, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేసే విధంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ (సమీకృత గురుకుల పాఠశాల)లను రాష్ట్ర వ్యాప్తంగా 2 సంవత్సరాలలో నిర్మించి నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ క్రమంలో సమీకృత గురుకుల పాఠశాలకు అవసరమైన స్థలాల సేకరణ ప్రక్రియ వేగవంతం చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, సి.సి. కెమెరాలు, ప్రాక్టికల్, థియరీ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. కళాశాలలకు విద్యార్థుల హాజరు శాతం, స్లిప్ టెస్టులు, అడ్మిషన్ల ప్రక్రియ ఇతర అంశాలపై అధికారులతో సమీక్షించారు.స్థల కేటాయింపు ప్రక్రియ పూర్తి అయిన ప్రాంతంలో అవసరమైన అనుమతులు, సంబంధిత పనులను వేగవంతం చేయాలని, రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటుకు ప్రతిపాదించిన స్థలాలు అనువుగా ఉన్నాయా,లేదా పరిశీలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్లు పట్టివేత





**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ ఫిబ్రవరి 19 :** లక్షెట్టిపేట పట్టణంలో అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకోవడం జరిగిందని ఎస్సై సతీష్ బుధవారం తెలిపారు. అయన తెలిపిన వివరాల ప్రకారం.. పట్టుకున్న ఇసుక ట్రాక్టర్ లతో పాటు డ్రైవర్ల పై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచామన్నారు.ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# 2024-25 ఆర్థిక లక్ష్యాలను చేరుకోవాలి

### నాబార్డ్ పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ కరదీపికను జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఫిబ్రవరి 19:** ఈ ఆర్థిక సంవత్సర ముగింపులోగా విద్యా, గృహారుణాల లక్ష్యాలను పూర్తి చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు, డిసిసి ఛైర్మన్ విజయేందర్ రెడ్డి అన్నారు.

బుధవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన డిసిసి, డిఎల్ ఆర్సి సమావేశానికి అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి అధ్యక్షత వహించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను మూడవ త్రైమాసిక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ సంక్షేమ శాఖల ద్వారా ఆర్థిక సంవత్సర ముగింపులోగా విద్యా, గృహారుణాల లక్ష్యాలను పూర్తి చేయాలని బ్యాంకర్లను సూచించారు. వార్షిక ఋణ ప్రణాళిక కింద బ్యాంకుల పనితీరు, ప్రభుత్వ ప్రాయోజిత పథకాలు, ఎజెండా అంశాలు మొదలైనవాటిని సమీక్షించారు.

రాబోవు 2025-26 సంవత్సరానికి నాబార్డ్ ద్వారా పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ కరదీపికను జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆవిష్కరించారు.

నాబార్డ్ ప్రతి జిల్లాకు ప్రతి సంవత్సరం పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ %ళి%పిఎల్పి%ఠి%ని సిద్ధం చేస్తుంది. ప్రాధాన్యతా విభాగంలో జిల్లాలో అందుబాటులో ఉన్న భౌతిక మరియు ఆర్థిక సామర్థ్యాన్ని అంచనా వేస్తుంది. దీన్ని ఆధారంగా చేసుకుని, జిల్లాలోని లీడ్ బ్యాంక్ జిల్లాలోని వివిధ బ్యాంకుల ద్వారా అమలు చేయడానికి వార్షిక జిల్లా క్రెడిట్ ప్లాన్ ని సిద్ధం చేస్తుంది.దీని ప్రకారం మేడ్చల్ కు సంబంధించిన 2025-26 పిఎల్పిని బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభించారు. పంట ఉత్పత్తి, నిర్వహణ మరియు మార్కెటింగ్ కోసం ?469.66 కోట్లు, వ్యవసాయం మరియు అనుబంధ కార్యకలాపాల కోసం టర్మ్ లోన్ ?893.53 కోట్లు, వ్యవసాయం మౌలిక సదుపాయాలు కోసం ?246.31 కోట్లు, అనుబంధ కార్యకలాపాలు కోసం ?1383.58 కోట్లు రియు సూక్ష్మ చిన్న మరియు మధ్యతరహా సంస్థలు కోసం ?23042.33 కోట్లు, ఇతర ప్రాధాన్యత రంగ రుణాలు రంగాలు విద్య హౌసింగ్ సోషల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ రెన్యూవబుల్ ఎనర్జీ మొదలైనవి కోసం ?2121.73 కోట్లు సహా జిల్లా మొత్తం ప్రాధాన్యతా రంగానికి ?28157.15 కోట్లుగా నాబార్డ్ ఆర్థిక అంచనా వేసింది.

అదనపు కలెక్టర్‌తో పాటు అఖిల్ పున్నా డిడిఎం నాబార్డ్, శివ ప్రసాద్ ఎల్డిఎం, ఆర్బిఐ ఎజిఎం లక్ష్మీ శ్రావ్య, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, బ్యాంక్ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్లు, తదితరులు పాల్గొన్నారు.జిల్లాలో అన్ని బ్యాంకులు చురుకుగా రుణాలిచ్చి 100% లక్ష్యాన్ని చేరుకోవాలని డిసిసి ఛైర్మన్ సూచించారు.

# గంభీరావుపేట్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్




**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఫిబ్రవరి–19 (ప్రజాబలం ప్రతినిధి)**బుధవారం రోజున గంభీరావుపేట్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసి స్టేషన్ పరిసరాలను, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివారలు,స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని,ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు.బ్లూ కోల్ట్ ,పెట్రో కార్ సిబ్బంది 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు.పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని,స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటుపై దృష్టి సారించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు.విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా అధికారులు,విలేజ్ పోలీస్ అధికారులు తరచు గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో మమేకం అవుతు ప్రజలకు చట్టాల మీద,డయల్100,షీ టీమ్స్, సైబర్ నేరాలు,ట్రాఫిక్ నియమాలు తదితర అంశాల మీద అవగాహన కల్పించాలని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరి కృషి చేయాలని సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా విధులు నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు.అసాంఘిక కార్యకలాపాలకు గంజాయి,అక్రమ ఇసుక రవాణా, పిడియాస్ రైస్ అక్రమ రవాణా పై ఉక్కుపాదం మోపాలని , పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో గంజాయి కేసులలో నిందుతులుగా ఉన్న వారిపై నిఘా ఉంచి గంజాయి కిట్ల సహాయంతో యూరిన్ టెస్ట్ లు నిర్వహించి గంజాయి తాగే వారిని, వారికి సరఫరా చేసే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని అధికారులకు సూచించారు.ఎస్పీ వెంట సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ శ్రీకాంత్, సిబ్బంది ఉన్నారు.

## విధులకు హాజరు కాని సింగరేణి కార్మికులకు కౌన్సిలింగ్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఫిబ్రవరి 19**:మందమర్రి ఏరియాలోని కేకే –5 గని లో గని మేనేజర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో బుధవారం గైర్హాజర్ కార్మికులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. గైర్హాజర్ కార్మికులు విధులకు హాజరు కావాలని నాగాల పేరిట ఉద్యోగాలు కోల్పోవద్దని కేకే 5 గని మేనేజర్ ప్రవీణ్ తెలిపారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మేనేజర్ మాట్లాడుతూ ఏ సంస్థలో లేని విధంగా సింగరేణిలో మంచి వేతనాలు ఉన్నాయని తెలిపారు. కార్మికులకు విధుల వద్ద ఏమైనా ఇబ్బందులు ఉంటే వాటిని తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. అంతే కాకుండా ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నా ఇతరులకు చెప్పడం ద్వారా పరిష్కారానికి మార్గం దొరుకుతుందని అన్నారు. కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయంలో నుండి కార్పొరేట్ కార్యాలయం నుండి గైర్హాజరుకు సంబంధించి సర్కులర్ వచ్చిందని తెలిపారు. దీనిలో భూగర్భ కార్మికులు ప్రతినెల 16 మాస్టర్లు ఉపరి తల కార్మికులు 20 మస్టర్లు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. గైర్హాజరు కార్మికులకు ప్రతినెల కౌన్సిలింగ్ ఉంటుందని చెప్పారు. తరచూ విధులకు గైర్హాజరైతే మస్టర్లు లేక డిస్మిస్ అయ్యే అవకాశాలు అధికంగా ఉంటాయని తెలిపారు. దీనితో డిస్మిస్ కార్మికుల కుటుంబాలు రోడ్డున పడతాయని దీనిని అర్థం చేసుకోవాలని అన్నారు. అనారోగ్యం తో పాటు ప్రమాదాల బారిన పడి గాయాలు మానిన ఒళ్ళు నొప్పులు ఉన్నటువంటి కార్మికులు వారి పరిస్థితిని తనతో పాటు పై అధికారుల దృష్టికి తీసుకు వెళితే కొద్ది రోజులు సర్ఫేస్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. పని లేకుండా విధులకు గైర్హాజరవుతూ అటు వారి కుటుంబాలకు ఇటు సింగరేణి సంస్థకు భారం కావద్దని విజ్ఞప్తి చేశారు. గైహాజర్ కార్మికు లు విధులకు హాజరయ్యేందుకే ఈ అవగాహన కౌన్సిలింగ్ కార్యక్రమం అని అన్నారు, వారిలో మార్పు వచ్చి విధులకు హాజరయ్యే వరకు కౌన్సిలింగ్ కొనసాగుతూనే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రక్షణాధికారి రమేష్, సంక్షేమ అధికారిని శ్రీమతి ఆకుల రవళి,ఆఫీస్ సూపర్డెంట్ బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రిలో శివాజీ జయంతి వేడుకలు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ పిబ్రవరి 19**:మందమర్రి పట్టణంలో చత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతిని హిందు బాంధవుల ఆధ్వరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాత బస్టాండ్ నుంచి మార్కెట్ మీదగా పాల చెట్టు అక్కడి నుండి తిరిగి పాత బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. శివాజీ మహారాజ్ కి జై అంటూ నినాదాలు చేశారు ధైర్యానికి, ధీరత్వానికి మరో పేరు శివాజీ అని పలువురు పేర్కొన్నారు. సమాజ హితం కోసం పని చేసిన శివాజీ మహారాజ్ ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ వేడుకలో యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పురుగు మందులు వాడే విధానంపై రైతులకు అవగాహన సదస్సు




**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 :** మంచిర్యాల జిల్లాలోని లక్షెటిపేట మండలంలోని హనుమంతుపల్లి.గ్రామంలో బుధవారం ఇన్సెక్టిసైడ్స్ ఇండియా లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో పురుగు మందులు పిచ్చకారి చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్ఎం.మహేష్. మాట్లాడుతూ...వివిధ రకాల పంటలకు మందు పిచికారి చేసేటప్పుడు గాలికి ఎదురుగా స్ప్రే చేయరాదని, చిన్నపిల్లలతో స్ప్రే చేయించవద్దని,ముఖానికి హెల్మెట్,నోటికి మాస్క్, చేతులకు గ్లౌజులు,కళ్ళజోడు తప్పనిసరిగా ధరించాలని సూచించారు.స్ప్రే చేసిన అనంతరం చేతులు సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని మందులు వాడడం వల్ల మనుషులపై, భూమిపై పంటలపై పడే ప్రభావం గురించి క్లుప్తంగా వివరించారు.ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు.గడ్డం కొమరయ్య. చీకటి తిరుపతి. రైతులు పాల్గొన్నారు

# శివాజీ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

### బీజేపీ జిల్లా నాయకులు రఘునాథ్ పిలుపు

### ఘనంగా చత్రపతి శివాజి మహారాజ్ జయంతి వేడుకలు





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 :** ఛత్రపతి శివాజీ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని బీజేపీ జిల్లా నాయకులు వెరబెల్లి రఘునాథ్ పిలుపునిచ్చారు. బుధవారం లక్షెట్టిపేట, దండేపల్లి మండలాలలో శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా బైక్ ర్యాలీ గాంధీ చౌక్ నుండి పాత బస్టాండ్, అంబేద్కర్ చౌరస్తా మీదుగా కరీంనగర్ చౌరస్తాలోని శివాజీ విగ్రహం వరకు నినాదాలు చేస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు.ర్యాలీ శివాజీ విగ్రహం వద్దకు చేరుకున్నాక కాషాయ జెండా ఆవిష్కరణ చేసి,శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...హిందూ ధర్మం వర్ధిల్లాలంటే ప్రతి కుటుంబం నుండి ఒక శివాజీ సైనికుడు తయారు కావాలని కోరారు. యువకులు అందరూ శివాజీని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అనంతరం అల్పాహారం ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గుండ ప్రభాకర్, దిలీప్,ఉమేష్,వేముల మధు,ఎంబడి వెంకటేష్, లక్షెట్టిపేట మున్సిపాలిటీ అధ్యక్షుడు విరమల్ల హరిగోపాల్,మండల అధ్యక్షుడు నాగిరెడ్డి హేమంత్ రెడ్డి,దండేపల్లి మండల అధ్యక్షుడు గోపతి రాజన్న, సామ వెంకటరమణ,వినోద్, మోట పలుకుల సతీష్, లకావత్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రిలో శివాజీ జయంతి వేడుకలు

**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ పిబ్రవరి 19**:మందమర్రి పట్టణంలో చత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతిని హిందు బాంధవుల ఆధ్వరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాత బస్టాండ్ నుంచి మార్కెట్ మీదగా పాల చెట్టు అక్కడి నుండి తిరిగి పాత బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. శివాజీ మహారాజ్ కి జై అంటూ నినాదాలు చేశారు ధైర్యానికి, ధీరత్వానికి మరో పేరు శివాజీ అని పలువురు పేర్కొన్నారు. సమాజ హితం కోసం పని చేసిన శివాజీ మహారాజ్ ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ వేడుకలో యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం పచ్చదనంగా సిరిసిల్ల పట్టణం ఉండాలి

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

### సిరిసిల్ల పట్టణంలోని పలు వార్డులు, కొత్త చెరువు, రైతు బజార్ పరిశీలన



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఫిబ్రవరి –19 (ప్రజాబలం ప్రతినిధి)**సిరిసిల్ల పట్టణం నిత్యం స్వచ్ఛతగా... పచ్చదనము గా పరిశుభ్రంగా ఉండాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.సిరిసిల్ల పట్టణంలోని కొత్త చెరువు,పాత బస్టాండ్, సంజీవయ్య నగర్,పద్మ నగర్,వెంకంపేట,కార్గిల్ లేక్,కొత్త బస్టాండ్,రైతు బజార్,బైపాస్ రహదారులు,బతుకమ్మ ఘాట్ ను క్షేత్ర స్థాయిలో బుధవారం తనిఖీ చేశారు.సిరిసిల్ల ప్రధాన రహదారి మధ్యలోని డివైడర్ కు కావాల్సిన మరమ్మత్తులు, మొక్కల పెంపకం చేపట్టాలని సూచించారు.స్పెషల్ డ్రైవ్ చేపట్టి అన్ని ప్రధాన రహదారులు నిత్యం శుభ్రం చేయించాలని, కొత్త చెరువు పరిసరాలు శుభ్రం చేయించాలని, విద్యుత్,నీటి సరఫరా పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని,చెరువు వద్ద ఉన్న దుకాణాలను పరిశీలించాలని,కొత్త చెరువులోకి,ఇక్కడి నుంచి వరద నీరు వెళ్లేందుకు పనుల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.సంజీవయ్య జంక్షన్ అభివృద్ధికి డీపీఆర్ తయారు చేయాలని,పట్టణంలో ఏర్పాటు చేసిన హోర్డింగ్స్ అడ్వర్టైజ్మెంట్ పన్ను చెల్లించారా లేదా అని పరిశీలించాలని ఆదేశించారు.పన్ను చెల్లించకుండా ఆయా ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన వాటిని తొలగించాలని,పట్టణంలోని అన్ని మురుగు కాలువలు శుభ్రం చేయించాలని,కార్గిల్ లేక్ పరిసరాలు శుభ్రం చేయించాలని,లేక్ కు కావాల్సిన మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని, అందంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు.బతుకమ్మ ఘాట్ వద్ద ఉన్న షటర్లు అద్దెకు ఇచ్చేందుకు వేలం వేయాలని,రైతు బజార్ పరిసరాలు శుభ్రం చేయించాలని, ఆయా రోడ్లలో అనుమతి,లైసెన్స్ లేని దుకాణాలు తొలగించాలని సూచించారు.అన్ని దుకాణాల ట్రేడ్ లైసెన్స్ లు పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు.రోడ్ల వెంట,ఆయా ప్రదేశాల్లో నాటిన మొక్కలు సంరక్షించాలని సూచించారు. పందుల పెంపకం దారులతో సమావేశం ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఏఈ స్వామి,సిబ్బంది తదితరులు ఉన్నారు.

# చత్రపతి శివాజీని యువత ఆదర్శంగా తీసుకోవాలి




**ప్రజాబలం ప్రతినిధి ఉప్పల్ నియోజకవర్గం ఫిబ్రవరి 19:**

ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను నాచారం లో ఘనంగా నిర్వహించారు. నాచారం బిజెపి డివిజన్ అధ్యక్షులు కొమ్మగల్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఆయన సేవలను కొనియాడుతూ మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఆయన ధైర్య సాహసాలు యువతకు ఆదర్శం అని వారు చూపిన మార్గంలో నడవాలి అన్నారు.

ఈ కార్యక్రమం లో బిజెపి సీనియర్ నాయకులు ప్రకాష్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి, రాష్ట్ర బీజేవైఎం కార్యవర్గ సభ్యులు అభిషేక్ గౌడ్, చంద్రమౌళి, పాదం వెంకటేష్, అమర్ నాథ్, రవికాంత్, మంజుల వాణి, వెంకట్ నాయక్, ఓవి గౌడ్, ఉదయ్ కిరణ్ రెడ్డి, నవీన్ గౌడ్, సాయి గౌడ్, దర్శనల వెంకటేశ్వర్లు, ప్రతాప్ రెడ్డి, బాల కృష్ణ, వరలక్ష్మి, కల్పనా, నిత్య, పార్వతి, అరుణ, కృష్ణ గౌడ్, ప్రవీణ్, శేఖర్, వెంకటేష్, భాస్కర్, నవీన్ చింటూ, రాజు, కుశల్ వంశీ, మధు, రామ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com